సూర్య 19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 23 డిసెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 63
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...





☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం తదియ ఉ.10.27, శ్రవణం తె.5.41, వర్జ్యం ఉ.8.49 నుంచి 10.30 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.29 నుంచి 9.13 వరకు తిరిగి రా.10.30 నుంచి 11.22 వరకు

## ఇండియా-న్యూజిలాండ్ మధ్య
# ట్రేడ్ డీల్

### న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో ఫోన్‌లో సంభాషించిన భారత ప్రధాని


6లో

భారత్-న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. ఈ క్రమంలో ఇరుదేశాల నాయకుసంయుక్తంగా భారత్- న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాల మధ్య ఎక్కువ వాణిజ్యం, పెట్టుబడు, ఆవిష్కరణ, భాగస్వామ్య అవకాశాలకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని ఇరు దేశాధినేత అభిప్రాయపడ్డారు.

## ఆదాయం కాదు... ఆరోగ్యకరమైన
# వృద్ధి సాధించాలి

- లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పునఃపరిశీలన
- ప్రతీ మద్యం బాటిల్‌పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్
- బెల్ట్ షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం
- ఎక్సైజ్ శాఖపై సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు నిర్దేశం


2లో

రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానా ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణ ించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయా లని సూచించారు. బార్ ఏఆర్‌ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలిం చాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బ్టె షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణ తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# భారత్ ఎప్పటికీ హిందూ దేశమే


6లో

- రాజ్యాంగం ఆమోదం అవసరం లేదు
- పార్లమెంటు చట్టాన్ని సవరించినా, సవరించకపోయినా ఆర్‌ఎస్‌ఎస్ పట్టించుకోదు
- కుల వ్యవస్థ హిందుత్వానికి చిహ్నం కాదు
- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్

భారత్ సహజసిద్ధంగా హిందూ దేశమేనని, అందుకు రాజ్యాంగ సవరణ అవసరం లేదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) అధినేత మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. ఇది ఒక నిజమని, అందుకే దానికి రాజ్యాంగ ఆమోదం అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఆర్‌ఎస్‌ఎస్ స్థాపనకు 100 సంవత్సరాపూర్తయిన సందర్భంగా కోల్‌కతాలో నిర్వహించిన 100 వ్యాఖ్యాన్ మాల కార్యక్రమంలో భాగవత్ ఈ వ్యాఖ్యచేశారు.

## సర్ పేరుతో ప్రజాస్వామ్యంపై దాడి


6లో

- ఈసీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శ
- రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా పనిచేయకుండా అడ్డుకోవడమే ఈసీ లక్ష్యం
- ఎస్ఐఆర్ ప్రక్రియలో గ్రాస్ ఎర్రర్స్ ఉన్నాయన్న మమత

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## క్వాంటం వ్యాలీలో భవనాల నిర్మాణానికి
# నిధుల కేటాయింపు

- క్వాంటం వ్యాలీలో 2 భవనాల నిర్మాణానికి రూ. 103.96 కోట్లు
- ఐఏఎస్‌ల భవనాల ఇంటీరియర్ పనులకు రూ. 109 కోట్లు
- సీఆర్డీఏ పాలనా వ్యయానికి రూ. 100 కోట్లు
- రాజధానికి వరద ముంపు తప్పించడానికి చర్య
- జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు రూ. 1,358 కోట్లు


2లో

రాజధాని అమరావతి ప్రాంతంలో క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 103.96 కోట్లు కేటాయింపునకు ఆమోదం తెలిపిందని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యపొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి నారాయణ ఏపీ సచివాలయంలోని ప్రచార విభాగంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ ఎక్విప్ మెంట్ అమరావతికి చేరుకోనున్న దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన రెండు భవనాలను 43వేల చదరపు అడుగుల్లో నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు.


## అమరావతిలో కల్చరల్
# సెంటర్ ఏర్పాటు


2లో

- నిర్దేశిత గడువులోగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం
- జోన్ 8 ఎల్పీఎస్ లేఅవుట్‌లో రూ.1358 కోట్లతో మౌలిక సదుపాయాలు
- 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

రాజధాని అమరావతి ప్రాంతంలో ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు త్వరితగతిన భూమిని గుర్తించాలని సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివిధ అంశాలను అథారిటీ ఆమోదించింది. అలాగే రాజధాని నిర్మాణానికి సంబంధించిన విషయాలపై సీఆర్డీఏ, ఏడీసీ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..ారాజధాని ప్రాంతంలో కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం అమరావతిలో ఇప్పటికే ఓ వేదికను నిర్మించి ఉంటే బాగుండేది. దీని కోసం అనువైన ప్రాంతాన్ని గుర్తించండి. ఏర్పాటు చేయబోయే కల్చరల్ సెంటర్కు ఏ పేరు పెడితే బాగుంటుందో ఆలోచించండి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మాణం చేపట్టాలి.

## అంతా ఇంతే!




మనం గట్టెక్కాలంటే సంఘ్ సహకారం కావాల్సిందే సార్ !

## పవన్‌కు బిగ్ రిలీఫ్
### ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు


2లో

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఇవాళ భారీ ఊరట లభించింది. తాను సినిమాల్లో ఉన్నా, రాజకీయాల్లో ఉన్నా తన వ్యక్తిగత హక్కుల గోప్యత విష యంలో జరుగుతున్న ఉల్లం ఘనలపై ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సోషల్ మీడియాలో తన వ్యక్తిగత హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపిస్తూ పిటిషన్ దాఖచేశారు. దీనిపై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు ఇవాళ కీలక ఆదేశాఇచ్చింది.

## వైసీపీ సర్పంచ్ అక్రమాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- మాజీ ఎమ్మెల్సీ అనంత బాబు పేరుతో బెదిరింపు.. కత్తితో దాడి
- వైసీపీ హయాంలో భూ రికార్డులు మార్పు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి
- అర్జీ స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కృష్ణా డీసీసీబి చైర్మన్ నెట్టెం రఘురాం


3లో

## నరేగా విధ్వంసం - గ్రామీణ భారతానికి విపత్తు


6లో

- హక్కుల రక్షణ కోసం ఐక్యం అవసరం
- మోడీ సర్కార్‌పై సోనియా గాంధీ విమర్శ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని(ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) బలహీనపరుస్తూ మోదీ సర్కార్ తీసుకున్న చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పథకం విధ్వంసం అనేది సమష్టి నైతిక వైఫల్యమే అన్నారు.

## చదువుతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను
# విద్యార్థులు పాటించాలి

- విద్యార్థుల ఆరోగ్య పరీక్షలపై ఆరా
- మంత్రి సవిత



2లో

విద్యార్థు బాగా చదువుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత కూడా పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత పిపునిచ్చారు. సోమవారం రాష్ట్ర మంత్రి అవనిగడ్డ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మోపిదేవిలో మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, బీసీ సంక్షేమ వసతి గృహంలలో ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన అద్దము, దువ్వెన, చేతుశుభ్రం చేసుకొనే వాష్ బేసిన్ మంత్రి పరిశీలించారు.




# ఆదాయం కాదు... ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలి

● లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పునఃపరిశీలన ● ప్రతీ మద్యం బాటిల్‌పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ● బెల్ట్ షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం ● ఎక్సైజ్ శాఖపై సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు నిర్దేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానా ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణ ించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయా లని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలిం చాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బ్లె షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణ తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిం చారు. దీనికి మంత్రుక్లొ రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమ, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు.

**పెరిగిన మద్యం విక్రయా :** అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు...రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారుముఖ్యమంత్రికి వివరించారు. 2025u 26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని... ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయా19.08 శాతం, బీర్ విక్రయా94.93 శాతం పెరిగాయని అధికారువెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారుతెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికారుచెప్పారు. అంతర్జాతీయ బ్రాండ్‌తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారు వెల్లడించారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని... తెలంగాణలో తలసరి 4.74 లీటర్లు మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందన్నారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపు :** మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపు34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40u 47 శాతం వరకు డిజిటల్ లావాదేవీనమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింప ుజరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజకూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో... బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంట, నిమిషా, సెకన్లు సహా వివరాఉండాలన్నారు. లిన్‌తో ప్రస్తుతం అనుసరిస్తున్న హీల్ (ఎశీశ్రీశీస్త్రతీఖఎ జుఇఎఱంవ 'ాఎస్త్రవంఱజవ ఝఎవశ్రీం) లోపాలను సరిచేయొచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే, జియో-ట్యాగింగ్ ద్వారా మద్యం సరఫరాలో పూర్తి పారదర్శకత వస్తుందని... ట్రాకింగ్, షాపుల రేషనలైజేషన్‌పైనా దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

**బ్లెషాపులపై కఠిన చర్య**

అనధికార విక్రయ కేంద్రాగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యతీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బ్లె షాపుపూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారుచెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా... మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

# క్వాంటం వ్యాలీలో భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు

● క్వాంటం వ్యాలీలో 2 భవనాల నిర్మాణానికి రూ. 103.96 కోట్లు ● ఐఏఎస్‌ల భవనాల ఇంటీరియర్ పనులకు రూ. 109 కోట్లు ● సీఆర్డీఏ పాలనా వ్యయానికి రూ. 100 కోట్లు ● రాజధానికి వరద ముంపు తప్పించడానికి చర్య ● జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు రూ. 1,358 కోట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతి ప్రాంతంలో క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 103.96 కోట్లు కేటాయింపునకు ఆమోదం తెలిపిందని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యుపొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి నారాయణ ఏపీ సచివాలయంలోని ప్రచార విభాగంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ ఎక్విప్ మెంట్ అమరావతికి చేరుకోనున్న దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన రెండు భవనాలను 43వేల చదరపు అడుగుల్లో నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. భవనాల నిర్మాణానికి టెండర్ పిలిచి ఎల్1 కూడా చేయడం జరిగిందన్నారు. సీఆర్డీఏ అథారిటీ భవనాల నిర్మాణాలను వెంటనే ప్రారంభిస్తారని మంత్రి వివరించారు. అలాగే అఖిలభారత సర్వీసు అధికారుల నివాసాల ఇంటీరియర్ పనుల కోసం రూ. 109 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. నాబార్డ్ మంజూరు చేసిన రూ. 7500 కోట్లలో రూ. 1502 కోట్లు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. వాటిలో రూ.100 కోట్లు ఏపీసీఆర్డీఏ, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం ప్రకారం మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇందు నిమిత్తం 23.127 ఎకరాశాఖమూరు గ్రామ పరిధిలో కేటాయించడం జరిగిందన్నారు. యూనివర్సిటీకి 60 సంవత్సరాఒక రూపాయి లీజు తో ఇవ్వడం జరిగిందన్నారు. యూనివర్సిటీ నిర్మాణానికి ఆయుష్ సంస్థ రూ. 750 కోట్లకు పైగా వ్యయం చేయనుందన్నారు.సదరన్ గ్లోబల్ హోటళ్ల వారికి గతంలో కేటాయించిన 2 ఎకరా, ఓం సాయి అసోసియేషన్ కు కూడా 4 ఎకరాకేటాయింపుజరిగినా అక్కడ భూ సమస్యతలెత్తడంతో వారికి ఇతర ప్రాంతంలో భూమి కేటాయింపుచేయాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. అమరావతిని వరద ముంపు నుండి కాపాడటానికి నెదర్లాండ్స్ తో డిజైన్స్ రూపొందించడం జరిగిందని, కొండవీటివాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్స్ లతో పాటు 6 రిజర్వాయర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం జరిగిందన్నారు. ఇవి కాకుండా అధికంగా వచ్చే వరద ముప్పు నుండి రక్షణగా మరో 22,500 క్యూసెక్క ల నీటిని బటయకు తరలించడానికి కూడా చర్యతీసుకుంటున్నామని వివరించారు. గుంటూరు ఛానల్ ద్వారా 4వేల క్యూసెక్కు, ఉండవల్లిలో మరో 8,400 క్యూసెక్కుపంపింగ్ చేసేవిధంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. అదనపు వరద నీరు తరలించడానికి రూ. 443.76 కోట్లు అవుతుందని తెలిపారు. దీంతో క్లౌడ్ బరస్ట్ లాంటివి వచ్చినా నీరు బయటకు వెళ్లే విధంగా చర్యతీసుకుంటున్నామన్నారు. జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు రూ. 1,358 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. ఇక జరీబు, నాన్ జరీబు భూముల పై రైతుల్లో నెలకొన్న అపోహలను తొలగించడానికి రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జరీబు భూముల భూములపై గతంలో మండలం, కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ 18 ఎకరాతప్ప మిగిలిన భూమునాన్ జరీబు అని తేల్చారని వివరించారు. అయితే రైతు సోదరుల విజ్ఞప్తి మేరకు వివిధ డిపార్ట్ మెంట్ ల అధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని వేయడం జరుగుతుందన్నారు. 2014 డిసెంబర్8న తీసిన శాటిలైట్ చిత్రాలను ఆధారంగా జరీబు భూములను నిర్ణయం ఉంటందని మంత్రి నారాయణ తెలిపారు.

# చదువుతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను విద్యార్థులు పాటించాలి


● విద్యార్థుల ఆరోగ్య పరీక్షలపై ఆరా ● మంత్రి సవిత




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విద్యార్థుబాగా చదువుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత కూడా పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత పిపునిచ్చారు. సోమవారం రాష్ట్ర మంత్రి అవనిగడ్డ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మోపిదేవి లో మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, బీసీ సంక్షేమ వసతి గృహంలలో ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన అద్దము, దువ్వెన, చేతుశుభ్రం చేసుకొనే వాష్ బేసిన్ మంత్రి పరిశీలించారు. తదుపరి పాఠశాల, వసతి గృహంలలో చుట్టూ కలియతిరిగి వంట గదు, ఆర్వో ప్లాంట్ , స్నానపు గదు, మరుగుదొడ్లు, టీవీలో ముస్తాబు కార్యక్రమం మంత్రి పరిశీలించారు. అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థికి దగ్గరకు వెళ్లి వారి వ్యక్తిగత పరిశుభ్రతను, చేతి గోర్లు తీసుకుంటున్నారా లేదా గమనిస్తూ, ఏం చదువుతున్నారు, ఏకరూప దోస్తుఎలా ఉన్నాయి? భోజనం ఎలా ఉంటుంది, ఎలా చదువుకుంటున్నావు? తల్లికి వందనం అందుతుందా లేదా ఆరోగ్యం ఎలా ఉంది, ఆరోగ్య పరీక్షచేస్తున్నారా లేదా ఎన్నిసార్లు చేస్తున్నారు ఏమైనా సమస్యఉన్నాయా అని మంత్రివర్యుఅడిగి తెుకుంటూ సంతృప్తి వ్యక్తం చేశారు.బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని అల్పాహారం, చిక్కి రుచి చూశారు. పులిహోర సరిగా చేయడం లేదని, మరింత మెరుగ్గా ఆహారం తయారు చేయాలని మంత్రి వంటవారిని ఆదేశించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా బీసీ.గురుకుల పాఠశాల అంటేనే ఒక బ్రాండ్ అని ఎం జె పి లో సీటు దొరకాలంటే చాలా డిమాండ్ ఉందన్నారు. ఎం జె పి లో నాణ్యమైన విద్య, భోజనము అందించడంతోపాటు జాగ్రత్త పాటిస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ ఈ గురుకుల పాఠశాలలను ప్రారంభించారని ఆనాటి నుండి అదే స్ఫూర్తితో గురుకులానడుస్తున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదే లక్ష్యంతో గురుకులాఅని రంగాల్లో ముందంజలో ఉండాలని విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నారన్నారు.ఎం జె పి గురుకులాల్లో గతం నుండి వ్యక్తిగత పరిశుభ్రతను, డ్రెస్ కోడ్ పాటిస్తున్నారని, ఉదయం యోగ చేస్తున్నారని, ఇంకనూ మరింత మెరుగ్గా ఆచరించి అందరికీ ఆదర్శంగా తయారు కావాలనీ, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఇదే విషయము పెద్దలకు కూడా తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ముస్తాబు కార్యక్రమంలో భాగంగా ఏకరూప దుస్తులను సజావుగా ధరించి, అద్దము దువ్వెనను వినియోగించుకొని చక్కగా తలను దువ్వుకొని చేతు శుభ్రం చేసుకుని పాఠశాలకు హాజరు కావాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే అందరిలోనూ మనోధైర్యం పెంపొందుతుందన్నారు. అందరూ ఆరోగ్య సూత్రావిధిగా పాటించి ఆసుపత్రికి వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు.రాష్ట్రంలోని 70 లక్షల మంది విద్యార్థులకు ముస్తాబు కార్యక్రమం అవగాహన కలిగిస్తున్నామన్నారువిద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యతగా భోజనం అందించడంతోపాటు మంచి ఏక రూపు దస్తుకూడా సరఫరా చేశామన్నారు. పూర్వపు రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు పాఠ్యపుస్తకా, నోట్ పుస్తకావిద్యాసామాగ్రి తో కలిపిన సంచులను అందజేశామన్నారు. ఈ గురుకులాన్ని 11.50ఎకరాల స్థలంలో ఏర్పాటు చేశామని ఈ ఆస్తి అందరిది అని ఇందులోని తరగతి గదు, శుభ్రం చేసుకునే గదు, అన్నం తినే పళ్ళాఅన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.విద్యతోపాటు క్రమశిక్షణ కూడా విద్యార్థికి చాలా అవసరం అన్నారు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా క్రీడారంగంలో కూడా రాణించాలన్నారు.ఇటీవల మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులోకేష్ మాక్ అసెంబ్లీ నిర్వహించి అందులో విద్యార్థులను భాగస్వాముగా చేశారన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారని మంత్రి స్థాయికి ఎదగగలిగానన్నారు. విద్యార్థుకూడా రాజకీయాల్లోకి రావాలని పిపునిచ్చారు.బీసీ సంక్షేమ శాఖ సంచాలకుకూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులోకేష్ విద్యాసంస్థల్లో అన్ని సౌకర్యావిద్యార్థులకు కల్పిస్తున్నారన్నారు. గురుకులంలోని విద్యార్థులందరూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, పదిమందికి తక్కువ కాకుండా ఐఐటీలో ఇచ్చిన మాట ప్రకారం నిలబట్టుకునే విధంగా పదిమందికి తక్కువ కాకుండా ఐఐటీలో స్థానం సంపాదించాలన్నారు అదనపు తరగతి గదుశాసనసభ్యుకోరిన విధంగా అదనపు తరగతి గదుమంజూరుకు సాని నిధుకేటాయించాలని ఇప్పటికే ప్రతిపాదించామని త్వరలో నిధువిడుదలవుతాయి అన్నారు మంజూరు అవుతాయన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సంచాలకుమల్లికార్జున మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్సో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ అక్కడ నిర్వహిస్తున్న ముస్తాబు కార్యక్రమం గురించి వివరించడంతో చాలా బాగుందని ముఖ్యమంత్రి ప్రశంసిస్తూ అన్ని జిల్లాల్లోనూ అమచేయాలని ఆదేశించారు అన్నారు అందులో భాగంగా నే రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల అనకాపల్లిలో కూడా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిం చారన్నారు.విద్యార్థువ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఎంతో ఉత్సాహంగానో, ఉల్లాసంగాను సురక్షితంగా ఆత్మవిశ్వాసం తో ఉంటారన్నారు. భౌతికంగా పరిశుభ్రంగా ఉన్న శరీరం కలవారు మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. అవనిగడ్డ శాసనసభ్యుమండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమం ఒక మహత్తరమైన కార్యక్రమం అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తన నియోజకవర్గంలో ప్రారంభించేందుకు మంత్రి రావడం గర్వకారణం అన్నారు. ఇదివరకు మంత్రివర్యుఆశ్రమ పాఠశాలను సందర్శనకు వచ్చారన్నారు. మంత్రి చొరవతో నేడు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందజేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సమాజంలో ముఖ్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రధాన మంత్రి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టగా రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారున్నారు. మొక్కై వంగనిది మానై వంగునా అని అంటూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరికి పరిశుభ్రతపై అవగాహన చాలా అవసరం ఉందని సమాజానికి మంచి సంకేతం అందించారన్నారు. దైనందిన జీవితంలో చక్కగా స్నానం చేయడం, దుస్తువేసుకోవడం తలదువ్వుకోవడం ఇలాంటి వ్యక్తిగత శ్రద్ధ పట్ల ఎక్కువగా దృష్టి పెట్టాలన్నారు. తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. దీంతో మన ఆరోగ్యం కాపాడుకోవడంతో పాటు సమాజానికి ఉపయోగం ఉంటుందన్నారు. పాఠశాలను కూడా చెత్తాచెదారాలేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛత గల వారి మనసు, భావాస్వచ్ఛంగా ఉంటాయన్నారు. గురుకులానికి భవనాల కొరత ఉందని, 8 గదుఅవసరం ఉందని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. విద్యార్థులందరూ వారి తల్లిదండ్రుఎంతో కష్టపడి పని చేస్తూ వారిని చదివిస్తున్నారు అనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి దార్శనికత ఉంటేనే భవిష్యత్తులో ముందుకెళ్లగలన్నారు. శాస్త్రవేత్త పూర్వపు రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తిగా విద్యార్థులందరూ ఎప్పుడు భవిష్యత్తు గురించి కలకనాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట గురుకుల పాఠశాలల సొసైటీ కార్యదర్శి పి మాధవి లత, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు, మోపిదేవి ఎంపీపీ దుర్గారాణి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వరరావు, బిసి కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర బాబు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, ప్రిన్సిపాల్ వీరా రవి, వార్డెన్ సురేష్, సర్పంచు మేరీ రాణి పురు విద్యార్థుపాల్గన్నారు.


# పరకామణి దొంగతనాన్ని సమర్థించిన జగన్ క్షమాపణ చెప్పాలి

● అవినీతి డబ్బును లీగలైజ్ చేయడం జగన్ అలవాటు ● రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, బుచ్చి రాంప్రసాద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పరకామణి దొంగతనాన్ని సమర్థించిన జగన్ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్, బుచ్చి రాంప్రసాద్ గారు ఆగ్రహం వ్యక్తం చేసారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పరకామణి అంటే వెంకటేశ్వరస్వామికి భక్తుఇచ్చే కానుక. భక్తి శ్రద్ధలతో, కష్టపడి సంపాదించిన డబ్బు, బంగారం, న్ని దోపిడీ, తలనీలావంటివి దేవుడికి సమర్పించుకుంటారు. కొందరు మొక్కు కోరికతీరితే తలనీలాఇస్తామని ప్రతిజ్ఞ చేసి, పసుపు గుడ్డలో డబ్బుదాచుకుని వచ్చి హుండీలో వేస్తారు. ఇవన్నీ భక్తి విశ్వాసాలకు చెందినవే. బ్రిటిష్ వారు కూడా శ్రీ వెంకటేశ్వరస్వామిపై భక్తి, గౌరవంతో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అభివృద్ధి చేశారు. 1939లో టీటీడీ పేరుతో పాలక మండలి ఏర్పడింది. ఇప్పటికీ దాదాపు 90 ఏళ్లు అయింది. కలియుగంలో ప్రజల కష్టాలను, నష్టాలను అక్రమవాదుల నుంచి కాపాడటానికి శ్రీ వెంకటేశ్వరస్వామి వారు దేవదేవుడి రూపంలో అవతరించారు. అలాంటి స్వామివారికి సంబంధించిన కానుకలనే దోచేశారు. ఇంతకు ముందు ఎన్నడూ జరగని విధంగా అక్రమాజరిగాయి. పరకామణిలో జరిగిన అక్రమా, దేవదేవుడిపై జరిగిన కుట్ర నన్ను తీవ్రంగా కలిచివేశాయి. వైసీపీ హయాంలో రూ.2 కోట్ల విలువైన తలనీలామయన్మార్, థాయ్‌లాండ్ మీదుగా చైనాకు అక్రమంగా తరలించబడుతుండగా అస్సాం రైఫిల్స్ పట్టుకున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నా, లేకపోయినా హిందూ మతంపై దాడి చేయడమే వారి ఏకైక ఎజెండా. పరకామణి కేసులో రవికుమార్ డబ్బు దోచేశాడు.. వైసీపీ సెటిల్‌మెంట్ చేశారు. 40 వేల కోట్లు దోచేసిన వ్యక్తి, 25 ఏళ్లు మందుబాబుల డబ్బును తాకట్టు పెట్టిన వ్యక్తి. అవినీతికి ఆది పురుషుడు జగన్మోహన్ రెడ్డే. అవినీతి గురించి పుస్తకం రాయాలంటే ఆయనతో మొదపెట్టాలి. రాజకీయ అవినీతిపై ాాప్త్రణ చేయాలంటే జగన్‌మోహన్ రెడ్డి మొదటి ర్యాంక్‌లో ఉంటాడు.తండ్రి అధికారంలో ఉన్నప్పుడు అవినీతి చేశాడు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను జైకు పంపాడు. ఇప్పటికీ 12-13 ఏళ్లు కేసుఉన్నా బెయిల్ మీద రాజకీయాచేస్తున్నాడు. అలాంటి వ్యక్తికి పరకామణి కేసు చిన్న తప్పుగా కనిపిస్తుంది. మత విశ్వాసాఉన్నవాడు ఎవరైనా పరకామణి దొంగతనాన్ని చిన్న తప్పుగా భావిస్తాడా? దేవుడి డబ్బు దోచి లోక్ అదాలత్‌లో సెటిల్‌మెంట్ చేసుకోవడం అనేది కొత్త పంచాయితీ. దొంగతనాన్ని లీగలైజ్ చేసి, కొంత డబ్బు తిరిగి తీసుకుని మిగతా దోచేస్తాం అన్న సిద్ధాంతం ఇది. అవినీతి డబ్బును లీగలైజ్ చేయడం జగన్మోహన్ రెడ్డికి అలవాటు. 2004-14 మధ్య తండ్రి అధికారంలో ఉన్నప్పుడు, 2019-24లో వేల కోట్లు దోచేసి దోపిడీని లీగలైజ్ చేశాడు. అందుకే పరకామణి దొంగతనం జగన్మోహన రెడ్డికి చిన్న దొంగతనంగా కనిపిస్తుంది. రూ.11 దొంగిలించినా, రూ.11 కోట్లు దొంగిలించినా చట్టం ప్రకారం నేరమే. నేరస్తుని సమర్థించడం కూడా పెద్ద నేరమే. పరకామణి కేసులో ఆస్తుల రిజిస్ట్రేషన్ డబ్బు ఎవరు కట్టారు? ఢిల్లీలో ఉన్న ధర్మారెడ్డి సంతకాపెట్టారు. ఏమైనా తె అంటే నితెలియదు అంటాడు. ఆ రోజు ఏం చేస్తున్నాడు? గాడిద పళ్లు దోముతున్నాడా? బాబాయి గొడ్డలిపోటు రహస్యాతెలిసినవారి కథ ఎలా ముగిసిందో పరకామణి కేసులో కూడా అదే జరుగుతోంది. గతంలో పరిటాల రవి హత్య కేసులోనూ, వివేకా హత్య కేసులోనూ ఇదే విధానాన్ని అనుసరించారు... లక్ష్యం ఒక్కటే.. 100% నేరాన్ని సాక్ష్యం లేకుండా చేయడం వైసీపీ డిఎన్ఏలోనే వుంది.

## అమరావతిలో కల్చరల్ సెంటర్ ఏర్పాటు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతి ప్రాంతంలో ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు త్వరితగతిన భూమిని గుర్తించాలని సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివిధ అంశాలను అథారిటీ ఆమోదించింది. అలాగే రాజధాని నిర్మాణానికి సంబంధించిన విషయాలపై సీఆర్డీఏ, ఏడీసీ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రాజధాని ప్రాంతంలో కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం అమరావతిలో ఇప్పటికే ఓ వేదికను నిర్మించి ఉంటే బాగుండేది. దీని కోసం అనువైన ప్రాంతాన్ని గుర్తించండి. ఏర్పాటు చేయబోయే కల్చరల్ సెంటర్కు ఏ పేరు పెడితే బాగుంటుందో ఆలోచించండి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మాణం చేపట్టాలి. నిర్దేశిత గడువులోగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి. భూములిచ్చిన రైతులకు కేటాయించే ప్లాట్లకు లే అవుట్ల వద్ద పూర్తి స్థాయి మౌలిక సదుపాయాకల్పించాలి. రాజధాని రైతుల సమస్యలపై జాప్యం లేకుండా పరిష్కరించాలి. రాజధాని పరిధిలో ఉన్న అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. అటవీ సంపద, నదీ పరివాహకం, కొండవంటివి అమరావతికి ప్రకృతి శోభను తీసుకొస్తాయి. వివిధ రకాల పూల మొక్కలను రాజధాని ప్రాంతంలో నాటి పర్యాటకులను... ప్రకృతి ప్రేమికులను ఆకర్షించాలి. అదే విధంగా పార్కులను ఏర్పాటు చేయాలి. అమరావతికి వచ్చే వారికి అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో హోటళ్లు ఉండేలా చూడాలి. ఈ మేరకు వాటి నిర్మాణావేగంగా పూర్తి చేయాలి అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా సీఆర్డీఏ, ఏడీసీ విభాగాలకు చెందిన ఉన్నతాధికారుపాల్గన్నారు.

**56వ సీఆర్డీఏ అథారిటీ ఆమోదించిన అంశా**

అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ప్రాంగణంలో 2 ఎకరాల్లో రూ.103.96 కోట్లతో రీసెర్చ్ సెంటర్

అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలకు అదనపు సౌకర్యాల కల్పనకు రూ.109 కోట్ల కేటాయింపు.

శాఖమూరు గ్రామంలో 23 ఎకరాల్లో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భవనాల నిర్మాణం.

హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు తుళ్లూరులో 6 ఎకరాకేటాయింపు.

8400 క్యూసెక్కుల కెపాసిటీతో రూ.444 కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ ఏర్పాటు.

ఎల్పీఎస్ జోన్-8లో లే-అవుట్ల అభివృద్ధికి రూ.1358 కోట్లు కేటాయింపు.

202 ఎకరాల భూమి జరీబు లేదా మెట్ట ప్రాంతమా అని నిర్ధారణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు. వ్యవసాయం, ఉద్యానవనం, భూగర్భ జలా, రెవెన్యూ, సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కమిటీ ఏర్పాటు.

## పవన్‌కు బిగ్ రిలీఫ్.. !


### ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఇవాళ భారీ ఊరట లభించింది. తాను సినిమాల్లో ఉన్నా, రాజకీయాల్లో ఉన్నా తన వ్యక్తిగత హక్కుల గోప్యత విష యంలో జరుగుతున్న ఉల్లం ఘనలపై ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సోషల్ మీడియాలో తన వ్యక్తిగత హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపిస్తూ పిటిషన్ దాఖచేశారు. దీనిపై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు ఇవాళ కీలక ఆదేశాఇచ్చింది. పవన్ కళ్యాణ్ తన పిటిషన్ లో తన అనుమతి లేకుండా పేరు, చిత్రం, గొంతు, వ్యక్తిత్వానికి సంబంధించిన అంశాల్ని వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోకుండా అడ్డుకోవాలని ఢిల్లీ హైకోర్టును కోరా రు. ప్రస్తుతం కీలక రాజ్యాంగ పదవిలో ఉన్న తన వ్యక్తిత్వానికి భంగం వాటిల్లడం వల్ల తన ప్రజా జీవితంపై ప్రభావం పడుతుందని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. దీనిపై జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పవన్ వ్యక్తిగత హక్కుల ఉల్లంఘనపై వివరాతీసుకుంది. అనంతరం దర్యాప్తు సంస్థలకు ఆదేశాఇచ్చింది. 2021 ఐటీ నిబంధనల ప్రకారం పవన్ కళ్యాణ్ కు సంబంధించి సోషల్ మీడియాలో పెట్టిన అభ్యంతరకర ఫొటో, వీడియోలపై చర్యతీసుకోవాలని ఢిల్లీ హైకోర్టు.. దర్యాప్తు సంస్థల్ని ఆదేశించింది. ఈ మేరకు సంబంధిత సోషల్ మీడియా సంస్థ, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు సైతం నోటీసుజారీ చేసింది. పవన్ కళ్యాణ్ ప్రమేయం లేకుండా ఆయన ఇమేజ్‌ను వాడు తున్న లింకులను తొలగించాలని కూడా ఆదేశాఇచ్చింది. దీంతో ఈ విషయంలో పవన్ కు ఊరట దక్కినట్లయింది. గతంలో అమితాబ్ బచ్చన్ తో పాటు ఐశ్వర్యారాయ్, రజనీకాంత్, జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇలాంటి ఆదేశాలే తెచ్చుకున్నారు.

## నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు క్వాంటం టాక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి క్వాంటం కంప్యూటర్ కేంద్రం ఏర్పాటుతో సాంకేతికంగా భారీ ముందడుగు వేస్తున్న ఏపీ ప్రభుత్వం ఆ రంగంలో నైపుణ్యాపెంచేందుకు కార్యక్రమాలను చేపట్టింది. క్వాంటం టాక్ పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు టెక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీక్యూబిట్, వైసర్ సంస్థలతో సంయుక్తంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్‌లో భాగంగా సీఎం ముఖ్యమంత్రి విద్యార్థులతో మాట్లాడనున్నారు. ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థురిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. దేశంలోనే అతిపెద్ద క్వాంటం విద్యా సదస్సులో డిజిటల్ మాధ్యమం ద్వారా రేపు ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటం టెక్నా లజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్ మ్యాప్‌ను సీఎం వివరించనున్నారు. భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించనున్న లక్ష్యాల గురించి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. క్వాంటం ప్రోగ్రామ్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం - క్యూబిట్- వైసర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి కేవలం 10 రోజుల వ్యవధిలోనే 50 వేలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదు అయ్యాయి. ప్రత్యేకించి ఈ కార్యక్రమానికి హాజర య్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిలో 51 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్ గా తీర్చిదిద్దటంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని తీర్చిదిద్దేందుకు వీగా రాష్ట్ర ప్రభుత్వం ఈ క్వాంటం ప్రోగ్రామ్ ను చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్న వారిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 3 వేల మందికి తదుపరి స్థాయి శిక్షణ కూడా ఇవ్వనున్నారు. అలాగే ఎంపిక చేసిన 100 మంది విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్, సహా కేంద్ర ప్రభుత్వ సంస్థసీఎస్ఐఆర్, సీడాక్, నేషనల్ క్వాంటం మిషన్‌లలో ఇంటర్నషిప్ అవకాశాలను కూడా కల్పించనున్నారు. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా వచ్చే మూడేళ్లలో ఏపీ నుంచి లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేయటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాచేస్తోంది. క్వాంటం ప్రోగ్రామ్ కు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్, ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, వైసా డైరెక్టర్ ప్రాచీ వఖారియా తదితరుఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.




## వ్లాగర్,స్వాతి,రోజాను అభినందించిన పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశవ్యాప్తంగా బైక్ పై ఒంటరిగా ప్రయాణిస్తూ ఆధ్యాత్మిక అంశాలను అందరికీ పంచుకుంటున్న జెన్ వ్లాగర్ స్వాతి రోజాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. ఆమె చేస్తున్న సాహస యాత్ర గురించిన వివరాలడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ యాత్రవిజయవంతం కావాలని ఆకాంక్షించారు. సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ ని యువ ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజా మర్యాదపూర్వకంగా కలిశారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొద్ది వారాల క్రితం ఆమె శ్రీశైలంలో పర్యటించినప్పుడు వసతి, భద్రతకు సంబంధించిన సమస్యతలెత్తాయి. విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ ఆమెకు శ్రీశైలంతోపాటు, తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దుర్గమ్మ దర్శనం అనంతరం పవన్ కళ్యాణ్ ని కలిసి.. ఆయన చూపిన శ్రద్ధకు ధన్యవాదాతెలియజేశారు. శ్రీశైలంలో గతంలో ఎదురైన అనుభవాపంచుకున్నారు. ఈ సందర్భంగా బైక్ రైడింగ్, బైకులపై తనకున్న ఆసక్తిని పవన్ కళ్యాణ్ పంచుకున్నారు.

## బ్రాహ్మణుల సమస్యల పరిష్కారమే లక్ష్యం


● నిరంతరం పోరాడి పరిష్కారాలు సాధిస్తాం ● బ్రాహ్మణ కార్పొరేషన్, సాధికార సమితి ఏర్పాటు చేసి గౌరవం కల్పించినది చంద్రబాబే ● పేద బ్రాహ్మణుల కోసం గరుడా పథకం పునఃప్రారంభం ● ఉచిత సామూహిక ఉపనయనాలు త్వరలో నిర్వహించనున్నాం ● బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ తెలిపారు. సోమవారం మంగళగిరి ఎన్టీఆర్ భవన్ లో బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని వర్గాల బ్రాహ్మణుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి వాటి సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత బ్రాహ్మణ సాధికార సమితిపై ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు ఏర్పాటు చేసి బ్రాహ్మణ జాతి అభ్యున్నతికి బాటలు వేసారని, అలాగే 2019%-%2024 మధ్య బ్రాహ్మణ సాధికార సమితి ఏర్పాటు చేయడం ద్వారా బ్రాహ్మణులకు ప్రత్యేక గౌరవం కల్పించారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ గ్రామస్థాయి నుంచి బ్రాహ్మణ సాధికార సమితిని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా త్వరలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేద బ్రాహ్మణులకు గరుడా పథకం పునఃప్రారంభం చేయనున్నట్లు, అలాగే రాబోయే ఉత్తరాయణంలో ఉచిత సామూహిక ఉపనయన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి రోజున వచ్చే ఆదిశంకరుల జయంతి (శంకర జయంతి) మరియు రామానుజ జయంతిని ప్రభుత్వ పండుగలుగా నిర్వహించేలా ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్, శ్రీశైలం దేవస్థానం కమిటీ సభ్యులు ఏ.వి. రమణ, టి.వి. శ్రీరామమూర్తి, ఈమని సూర్యనారాయణ గూడూరి శేఖర్, ఎం.వి. సత్యనారాయణ, చిత్రపు హనుమంతరావు, గార్లపాటి విజయకుమార్, శ్రీశ్రీ శర్మ, శ్రీ భమిడిపాటి బాబు, హెూత రవి, మల్లికార్జున, టి.వి. రవిచంద్ర శర్మ, సిహెచ్ జనార్ధన్, దుర్వాసుల రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల కట్టడికి హరియాణా మోడల్

### ప్రతి సీసాకు లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్ : చంద్రబాబు



అమరావతి : రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలన్నారు.బార్ ఏఆర్ఈటీ మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు.బెల్ట్ షాపుల కట్టడికి హరియాణా మోడల్! - ప్రతి సీసాకు లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్ చంద్రబాబు అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హరియాణాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు.లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్ : మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40%-%47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు.లిన్లో బ్రాండ్, బ్యాచ్, లైన్తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు.రూ.7,041 కోట్ల ఎక్సైజ్ ఆదాయం : అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని, ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని వెల్లడించారు.అంతర్జాతీయ బ్రాండ్లు తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారులు తెలిపారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని తెలంగాణలో తలసరి 4.74 లీటర్లు మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందని అన్నారు.

# తరుచూ తాగునీటి పరీక్షలు చేపట్టాలి

● మూడు రీజియన్లల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లు ● ప్రజల కోణంలో ఆలోచించే ప్రభుత్వ సేవలందించాలి ● ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల కోణంలో ఆలోచించేలా అధికారువ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో అందుతున్న సేవఏ విధంగా అందుతున్నాయనే అంశంపై ఆరా తీశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులకు పసూచనచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... నిప్రజలకు సంతృప్తికరంగా సేవలందించాలి. ప్రభుత్వం అమచేస్తున్న పథకా, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. ప్రభుత్వం అమచేసే పథకా, కార్యక్రమాలను ప్రజఎలా చూస్తున్నారనే కోణంలో విశ్లేషించాలి... దానికి అనుగుణంగా సేవలందించడంలో మార్పుచేర్పుచేసుకోవాలి. గంజాయి కట్టడిపై పూర్తి స్థాయి చర్యచేపట్టాలి... రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమామరింతగా అమచేయాలి. గంజాయి కట్టడిపై మూడు రీజియన్లల్లో చేపట్టే అవగాహన కార్యక్రమాల్లో నేనూ పాల్గంటాను. గంజాయి నివారణకు, డ్రగ్స్ కట్టడికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాచాలా వరకు మంచి ఫలితావస్తున్నాయి. అయినా అందర్నీ భాగస్వాములను చేసేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించేలా కార్యక్రమారూపొందించాలి.

గంజాయి, డ్రగ్స్ కు సంబంధించి మూడు ప్రాంతాల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేద్దాం. అమరావతి, తిరుపతి, విశాఖల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లు పెట్టండి. ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాల్లో ప్రజా భాగస్వామ్యం ఉండేట్టుగా చూడాలి. వీధి దీపా, తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి ఫిర్యాదురాకూడదు. సరఫరా చేసే తాగునీటికి సంబంధించిన పరీక్షచేపట్టాలి... వాటిని ప్రజలకూ వివరించాలి. ఎక్కడైనా తాగునీటిలో కితం జరిగిందని వెల్లడైతే... అలెర్ట్ కావాలి. హాస్టళ్లల్లో తాగునీటి, పారిశుద్ధ్యం వంటి విషయాల్లో ఏ మాత్రం అలక్ష్యం చేయొద్దు. ఆర్వో ప్లాంట్లు లేని హాస్టళ్లల్లో త్వరితగతిన ప్లాంట్లను ఏర్పాటు చేయండి. క్షేత్ర స్థాయి సిబ్బంది తప్పనిసరిగా కార్యాలయాలకు రావాల్సిందే. ఫైళ్ల మానిటరింగ్, అటెండెన్స్ వంటి అంశాలను ఆర్టీజీ సెంటర్ ఎప్పటికప్పుడు నివేదించాలి.ఎఅని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారుపాల్గన్నారు.

## దేశం గర్వించదగ్గ మహోన్నత నేత వాజ్ పేయి

### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో అటల్ మోడీ సుపరిపాలన యాత్ర లో భాగంగా అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ఆవిష్కరించారు. నేటి యువతరం వాజ్పేయి గురించి తెలుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. సోమవారం అటల్ మోడీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఉండి బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని కేంద్ర మంత్రురామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణ తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఏ దేశానికి వెళ్ళినా తాము భారతదేశం నుంచి వచ్చామని అంటే స్వీట్ చేసే పరిస్థితి ఉందన్నారు. ఒక్క ఓటుతో పదవి పోతుంటే ప్రజాస్వామ్యంగా బ్రతకాలని పార్లమెంటులో చెప్పిన వ్యక్తి వాజ్పేయి అని అన్నారు. మన హైవేలను నాగు లైన్ల స్వర్ణ చతుర్భుజిగా మార్చిన ప్రధాని వాజ్పేయి అని వివ రించారు. ఈ నెల 25న వాజ్పేయి 101 జయంతి సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహావిష్కరణ చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ ఎలైన్స్ అంటే పెద్ద పార్టీ అయినా చిన్న పార్టీ అయినా సముచిత స్థానం ఇచ్చిన వ్యక్తి వాజ్పేయి అని అన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భీమవరం అంటే పల్లెటూరి ఆప్యాయత ఉన్న పట్టణమని అన్నారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస మాట్లాడుతూ అటల్ జీ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గౌరవించే మహోన్నత వ్యక్తి అని, నైతిక విల కోసం ఒక్క ఓటు తక్కువైనా ప్రధాని పదవిని త్యాగం చేసిన గొప్ప సంస్కృతి ఆయనది అన్నారు. 1996లో 13 రోజు, 1998లో 13 నెల, ఆ తర్వాత పూర్తి కాలం ప్రధానిగా దేశానికి దిశానిర్దేశం చేశారు అన్నారు. పాకిస్థాన్తో శాంతి కోసం లాహోర్ బస్సు యాత్ర చేపట్టిన శాంతి కార్మికుడు అటల్ అన్నారు. అదే సమయంలో దేశ రక్షణ కోసం ప్రపంచ దేశాల హెచ్చరికలను లెక్కచేయకుండా పోఖ్రాన్ అణుపరీక్షనిర్వహించిన ధీశాలి వాజ్ పేయి అని పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుపి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ 70 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మచ్చ కూడా లేని అజాతశత్రువు వాజ్ పేయి అని, పార్లమెంటులో ఆయన గర్జన చూసి నెహ్రూ సైతం-భవిష్యత్తు ప్రధానీ అని కొనియాడారు.రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వాజ్ పేయి కనెక్టివిటీ విప్లవాన్ని తెస్తే, నేడు మోడీ దానిని ఎక్స్ప్రెస్ హైవేగా మారుస్తున్నారు అని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినా, కూటమి ప్రభుత్వం మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టింది అని తెలిపారు. ప్రతిపక్షాల డ్రామాలను ప్రజనమ్మే స్థితిలో లేరు అన్నారు. వచ్చే 20 ఏళ్ల పాటు ఇదే కూటమి పాలన కొనసాగాలి అని పిపు ఇచ్చారు.అంతకు ముందు భీమవరంలో ప్రవేశించిన అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర పండుగలా సాగింది. విస్సాకోడేరు వంతెన వద్ద నుండి బైక్ ర్యాలీని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుపి.వి.ఎన్. మాధవ్, కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎంపీ పాకా సత్యనారాయణ ప్రారంభించి పట్టణంలో భారీ ర్యాలీ



నిర్వహించి ఉండి బైపాస్ వద్ద ఏర్పాటుచేసిన అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ ప్రాంతానికి చేరుకొన్నారు. దారి పొడవునా ప్రజల నుంచి సుపరిపాలన యాత్రకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు, తణుకు ఎమ్మెల్యే ఆరి మిల్లి రాధాకృష్ణ, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, భీమవరం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయు, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి, జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాల గ్రామ లక్ష్మీ ప్రసన్న, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుకొటికలపూడి గోవిందరావు,జిల్లా అధ్యక్షురాఅయినంపూడి శ్రీదేవి, ఎన్డీఏ కూటమి నాయకుకార్యకర్తపెద్ద సంఖ్యలో పాల్గన్నారు.

## ఉపాధి కల్పనలో ఏపీ కేవీఐబీ సేవ భేష్

● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ● లక్ష్యానికి మించి పీఎంఈజీపీ యూనిట్ల ఏర్పాటుపై హర్షం ● ఎమ్మెల్యేలతో సమన్వయంతో మరిన్ని యూనిట్ల ఏర్పాటుకు అవకాశం ● స్వయం ఉపాధి రుణాలపై జిల్లాల్లో అవగాహన సదస్సు నిర్వహించండి ● మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయండి ● యువతను పారిశ్రామిత్తవేత్తలుగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యం ● రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి : మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : యువతకు ఉపాధి కల్పనలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు (ఏపీకేవీఐబీ) కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. స్వయం ఉపాధి యూనిట్ల మంజూరులో స్థానిక ప్రజాప్రతినిధు, ఏపీకేవీఐబీ అధికారుసమన్వయంతో పనిచేసి, అర్హులైన నిరుద్యోగ యువతకు మేజరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. తాడేపల్లిలో తన క్యాంపు కార్యాలయంలో ఏపీకేవీఐబీ సీఈవో కె.సింహాచలం, ఇతర అధికారులతో మంత్రి సవిత సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏడాదిలో ఏపీకేవీఐబీ ఆధ్వర్యంలో ఏర్పాటైన యూనిట్ల వివరాలను మంత్రి సవితకు ఏపీకేవీఐబీ సీఈవో సింహాచలం వివరించారు. 2025-26లో కేంద్ర ప్రభుత్వం 1,060 యూనిట్ల ఏర్పాటుకు టార్గెట్ పెట్టగా, లక్ష్యానికి మించి 3,595 యూనిట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ యూనిట్ల ఏర్పాటుకు 39.20 కోట్లను మార్జిన్ మనీగా అందించామన్నారు. 3,595 యూనిట్లతో 39,545 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రస్తుతం టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్స్, కొవ్వొత్తుల తయారీ, ఆకులతో కప్పు, ప్లేట్ల తయారీపై శిక్షణ అందజేస్తున్నామన్నారు. లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఏపీకేవీఐబీ సిబ్బందిని మంత్రి సవిత అభినందించారు. స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఏపీకేవీఐబీ ఆధ్వర్యంలో ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) ద్వారా యూనిట్ల ఏర్పాటుపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యేలతో ఏపీకేవీఐబీ సిబ్బంది సమన్వయం చేసుకోవాలని, ఆయా యూనిట్ల ఏర్పాటుపై మీడియా సమావేశా, అవగాహన సదస్సునిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలపై ఆయా సమావేశాల్లో, సదస్సుల్లో వివరించాలన్నారు. సోషల్ మీడియాలోనూ స్వయం ఉపాధి పథకాల యూనిట్ల ఏర్పాటుపై ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిత్త వేత్తను తీర్చిదిద్దాలన్న సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉందన్నారు. ఇంతవరకూ యూనిట్ల లబ్ధిదారులతో త్వరలో భారీ సమావేశం నిర్వహిద్దామన్నారు. లబ్ధిదారుఏ మేరకు లబ్ధిపొందారో ఆ సమావేశంలో చెప్పడం ద్వారా మరింత మంది యువత పీఎంఈజీపీ యూనిట్ల ఏర్పాటుక ముందుకొచ్చే అవకాశముందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వీలైనంత ఎక్కువగా వినియోగించుకునేలా చర్యచేపట్టాలని మంత్రి సవిత స్పష్టంచేశారు.



**ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి**

రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు ప్రణాళికరూపొందించాలని ఏపీకేవీఐబీ సీఈవో సింహాచలాన్ని మంత్రి సవిత ఆదేశించారు. అవసరమైతే, తాను కూడా ఢిల్లీ వచ్చి కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి, రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధురాబట్టడడంలో నిర్లక్ష్యం చూపొద్దన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ కేకే చౌదరి, బోర్డు సభ్యుతిరుపతి కుమార్, సాంబశివరావు, శ్రీనివాసరావు, శిరీష్ దేవి, ఏపీకేవీఐబీ అధికారుపాల్గన్నారు.

## వైసీపీ సర్పంచ్ అక్రమాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

● మాజీ ఎమ్మెల్సీ అనంత బాబు పేరుతో బెదిరింపు.. కత్తితో దాడు ● వైసీపీ హయాంలో భూ రికార్డుమార్పు.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి ● అర్జీస్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేత ● వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కృష్ణా డీసీసీబి చైర్మన్ నెట్టెం రఘురాం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం నాగిశెట్టి పల్లె గ్రామానికి చెందిన చంద్రశేఖర్ నాయుడు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో పట్టా భూమి అయిన 18 సెంట్ల స్థలంలోకి గ్రామ సర్పంచ్, వైసీపీ నాయకుడు మాదినేని ఈశ్వరయ్య వంక నీటిని దౌర్జన్యంగా మళ్లించి తీవ్ర నష్టం కలిగిస్తున్నాడు. తన కుటుంబానికి ఇదే ఏకైక ఆధారం. ఇప్పటికే కొంత భాగంలో రోడ్డు నిర్మాణం జరిగి మిగిలిన స్థలం ఖాళీగా ఉంది. అయితే ఉద్దేశపూర్వకంగా వంక నీరు తన స్థలంలోకి మళ్లించడం వల్ల భూమి పనికిరాకుండా మారింది. ఈ విషయంలో సర్పంచ్అన్యాయంగా, బెదిరింపులతో వ్యవహరిస్తున్నారు. ఈ సమస్యపై పంచాయతీ, తహసీల్దార్, సర్వేయర్, కలెక్టర్ గారికి ఫిర్యాదుచేశాను. సర్వే కోసం రూ.10,000 కూడా చెల్లించినా ఇప్పటివరకు న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యతీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతవ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కృష్ణా డీసీసీబి చైర్మన్ నెట్టెం రఘురాంలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.అల్లూరి జిల్లా గంగవరం మండలం పిడతమమిడి గ్రామానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో పొలం నుంచి ఇంటికి వస్తుండగా ప్రధాన రహదారిపై యెజ్జు రామకృష్ణ, యెజ్జు వెంకటేశ్వరరావు, బాలిగి వీరబాబు, తుమ్మల చిన్ని బాబు, జగ్గు నూకరాజు అనే వ్యక్తుపక్కా పథకం ప్రకారం తనను అడ్డగించారు. టీడీపీలో తిరిగితే నిన్ను, నీ కుటుంబాన్ని చంపేస్తాం. మాకు వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ పూర్తి మద్దతు ఉంది. నీ కోసం 20 నుంచి 30 లక్షల రూపాయఖర్చు చేయడానికైనా వెనుకాడము అంటూ బెదిరింపులకు దిగారు. అంతటితో అగకుండ కత్తులతో దాడికి దిగారు. ఈ దాడిలో ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్నాను. ఎడమ చేతిపై తీవ్ర గాయాలయ్యాయి. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కావునా వారిపై చర్యతీసుకోని తమ రక్షణ కల్పించాలని కోరాడు.ప్రకాశం జిల్లా కొమరోమండలం బడ్డువానిపల్లె గ్రామానికి చెందిన అక్కలరెడ్డి మహానందిరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తల్లి అక్కలరెడ్డి తిరుమలమ్మకు రెడ్డిచెర్ల ఇలాకాలోని ఖాతా నెం.1261, సర్వే నెం.10, ఎ.1.54 సెంట్లు భూమి వారసత్వంగా వచ్చింది. ఈ భూమి 2016ఏ 2019 వరకు ఆన్లైన్ రికార్డుల్లో తమ తల్లి పేరుపైనే ఉంది. కోవిడ్ సమయంలో జూలై 2020లో గ్రామానికి చెందిన ధనిరెడ్డి పుల్లారెడ్డితో తహశీల్దార్, వీఆర్ఓ కలిసి అక్రమంగా రికార్డుమార్చి, 0.51 సెంట్లు భూమిని అతని పేరుపై ఆన్లైన్ చేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో తాను టీడీపీ కార్యకర్తను అన్న కారణంతో తమ భూమిని కబ్జా చేయడానికి ఈ అక్రమ మార్పుజరిగాయి. ఈ విషయంపై ఆర్డీవో, కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యతీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.కృష్ణా జిల్లా గన్నవరం మండలం ప్రసాదంపాడు గ్రామానికి చెందిన పద్మావతి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. రామవరప్పాడు గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా పని చేసిన తనను 2021లో ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో నామినేషన్ వేసిన కారణంగా రాజకీయ ప్రతీకారంతో ఉద్యోగం నుంచి అక్రమంగా తొలగించారు. అప్పటి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరు, అధికారుకుమ్మక్కై తన నామినేషన్ను అన్యాయంగా తిరస్కరించారు. ఈ అన్యాయంపై విజయవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోకేసు దాఖలుచేయగా ఆ కేసును ఉపసంహరించుకోవాలనే ఉద్దేశంతో తనను పనినుంచి తీసివేసి బెదిరింపు, దాడుచేయించారు. పోలీసూ రాజకీయ ఒత్తిళ్లకు లంగిపోయి తనకు రక్షణ కల్పించలేదు. జక్కంపూడి హౌసింగ్ స్కాం, అక్రమ కట్టడా, లేని పారిశుధ్య కార్మికులను చూపించి ప్రజాధనం దోచుకున్న అవినీతిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలేవు. ప్రస్తుతం ఈఓ గారు కూడా నీవు అధికారులపై కేసుపెట్టావు నీకు ఇక పని రాదు అని అవమానించారు. కావునా వారిపై చర్యతీసుకోని తమ ఉద్యోగాన్ని తిరిగి కల్పించాలని కోరారు.అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం భాగసముద్రం గ్రామానికి చెందిన వెంగల శ్రీరాముగ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమ తాతల కాలం నుంచి సర్వే నం.534/2లో మొత్తం 5 ఎకరా51 సెంట్ల భూమి దాదాపు 50 సంవత్సరాగా తమ అధీనంలో సాగులో ఉంది. ఈ భూమి తప్ప తమకు మరో ఆస్తి లేదా ఆధారం లేదు. అయితే ఇప్పటివరకు పట్టాదారు పాస్బుక్లు మంజూరు చేయలేదు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ గారికి, ఎంఆర్ఓ గారికి ఎన్నోసార్లు అర్జీఇచ్చాము. కలెక్టర్ గారు నిచూసి చేయండి అని ఆదేశాఇచ్చినా, ఎంఆర్ఓ కార్యాలయంలో ఫైళ్లు పక్కన పడేస్తూ న్యాయం చేయడం లేదు. ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదు. కావునా తమయందు దయవుంచి తమ భూమికి పాస్ బుక్ బుక్ ఇప్పించాలని కోరాడు.అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం బుట్టిగారిపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసరాజు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి



చేస్తూ.. తమ గ్రామ పరిధిలోని సర్వే నెం.14-94లో 2 ఎకరా17 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిని రౌడీషీటర్ ఎర్రనాగు భాస్కరెడ్డి అక్రమంగా ఆక్రమించి కత్తితో వచ్చి ప్రాణహానీ బెదిరింపుచేస్తున్నాడు. గ్రామ పెద్ద, రాయచోటి ఆర్డీఓ గారిని కలిసినా న్యాయం జరగలేదు. గతంలో ఎంఆర్ఓ నగదు తీసుకొని అక్రమంగా ఆన్లైన్ నమోదు చేశారు. ఈ భూమిపైనే తమ కుటుంబ జీవనం ఆధారపడి ఉంది. తన భార్య గత 5 సంవత్సరాగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ, ఇప్పటివరకు రూ.20 లక్షచికిత్సకు ఖర్చు చేశాము. తమకు మరో ఆధారం లేదు. కావునా వారిపై చర్యతీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.శ్రీ పొట్టి శ్రీరామునెల్లూరు జిల్లా ముసునూరు గ్రామానికి చెందిన దేవళ్ళ వెంకటేశ్వర్లు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.895 వగైరాల సమిష్టి భూమిలో తమ కుటుంబ వాటాగా 1/3 భాగం (3.1.83 సెంట్లు) నాకు రావలసి ఉంది. అలాగే సర్వే నెం.926-ాలో 0.33 సెంట్లు కూడా వాటాగా రావలసి ఉండగా, రెవిన్యూ అధికారుఇప్పటివరకు సమస్యను పరిష్కరించడం లేదు. ఈ విషయంలో కావలి తహశీల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి గారికి షూర్లు అర్జీఇచ్చినా ఎలాంటి ఫలితం లేదు. కావనా తమయందు దయవుంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

suryaeditpage@gmail.com



# ట్రంప్ ఇమేజ్‌కు ఎప్‌స్టీన్ సెగ

■ అమెరికా చరిత్రలోనే అత్యంత హేయమైన ఉదంతం ■ జెఫ్రీ ఎప్‌స్టీన్ లైంగిక నేరాల కుంభకోణం వివాదాస్పదం ■ ప్రభుత్వ జాప్యం - చట్టసభ సభ్యుల ఆగ్రహం ■ ట్రంప్ చిత్రాల మాయం - పునఃస్థాపన వివాదం ■ పామ్ బాండీపై 'సభా ధిక్కార' హెచ్చరికలు

తేజస్విని
హైదరాబాద్

జెఫ్రీ ఎప్‌స్టీన్ లైంగిక నేరాల కుంభకోణం అమెరికా చరిత్రలోనే అత్యంత హేయమైన మరియు వివాదాస్పదమైన ఉదంతంగా నిలిచిపోయింది. దశాబ్దాల పాటు సాగిన ఈ చీకటి సామ్రాజ్యం, ఇప్పుడు తాజా ఫైళ్ల విడుదల ద్వారా మరోసారి ప్రపంచాన్ని కుదిపేస్తోంది. ముఖ్యంగా ప్రస్తుత డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఈ ఫైళ్లను బహిర్గతం చేయడంలో అనుసరిస్తున్న తీరు, అందులో ట్రంప్ ప్రమేయంపై వస్తున్న ఆరోపణలు రాజకీయంగా పెను దుమారం రేపుతున్నాయి. నవంబర్‌లో ఆమోదించిన చట్టం ప్రకారం ఈ ఫైళ్లను బహిర్గతం చేయాల్సిన గడువు ముగిసినప్పటికీ, పూర్తిస్థాయి సమాచారం బయటకు రాకపోవడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఈ ఫైళ్లను తొక్కిపెడుతోందని, అందులోని కీలక వివరాలను ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతోందని చట్టసభ సభ్యులు,బాధితులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన పత్రాల నుండి కొన్ని కీలక ఫైళ్లు మరియు ఫోటోలు హఠాత్తుగా మాయం కావడంపై ఇప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా న్యాయశాఖ వెబ్‌సైట్ నుండి సుమారు 16 ఫైళ్లు అదృశ్యం కావడం, అందులో డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఫోటోలు ఉండటం ఈ వివాదాన్ని మరింత ముదిరేలా చేసింది. :

**జెఫ్రీ ఎప్‌స్టీన్ ఎవరు ?ఈ వివాదం మూలాలు ఏమిటి?** జెఫ్రీ ఎప్‌స్టీన్ అమెరికాకు చెందిన ఒక అత్యంత ధనవంతుడైన పెట్టుబడిదారుడు. కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా, ప్రపంచంలోని అత్యంత శక్తివంతులైన రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలు మరియు హాలీవుడ్ ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు కలిగిన వ్యక్తిగా అతనికి గుర్తింపు ఉండేది. అయితే, ఈ హోదా వెనుక అతను ఒక భారీ లైంగిక వేధింపుల నెట్‌వర్క్‌ను నడిపాడు. 1990ల నుండి 2000ల మధ్య కాలంలో ఎప్‌స్టీన్ తన సహచరురాలు గిస్లీన్ మాక్స్‌వెల్‌తో కలిసి మైనర్ బాలికలను ప్రలోభపెట్టి, వారిని లైంగికంగా వేధించేవాడని ఆరోపణలు ఉన్నాయి. అతను తన సొంత ద్వీపంలో మరియు వివిధ నగరాల్లోని నివాసాల్లో ఈ అక్రమ కార్యకలాపాలను సాగించేవాడు.ఈ వ్యవహారం 2005లో తొలిసారిగా వెలుగులోకి వచ్చింది, కానీ అప్పట్లో తనకున్న రాజకీయ బలంతో ఎప్‌స్టీన్ కేవలం తక్కువ శిక్షతో బయటపడగలిగాడు. అయితే, 2019లో ఫెడరల్ అధికారులు అతన్ని మళ్ళీ అరెస్టు చేయడంతో ఈ చీకటి సామ్రాజ్యం కుప్పకూలింది. విచా రణ జరుగుతుండగానే, 2019 ఆగస్టులో ఎప్‌స్టీన్ జైలులోనే అనుమా నాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకుని మరణించాడు. అతను మరణిం చినా, అతనికి సహకరించిన ప్రముఖుల పేర్లు మరియు బాధితుల వివరాలు వెలికితీయడానికి న్యాయపోరాటం కొనసాగుతూనే ఉంది.

**ప్రభుత్వ జాప్యం - చట్టసభ సభ్యుల ఆగ్రహం:** ఎప్‌స్టీన్ ఫైళ్లను పోయిన శుక్రవారం లోపు బహిర్గతం చేయాలని చట్టం నిర్దేశించినప్పటికీ, అమెరికా న్యాయశాఖ వేలాది పేజీలను ఇంకా తన వద్దే ఉంచుకోవడం వివాదానికి కేంద్రబిందువైంది. రిపబ్లికన్ ప్రతినిధి థామస్ మాస్సీ మరియు డెమోక్రటిక్ ప్రతినిధి రోఖన్నా ఈ విషయంలో ట్రంప్ ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. అటార్నీ జనరల్ పామ్ బాండీ కాంగ్రెస్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని, ఆమెను 'సభా ధిక్కార' చర్యల కింద విచారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వందల వేల పేజీల సమాచారం ఇంకా విడుదల కాలేదని న్యాయశాఖ అంగీకరించినప్పటికీ, బాధితుల గోప్యత కోసమే తాము ఆలస్యం చేస్తున్నామని సమర్థించుకుంటోంది. కాలిఫోర్నియా ప్రతినిధి రాబర్ట్ గార్సియా ఈ జాప్యంపై తీవ్రంగా స్పందిస్తూ, ఎప్‌స్టీన్ కేసులో దశాబ్దాలుగా పనిచేసిన ఎఫ్‌బీఐ ఏజెంట్లు మరియు అధికారులను 'విజిల్ బ్లోయర్స్'గా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ఫైళ్లలో ఏముందో అధికారులకు తెలుసని, నిజాలను తొక్కిపెట్టడం దేశద్రోహమని ఆయన పేర్కొన్నారు. మరోవైపు బ్రెజిల్‌కు చెందిన బాధితురాలు మెరీనా లాసెర్డా మాట్లాడుతూ, తాము ఎంతో ఆశతో ఎదురుచూసిన ఫైళ్లలో పారదర్శకత లేకపోవడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, ఇందులో ఏమీ లేదనే భావన కలిగిస్తోందని తన ఆవేదనను వ్యక్తం చేశారు.

**ట్రంప్ చిత్రాల మాయం బీపునఃస్థాపన వివాదం:** ఎప్‌స్టీన్ ఫైళ్ల విడుదలలో అత్యంత చర్చనీయాంశంగా మారింది ఒక ఫోటో. ఎప్‌స్టీన్ నివాసంలో ఒక డ్రాయర్‌లో దొరికిన అనేక ఫోటోల్లో డొనాల్డ్ ట్రంప్ చిత్రాలు ఉన్నట్లు గుర్తించారు. మొదట ఈ ఫోటోను విడుదల చేసిన న్యాయశాఖ, ఆ తర్వాత వెంటనే వెబ్‌సైట్ నుండి తొలగించడం పెను దుమారానికి దారితీసింది. ప్రభుత్వం సాక్ష్యాలను తుడిచిపెడుతోందని డెమోక్రాట్లు ఆరోపించడంతో, న్యాయశాఖ దానిని మళ్లీ పునరుద్ధరించింది. ఆ ఫోటోలో ట్రంప్, మెలానియా, ఎప్‌స్టీన్ మరియు గిస్లీన్ మాక్స్‌వెల్ కలిసి ఉన్న పాత దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.న్యాయశాఖ ఈ చర్యపై వివరణ ఇస్తూ, బాధితులెవరైనా ఆ ఫోటోలో ఉన్నారా అనే కోణంలో సమీక్షించడానికే తాత్కాలికంగా తొలగించామని పేర్కొంది. అయితే, ట్రంప్ పట్ల అతిగా స్పందిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. 'సాటర్డే నైట్ లైవ్' వంటి ప్రసిద్ధ ప్రదర్శనలలో కూడా ఈ అంశంపై ట్రంప్‌ను ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకమైనదని చెప్పుకునే ట్రంప్, ఇలా కీలక పత్రాలను దాచిపెట్టడం హాస్యాస్పదంగా ఉందని వ్యతిరేక వర్గాలు విమర్శిస్తున్నాయి.

**ఎప్‌స్టీన్ మొదటి బాధితురాలు మరియు ట్రంప్ భేటీ:** తాజాగా వెలుగులోకి వచ్చిన పత్రాల ప్రకారం, 1994లో ఎప్‌స్టీన్ మరియు మాక్స్‌వెల్ కలిసి ఒక 13 ఏళ్ల బాలికను లైంగిక వేధింపుల కోసం ఎలా వలలో వేసుకున్నారో సంచలన వివరాలు బయటపడ్డాయి. ఆ బాలిక తండ్రి చనిపోయిన విషాదంలో ఉండగా, ఆమెను మచ్చిక చేసుకుని ఎప్‌స్టీన్ తనను తాను 'గాడ్‌ఫాదర్' అని పిలిపించుకునేవాడట. ఒక సందర్భంలో ఎప్‌స్టీన్ ఆ బాలికను మార్-ఎ-లాగోలో ట్రంప్‌కు పరిచయం చేస్తూ, ట్రంప్‌ను మోచేత్తో తడుతూ "ఇది మంచి పీస్ కదా?" అని సరదాగా అడిగినట్లు కోర్టు పత్రాల్లో పేర్కొన్నారు. ఈ ఆరోపణలను వైట్ హౌస్ తీవ్రంగా ఖండించింది. ఎప్‌స్టీన్ ప్రవర్తన నచ్చక ట్రంప్ గతంలోనే అతన్ని తన క్లబ్ నుండి పంపించేశారని, ట్రంప్ ఎప్పుడూ ఎలాంటి తప్పు చేయలేదని సమర్థించుకుంది. కాంగ్రెస్ నాయకులు హకీమ్ జెఫ్రీస్ మరియు స్టాసీ ప్లాస్కెట్ వంటి డెమోక్రాట్లే ఎప్‌స్టీన్ నేరస్థుడని తెలిసినా అతనితో సంబంధాలు కొనసాగించారని తిరుగు దాడి చేసింది. అయినప్పటికీ, ఎప్‌స్టీన్ విలాసవంతమైన ప్రపంచంలో ట్రంప్ ప్రమేయంపై వస్తున్న కొత్త కథనాలు రాజకీయంగా ఇబ్బందికరంగా మారాయి.

**పామ్ బాండీపై 'సభా ధిక్కార' హెచ్చరికలు:** అటార్నీ జనరల్ పామ్ బాండీ మరియు డిప్యూటీ అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచే ఇప్పుడు తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ ప్రకారం అన్ని పత్రాలను బహిర్గతం చేయడంలో వారు విఫలమయ్యారని రో ఖన్నా మరియు థామస్ మాస్సీ ఆరోపిస్తున్నారు. చట్టసభ సభ్యులు పామ్ బాండీపై "ఇన్హెరెంట్ కంటెంప్ట్" (సభా ధిక్కారం) చర్యలు తీసుకోవాలని యోచిస్తున్నారు. దీని ప్రకారం, కాంగ్రెస్ తన అధికారంతో అధికారులకు జరిమానా విధించవచ్చు లేదా వారిని నిర్బంధించవచ్చు. ఈ వివాదంపై రిపబ్లికన్ పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మార్జోరీ టేలర్ గ్రీన్ వంటి ట్రంప్ మద్దతుదారులు కూడా పారదర్శకత లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధితుల వివరాలను దాచడం సాకుగా చూపి, అసలు నేరస్థులను కాపాడుతున్నారని వారు విమర్శిస్తున్నారు. భవిష్యత్తులో ఈ వివాదం పామ్ బాండీ అభిశంసన వరకు వెళ్లే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ట్రంప్ -ఎప్‌స్టీన్ పాత బంధంపై కొత్త వెలుగులు:** తాజా ఫైళ్లలో ట్రంప్ పేరు కేవలం ఫోటోలకే పరిమితం కాలేదు. 1990ల కాలంలో ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌కు ఉన్న సాన్నిహిత్యం గురించి ఆసక్తికరమైన వివరాలు బయటపడ్డాయి. ఎప్‌స్టీన్ తన ఈమెయిల్స్‌లో ట్రంప్ గురించి ప్రస్తావిస్తూ, "అతనికి బాలికల గురించి అంతా తెలుసు" అని రాసినట్లు నివేదికలు చెబుతున్నాయి. మార్-ఎ-లాగోలో జరిగిన విందుల్లో మరియు ఎప్‌స్టీన్ ప్రైవేట్ విమానాల్లో ట్రంప్ ప్రయాణించిన సందర్భాలను ఈ ఫైళ్లు బలపరుస్తున్నాయి.వైట్ హౌస్ ఈ ఆరోపణలను కొట్టిపారేస్తూ, ఎప్‌స్టీన్ ఒక నేరస్థుడని తెలిసిన వెంటనే ట్రంప్ అతనితో సంబంధాలు తెంచుకున్నారని వాదిస్తోంది. 2007లో ఎప్‌స్టీన్ ఒక మైనర్ బాలికను వేధించాడని తెలిసి, అతన్ని మార్-ఎ-లాగో క్లబ్ నుండి బహిష్కరించిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. అయినప్పటికీ, ఎప్‌స్టీన్ మొదటి బాధితురాలిని ట్రంప్‌కు పరిచయం చేసినప్పుడు ఆయన స్పందించిన తీరుపై వస్తున్న కథనాలు ట్రంప్ రాజకీయ ప్రతిష్టకు ఒక పెద్ద సవాలుగా మారాయి.

**డొనాల్డ్ ట్రంప్ ఇమేజ్‌పై ప్రభావం :**
తాజా ఫైళ్లలో డొనాల్డ్ ట్రంప్ పేరు ప్రస్తావనకు రావడం అమెరికా రాజకీయాల్లో మంటలు పుట్టిస్తోంది. ముఖ్యంగా 1994లో జరిగిన ఒక సంఘటన గురించి వెలుగులోకి వచ్చిన వివరాలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. ఎప్‌స్టీన్ తన మొదటి బాధితురాలిగా భావిస్తున్న ఒక 13 ఏళ్ల బాలికను ట్రంప్ నివాసమైన మార్-ఎ-లాగోకు తీసుకువెళ్లాడని, అక్కడ ట్రంప్‌ను మోచేత్తో పొడుస్తూ "ఇది బాగుంది కదా?" అని ఎప్‌స్టీన్ వ్యాఖ్యానించాడని కోర్టు పత్రాల్లో పేర్కొన్నారు. ఈ వివరాలు ట్రంప్ వ్యక్తిత్వాన్ని మరియు అతని గత ప్రవర్తనను మళ్ళీ ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

ప్రభుత్వం అత్యంత పారదర్శకమైనదని చెప్పుకునే ట్రంప్, ఇలా కీలక పత్రాలను దాచిపెట్టడం లేదా తొలగించడం హాస్యాస్పదంగా ఉందని వ్యతిరేక వర్గాలు విమర్శిస్తున్నాయి. న్యాయశాఖ తీసుకున్న ఈ నిర్ణయం ట్రంప్ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసేలా ఉంది, ముఖ్యంగా ఆయనను నైతిక విలువలు గల నాయకుడిగా భావించే మద్దతుదారుల్లో కూడా సందేహాలు మొదలయ్యాయి. ప్రత్యర్థి పార్టీలు ఈ 'ఫైళ్ల మాయం' అంశాన్ని ఆయుధంగా చేసుకుని ట్రంప్ ప్రభుత్వంపై రాజకీయ దాడిని ముమ్మరం చేశాయి.

**రాజకీయ ఒత్తిడి -భవిష్యత్తు పరిణామాలు:** సాధారణంగా ఏ వివాదాన్నైనా తన మాటల చాతుర్యంతో ఎదుర్కొనే ట్రంప్, ఈ ఎప్‌స్టీన్ కేసు విషయంలో మాత్రం తీవ్ర అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. తన సొంత మద్దతుదారులు మరియు రిపబ్లికన్ పార్టీ నేతలు కూడా ఫైళ్ల విడుదల కోసం పట్టుబట్టడం ఆయనను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రో ఖన్నా వంటి ఎంపీలు అటార్నీ జనరల్ పామ్ బాండీని హెచ్చరిస్తూ, మరుగున పడిన 60 అంశాల నేరారోపణ పత్రాన్ని మరియు 82 పేజీల విచారణ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. న్యాయశాఖ సుమారు 200 మంది న్యాయవాదులతో ఈ ఫైళ్లను తనిఖీ చేయిస్తున్నప్పటికీ, ప్రజాభిప్రాయం మాత్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారుతోంది. ఎప్‌స్టీన్ ఫైళ్ల వివాదం ఇప్పుడు కేవలం ఒక నేర విచారణ కాదు, ఇది అమెరికా ప్రజాస్వామ్య పారదర్శకతకు పరీక్షగా మారింది. 16 ఫైళ్లు మాయం కావడం మరియు ట్రంప్ ఫోటోల తొలగింపు వంటి ఘటనలు ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకిస్తున్నాయి. రాబోయే రోజుల్లో మిగిలిన లక్షలాది పేజీల సమాచారం బయటకు వచ్చినప్పుడు, అందులో మరిన్ని భయంకరమైన నిజాలు వెలుగుచూసే అవకాశం ఉంది. ఈ చీకటి రహస్యాలు పూర్తిగా వెలుగులోకి వచ్చినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం జరుగుతుంది.ఎప్‌స్టీన్ ఫైళ్ల విడుదల వ్యవహారం అమెరికా రాజకీయాల్లో నైతికతకు మరియు పారదర్శకతకు మధ్య జరుగుతున్న ఒక పెద్ద యుద్ధంగా మారింది. 16 కీలక ఫైళ్లు మరియు ట్రంప్ ఫోటోలు రహస్యంగా మాయం కావడం, ఆపై తీవ్ర ఒత్తిడితో ప్రభుత్వం వాటిని తిరిగి పునరుద్ధరించడం వంటి పరిణామాలు వ్యవస్థపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని సడలిస్తున్నాయి. ట్రంప్ తనపై వస్తున్న ఆరోపణలను "డెమోక్రాట్ల కుట్ర"గా కొట్టిపారేస్తున్నప్పటికీ, బాధితుల వాంగ్మూలాలు మరియు పాత సంబంధాల తాలూకు ఆధారాలు ఆయన రాజకీయ ప్రతిష్టకు ఒక పెద్ద పరీక్షగా నిలిచాయి. ముఖ్యంగా సొంత పార్టీ సభ్యులే పారదర్శకత కోసం పట్టుబట్టడం ట్రంప్ ప్రభుత్వానికి మింగుడుపడని విషయంగా మారింది. రాబోయే వారాల్లో మిగిలిన లక్షలాది పేజీల సమాచారం విడుదలైనప్పుడు, అందులో బయటపడే నిజాలు అమెరికా రాజకీయ భవిష్యత్తును శాసించడమే కాకుండా, అధికార బలంతో సాగే నేరాలకు ఎవరు బాధ్యత వహిస్తారో తేల్చనున్నాయి. చివరికి, ఈ పోరాటం కేవలం పత్రాల విడుదల గురించి మాత్రమే కాదు, దశాబ్దాలుగా న్యాయం కోసం వేచి చూస్తున్న బాధితుల ఆవేదనకు ముగింపు పలకడం గురించి కూడా.

# ప్రపంచ వేదికపై భారత్ వ్యూహాత్మక విజయం!

డిసెంబర్ 2025లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన మూడు దేశాల పర్యటన పశ్చిమ ఆసియా , ఆఫ్రికా ఖండాల్లో భారతదేశ ప్రాబల్యాన్ని పెంచడంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఈ పర్యటనలో భాగంగా ఆయన జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాలను సందర్శించారు. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన పలకరింపు మాత్రమే కాకుండా భారతదేశ ఆర్థిక మరియు రక్షణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగిన ఒక వ్యూహాత్మక అడుగు. ఈ దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడం ద్వారా అంతర్జాతీయ వేదికపై భారత్ తన శక్తిని చాటుకుంది.

మొదటగా జోర్డాన్ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని కీలక చర్చలు జరిగాయి. జోర్డాన్ పశ్చిమ ఆసియాలో అత్యంత శాంతియుతమైన దేశంగా గుర్తింపు పొందింది. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని గణనీయంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా భారతదేశ వ్యవసాయ రంగానికి అత్యంత అవసరమైన ఎరువుల తయారీలో వాడే ఫాస్ఫేట్ నిల్వలు జోర్డాన్‌లో పుష్కలంగా ఉన్నాయి. వీటి సరఫరా ద్వారా భారతదేశ ఆహార భద్రతకు ఒక భరోసా లభిస్తుంది. అలాగే సాంస్కృతిక సంబంధాలను పెంచడంలో భాగంగా జోర్డాన్‌లోని చారిత్రక నగరమైన పెట్రా మరియు భారతదేశంలోని ఎల్లోరా గుహల మధ్య ప్రత్యేక ఒప్పందం కుదిరింది.

ఆఫ్రికా ఖండంలో ఇథియోపియా భారత్‌కు ఒక అత్యంత ముఖ్యమైన భాగస్వామిగా నిలుస్తోంది. ప్రధాని మోదీ ఈ దేశాన్ని సందర్శించినప్పుడు రెండు దేశాల మధ్య సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచారు. ఆఫ్రికన్ యూనియన్ ప్రధాన కార్యాలయం ఇథియోపియాలో ఉండటం వల్ల మొత్తం ఆఫ్రికా ఖండంతో సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి ఇది ఒక ద్వారం వంటిది. డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఆరోగ్య రంగం, రక్షణ రంగాల్లో సహకారం కోసం కీలక ఒప్పందాలు జరిగాయి. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ అంటే అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుకగా భారత్ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకు ఈ పర్యటన తోడ్పడింది.

పర్యటన చివరి దశలో ప్రధాని ఒమన్‌ను సందర్శించారు. భారత్, ఒమన్ దేశాల మధ్య సుదీర్ఘ కాలంగా దౌత్య అనుబంధం ఉంది. భౌగోళికంగా ఒమన్ భారత్‌కు చాలా దగ్గరగా ఉండటమే కాకుండా హిందూ మహాసముద్రంలో రక్షణ పరంగా అత్యంత కీలకమైన ప్రాంతంలో ఉంది. ఒమన్‌లోని దుక్మ్ ఓడరేవు భారత్‌కు నౌకాదళ పరంగా ఎంతో వ్యూహాత్మక ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. ఇక్కడ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగడం వల్ల భారతీయ వస్తువులకు గల్ఫ్ దేశాల్లో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అక్కడ స్థిరపడిన భారీ భారతీయ ప్రవాస సమాజం రెండు దేశాల మధ్య ఒక సజీవ వారధిగా పనిచేస్తూ భారతదేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతోంది.

ఈ మూడు దేశాల పర్యటన ద్వారా భారతదేశం కేవలం ఆర్థిక ఒప్పందాలనే కాకుండా అంతర్జాతీయంగా తన ప్రభావాన్ని చాటుకుంది. ఎరువుల సరఫరా , ఇంధన వనరుల కోసం ఈ దేశాలతో ఒప్పందాలు భారత్‌కు ఎంతో మేలు చేస్తాయి. సముద్ర మార్గాల్లో ఇతర దేశాల ప్రాబల్యాన్ని తగ్గించడానికి , భారత నౌకాదళం హిందూ మహాసముద్రంలో పట్టు సాధించడానికి ఈ దేశాలతో స్నేహం ఎంతో అవసరం. భారతీయ కంపెనీలు ఈ దేశాల్లోని తయారీ, మందుల తయారీ, సాంకేతిక రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఈ పర్యటన ఒక మార్గదర్శిగా నిలిచింది. మొత్తంగా చూస్తే ప్రధాని మోదీ చేపట్టిన ఈ పర్యటన పశ్చిమ ఆసియా, ఆఫ్రికా ప్రాంతాలను భారత్‌తో అనుసంధానిస్తూ ఒక కొత్త స్నేహ బంధాన్ని నిర్మించింది. ప్రధానమంత్రి పర్యటనలో భాగంగా కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందాలు కేవలం ప్రభుత్వాల మధ్యే కాకుండా, ప్రజల మధ్య సంబంధాలను కూడా బలపరిచాయి. ఇథియోపియాలో భారతీయ సాంకేతిక , విద్యా నిపుణుల అవసరం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, అక్కడ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి భారత్ అంగీకరించింది. ఇది ఆఫ్రికా ఖండంలో భారతీయ సాఫ్ట్‌వేర్ , విద్యా సంస్థలకు కొత్త మార్కెట్లను సృష్టిస్తుంది. అదేవిధంగా, జోర్డాన్ వంటి దేశాలతో అంతరిక్ష పరిశోధనలు , సైబర్ భద్రత వంటి అత్యాధునిక రంగాలలో పరస్పర సహకారంపై అవగాహన కుదిరింది. దీనివల్ల పశ్చిమ ఆసియాలో భారత్ ఒక సాంకేతిక శక్తిగా ఎదగడానికి అవకాశం ఏర్పడింది.రక్షణ రంగం పరంగా చూస్తే, ఒమన్‌తో జరిగిన ఒప్పందాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. హిందూ మహాసముద్రంలో సముద్ర దొంగల నివారణ , నౌకల భద్రత కోసం ఇరు దేశాల నౌకాదళాలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. దీనివల్ల అంతర్జాతీయ వాణిజ్య మార్గాల్లో భారతీయ నౌకలకు రక్షణ పెరుగుతుంది. మరోవైపు, ఇథియోపియాతో రక్షణ సామగ్రి సరఫరా ,సైనిక శిక్షణపై జరిగిన చర్చలు ఆఫ్రికా ఖండంలో భారత రక్షణ ఉత్పత్తులకు మంచి డిమాండ్ కల్పిస్తాయి. ఇది 'మేక్ ఇన్ ఇండియా' పథకంలో భాగంగా తయారైన రక్షణ పరికరాలను ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి గొప్ప అవకాశంగా మారుతుంది.

ఆర్థిక కోణంలో చూస్తే, ఈ మూడు దేశాలతో కుదిరిన వాణిజ్య ఒప్పందాలు భారతీయ పారిశ్రామికవేత్తలకు కొత్త ద్వారాలను తెరిచాయి. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు ఈ దేశాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. జోర్డాన్‌లో భారత్ నిర్మిస్తున్న ఉమ్మడి పరిశ్రమల వల్ల తక్కువ ఖర్చుతో ముడి పదార్థాలు లభించి, అవి మన దేశ రైతాంగానికి చౌకగా ఎరువులను అందించడానికి దోహదపడతాయి. అలాగే ఇథియోపియాలో విస్తారంగా ఉన్న భూముల్లో భారతీయ వ్యవసాయ కంపెనీలు పెట్టుబడులు పెట్టడం ద్వారా ఇరు దేశాల ఆహార అవసరాలను తీర్చడమే కాకుండా, ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగవచ్చు. ఇది భారతదేశ వ్యవసాయ సాంకేతికతను ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప అవకాశం.

పర్యాటక రంగం, విమానయాన రంగాల్లో కూడా ఈ పర్యటన కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఈ మూడు దేశాల మధ్య విమాన రాకపోకలను పెంచడానికి, వీసా నిబంధనలను సరళతరం చేయడానికి అంగీకారం కుదిరింది. దీనివల్ల భారతీయ పర్యాటకులు కొత్త ప్రదేశాలను సందర్శించడానికి అవకాశం కలగడమే కాకుండా, ఆయా దేశాల నుండి పర్యాటకులు భారత్‌కు రావడం వల్ల విదేశీ మారక ద్రవ్యం పెరుగుతుంది. ముఖ్యంగా ఆధ్యాత్మిక, వైద్య పర్యాటకం కోసం భారతదేశానికి వచ్చే వారి సంఖ్య ఈ దేశాల నుండి పెరిగే అవకాశం ఉంది. భారత్ అందిస్తున్న అత్యాధునిక వైద్య సదుపాయాలు ఈ దేశాల ప్రజలకు తక్కువ ధరకు అందుబాటులోకి వస్తాయి.


సాంకేతిక పరిజ్ఞాన బదిలీలో భాగంగా భారతదేశం అభివృద్ధి చేసిన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ఈ దేశాల్లో ప్రవేశపెట్టడంపై సానుకూల చర్చలు జరిగాయి. దీనివల్ల అక్కడ నివసిస్తున్న భారతీయులు తమ స్వదేశానికి నిధులను పంపడం మరింత సులభతరం అవుతుంది. అలాగే ఈ దేశాల బ్యాంకింగ్ వ్యవస్థలతో భారతీయ బ్యాంకులు జతకట్టడం వల్ల ద్వైపాక్షిక వాణిజ్యం వేగవంతం అవుతుంది. ఈ పర్యటన ద్వారా అగ్రరాజ్యాల మధ్య ఉన్న పోటీలో భారత్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంది. ఏ దేశంతోనూ విబేధాలు లేకుండా, అందరితోనూ స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తూనే జాతీయ ప్రయోజనాలే పరమావధిగా ఈ దౌత్యం సాగింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన ఈ మూడు దేశాల పర్యటన భారతదేశపు విదేశీ విధానంలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించింది. జోర్డాన్, ఇథియోపియా , ఒమన్ దేశాలతో కుదుర్చుకున్న ఈ వ్యూహాత్మక ఒప్పందాలు కేవలం ప్రస్తుత అవసరాల కోసమే కాకుండా, భవిష్యత్తులో భారతదేశాన్ని ఒక ప్రపంచ శక్తిగా నిలబెట్టడానికి అవసరమైన పటిష్టమైన పునాదులను వేశాయి. ఇంధన వనరుల లభ్యత, ఆహార భద్రత కోసం ఎరువుల దిగుమతి మరియు హిందూ మహాసముద్ర ప్రాంతంలో నౌకాదళ పటిష్టత వంటి కీలక అంశాలలో ఈ పర్యటన భారత్‌కు తిరుగులేని ప్రయోజనాలను చేకూర్చింది. ముఖ్యంగా 'గ్లోబల్ సౌత్' దేశాల మధ్య ఐక్యతను చాటుతూ, చైనా వంటి దేశాల విస్తరణవాదానికి చెక్ పెడుతూ, భారత్ తనదైన స్వతంత్ర- సమతుల్య దౌత్యాన్ని ప్రదర్శించింది. ఈ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రతను నిర్ధారించడమే కాకుండా, భారతీయ కంపెనీలకు అంతర్జాతీయ విపణిలో కొత్త అవకాశాలను కల్పించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ పర్యటన ఒక గొప్ప ఊతాన్ని ఇచ్చింది. పరస్పర విశ్వాసం , గౌరవమే ప్రాతిపదికగా సాగిన ఈ దౌత్య ప్రయాణం, రాబోయే దశాబ్దాల్లో పశ్చిమ ఆసియా , ఆఫ్రికా ఖండాల్లో భారతదేశ ప్రాబల్యాన్ని మరింత సుస్థిరం చేయడమే కాకుండా, 'వసుధైవ కుటుంబం" అనే భారతీయ తత్వాన్ని ప్రపంచానికి మరోసారి చాటిచెప్పింది.

# సంస్కరణాత్మ పాలనకు స్ఫూర్తి చంద్రబాబు

■ తుదికంటా లక్ష్యం కోసం శ్రమించడమే కార్య సాధకుడి నైజం ■ ఎన్ని అడ్డంకులు ఎదురయినా వెరువక పోవటం వారి తత్వం ■ "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వరించిన వైనం ■ ఒక పొలిటికల్ లీడర్ విజన్ కు మెచ్చిన ఫలితం ■ ఇది రాష్ట్రాభివృద్ధితో పాటు నవతరం భవిష్యత్తు కోసం





వాసంశెట్టి సుభాష్
కార్మిక శాఖమంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఏదైనా పని మొదలు పెట్టినపుడు ఎన్ని అడ్డంకులు ఎదురయినా వెరువక తుదికంటా లక్ష్యం కోసం శ్రమించడమే కార్య సాధకుడి నైజం. అలాంటివారు ఉత్తములు. ఆ కోవకు చెందుతారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. అందుకే ప్రముఖ దిన పత్రిక ది ఎకనమిక్స్ టైమ్స్ ప్రతి ఏటా అందించే ప్రతిష్టాత్మక "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు ఆయనను వరించింది.ఇప్పటివరకు ఎకనామిక్ టైమ్స్ కేవలం ప్రముఖ వ్యాపారవేత్తలకు మాత్రమే ఈ అవార్డులను ప్రకటిస్తూ వస్తోంది. కానీ మొదటిసారి ఒక పొలిటికల్ లీడర్ విజన్ కు మెచ్చి ఈ అవార్డును ప్రకటించింది. ఇప్పటివరకు ఈ అవార్డు అందుకున్న ఏకైక రాజకీయ వేత్తగా చంద్రబాబు నిలిచారు. దీన్నిబట్టే ఆయన ఏ స్థాయిలో ఏపీకి పెట్టుబడులు తీసుకువస్తున్నారో అనేది క్లియర్ గా అర్థమైపోతుంది

ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థలతో సమానంగాఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి కోసమే కాకుండా, గ్లోబల్ పోటీలో తనకంటూ ఒక గౌరవనీయమైన స్థానం కోసం పోటీ పడే విధంగా తీర్చిదిద్దిన ఆర్థిక వేత్త చంద్రబాబు నాయుడు. ఈ పోటీలో ముందంజలో నిలిపి ఒక రాష్ట్రాన్ని ఆర్థికంగా, సామాజికంగా, పరిపాలన పరంగా బలపరచగల నాయకుడని నిరూపించినందునే చంద్రబాబుకు ప్రతిష్టాత్మక అవార్డు లభించిందనడంలో సందేహం లేదు.

ఆంధ్రప్రదేశ్ లో వ్యాపార అనుకూల విధానాలు అమలు, పారిశ్రామిక సంస్కరణలు, పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు నాయుడిది అందెవేసిన చేయి. ఆయన అనుభవంతోనే నేడు రాష్ట్రం పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందనే చెప్పాలి. రాష్ట్రాభివృద్ధితో పాటు నవతరం భవిష్యత్తు కోసం చంద్రబాబు అమలు చేస్తున్న పరిపాలనా విధానాలు, పారిశ్రామిక సంస్కరణల ఫలితమే ఆంధ్రప్రదేశ్ ప్రగతి వైపు వేగంగా పరుగులు పెడుతున్నది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లభించిన అవార్డు అనేది కేవలం గౌరవ సూచిక మాత్రమే కాదు.రాష్ట్రాభివృద్ధి దిశగా ఒక శక్తివంతమైన శబ్ధమనే చెప్పాలి.ఈ అవార్డు పెట్టుబడిదారులకు, ఆర్థిక రంగానికి, ఇంకా ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఒక స్పష్టమైన సందేశంగా భావించవచ్చు .అంతేకాకుండా "ఆంధ్రప్రదేశ్ మరింత వేగంగా పరుగు పెట్టబోతోం దనడాని కి ఒక సంకేతం.ఎకానమిక్ టైమ్స్ ఇచ్చే అవార్డు అషామాషి కాదు. ఇవి భారత ఆర్థిక వ్యవస్థలోని అత్యుత్తమ మేధావులు, అడ్మినిస్ట్రేటర్లు, పరిశ్రమల నాయకులు అందుకునే ప్రథమ శ్రేణి పురస్కారాలు. అందులోను బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ " అవార్డు అయితే ఇంకా ప్రత్యేకం.ఇది వ్యక్తిగత విజయాన్ని కాదుఒక నాయకుడు నిర్మించిన వ్యవస్థ, ఆయన చూపిన దిశ, ఆయన ముందుచూపు, ఆయన అమలు చేసిన ఆర్థిక, పరిపాలనా సంస్కరణలను సమగ్రంగా అంచనా వేసి ఇచ్చే గుర్తింపు.

ఈ అవార్డు సాధారణంగా పరిశ్రమలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన, ఆర్థిక వ్యవస్థను తిరిగి మానవ సాధికారతకు మలిచిన, పరిపాలనా చర్యలను ప్రపంచ ప్రమాణాలకు చేర్చిన నాయకులు అందుకుంటారు. ఆ క్రమంలో చంద్రబాబు నాయుడు గారి పేరు నిలవడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లభించిన అరుదైన గౌరవం.

గత అయిదేళ్ళ వైసీపీ పాలనలోధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలుగుతారా అనే చాలా మంది అనుమానాలను పటాపంచలు చేస్తూ రాష్ట్రాన్ని పారిశ్రామిక పురోగతివైపు ఎలాపరుగులు పెట్టించాలో గత 15 నెలల పాలనలోనే చంద్రబాబు చేసి చూపించారనడానికి ఈ అవార్డే ఒక తార్కాణం. ఎందుకు దేశవ్యాప్తంగా ఎందరో ముఖ్యమంత్రులు ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడునే ఎంపిక చేశారంటే ఆయనకున్న పరిపాల న అనుభవంతో పాటు అనేక స్పష్టమైన, బలమైన కారణాలు ఉన్నాయి.అయిదేళ్ళ వైసీపీ పాలనలో కుదేలు అయిన ఆర్థిక రంగాన్ని గాడిన పెట్టి పునరుద్ధరణలో అసాధారణ వేగంతో పరుగులు పెట్టించడమనేది చంద్రబాబు నాయుడికే సాధ్యమైంది.ఆయన తీసుకున్న చర్యలు వేగం, దూరదృష్టి మరియు ఎగ్జిక్యూషన్ పరంగా దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించాయి.అంతేకాకుండా కూటమి పాలనలో 25 కొత్త పాలసీలు తెచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే 10.07 లక్షల కోట్ల పెట్టుబడులను ఏపీకి తీసుకొచ్చిన చరిత్ర చంద్రబాబుకే దక్కింది. భారీ స్థాయిలో పెట్టుబడులను తీసుకువస్తూనే ఇంకోవైపు అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ అన్ని రకాలుగా ఏపీని ముందుకు తీసుకెళుతున్నారు. ఏపీని పెట్టుబడుల హబ్ గా మార్చడంలో చంద్రబాబు విజన్ సూపర్ సక్సెస్ అయింది. అందుకే ఇప్పుడు దేశంలోనే అత్యధిక పెట్టుబడులు వస్తున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఆరెడీ అభివృద్ధి చెందిన నగరాలను దాటేసి ఏపీకి పెట్టుబడులు తేవడం అంటే మామూలు విషయం కాదు. ఎంతో చతురతతో బిజినెస్ విజన్ తో పాటు అహర్నిశలు కష్టపడితేనే ఇది సాధ్యమైంది. పెట్టుబడులు ఎలా తీసుకురావాలో చంద్రబాబు నాయుడుకు బాగా తెలుసు కాబట్టి ఆ విజన్ ను మరోసారి అమలు చేసి సక్సెస్ అయ్యారు.

ఈ వయసులో కూడా ఆయన క్షణం కూడా తీరిక లేకుండా ప్రపంచ ప్రముఖ వ్యాపారవేత్తలతో భేటీలు అవుతూ వారిని ఒప్పించి మరీ పెట్టుబడులు పెట్టిస్తున్నారు. వైసీపీ హయాంలో భయభ్రాంతులకు లోనై వెళ్లిపోయిన పెట్టుబడిదారులను కూడా తిరిగి వెనక్కు రప్పిస్తున్నారు. అందుకే ఇప్పుడు ఏపీలో గూగుల్ డేటా సెంటర్ లాంటి అతిపెద్ద కంపెనీ కూడా వచ్చింది. ఇది మామూలు విషయం కాదు. చంద్రబాబు నాయుడుకు విజన్ ఉంది కాబట్టే ఇది సాధ్యమైంది. వైసిపి ఎన్ని విమర్శలు చేసినా సరే వాటిని ప్రజలు పట్టించుకోవట్లేదు. ఇలాంటి అవార్డులే చంద్రబాబు నాయుడు ఎంత అద్భుతంగా పనిచేస్తున్నారో తెలియజేస్తున్నాయి.

కొన్ని నెలల్లోనే రూ.21 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు రావడం అరుదైన విషయం.

ఇతర రాష్ట్రాలు ఒక సంవత్సరంలో పొందే పెట్టుబడులు, %శ్రా% కొన్ని నెలల్లోనే సాధించడం అభివృద్ధి శ్రేణిని మార్చిన ఘట్టంగా నిలపడమనేది చంద్రబాబు పాలనా అనుభవం వల్లే సాధ్యమైంది.టెక్నాలజీ ఆధారిత గవర్నెన్స్ కు కొత్త ఊపుతీసుకువచ్చారు.చంద్రబాబు అంటే టెక్నాలజీ గవర్నెన్స్. 1990ల్లో హైదరాబాద్ సైబరాబాద్ కు పునాది వేసినట్లే, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా డిజిటల్ అడ్మినిస్ట్రేషన్ పునర్నిర్మాణానికి ఆయన మొదటి అడుగు వేశారు.రియల్ టైమ్ గవర్నెన్స్ కు రీ-స్ట్రక్చరింగ్ చేయడం, డేటా-డ్రివెన్ అడ్మినిస్ట్రేషన్ పై దృష్టి పెట్టడం ఆయనకు ఈ అవార్డు రావడానికి ఒక ప్రధాన కారణం.ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాల కొరతను తగ్గించడానికి, పరిశ్రమలను పెద్ద ఎత్తున రప్పించడానికి చంద్రబాబు తీసుకున్న చర్యలకు గ్లోబల్ కౌన్సిల్స్ నుంచి కూడా ప్రశంసలు లభించాయి. చంద్రబాబు చూపిన సంస్కరణల దారి - రాష్ట్రానికి కొత్త ఊపునిచ్చాయి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై ఈ అవార్డు ప్రభావంఖచ్చితంగా ఉంటుంది. అంతేకాదు ఆంధ్రప్రదేశ్‌కు కొన్ని కీలక మార్పులను తెస్తుందనడంలో సందేహం లేదు. భారీగా పెట్టుబడులు రావడమే కాక ఆంధ్రప్రదేశ్ పై ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక వేత్తలకు ఒక నమ్మకం, భరోసా లభించిందనే చెప్పాలి. అవార్డు ఫలితంగా వారంతా ఆంధ్రప్రదేశ్ లో మరిన్ని పెట్టు బడులు పెట్టడానికి అవకాశం కలిగింది. అంతేకాకుండాయువతకు ఉద్యోగావకాశాలు భారీగా పెరుగుతాయి. రాజకీయంగా కూడా రాష్ట్రం బలపడుతుంది.

దేశంలో సంస్కరణల ప్రయాణాన్ని స్పష్టత, ధైర్యం, స్థిరత్వంతో ముందుకు తీసుకెళ్లిన అరుదైన నాయకుల్లో చంద్రబాబు ఒకరని అవార్డుజ్యూరీ ప్రశంసించడం అది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు దక్కిన అరుదైన గౌరవం. పాలనలో 'సంస్కరణలు, వేగం, విశ్వాసం' అనే మూడు సూత్రాలపై పాలనను అందించే చంద్రబాబుపట్ల ఆంధ్రా ప్రజలు నిలిపిన విశ్వాసానికి ప్రతీకే ఈ అవార్డు. చంద్రబాబుకు వచ్చిన ఈ అవార్డు ఒక వ్యక్తి వ్యక్తిగత విజయమే కాదు. ఇది ఒక రాష్ట్రం చూపిస్తున్న పునరుద్ధరణకు గ్లోబల్ కు తార్కణం.ఒక రాష్ట్రం సరైన నాయకత్వంలో ఉంటే, సరైన దిశ ఉంటే, సరైన అమలు ఉంటేఆ రాష్ట్రం అభివృద్ధి మళ్లీ పరుగుపెట్టగలదని ఈ అవార్డు నిరూపిస్తోంది. ఈ అవార్డు ద్వారా ప్రపంచం మరోసారి ఒక స్పష్టమైన సందేశాన్ని అందుకుందనేది సత్యం. చంద్రబాబు నాయుడు లాంటి అనుభవ శాలి ఈ ప్రపంచానికి అవసరమనేది మరో సారి స్పష్టమైంది. అవార్డు గ్రహీత చంద్రబాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచ పటంలో నంబర్ వన్ స్థానంలో నిలవాలనిఆశిద్దాం.

# బిజినెస్

## భారీ లాభాల్లో సూచీ..

### మళ్లీ 26వేల ఎగువకు నిఫ్టీ



ముంబయి: అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలాభాల్లో ముగిశాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ బలపడడం, వచ్చే ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలకు తోడయ్యాయి. దీంతో రెండు ప్రామాణిక సూచీలూ రెండో రోజూ లాభపడ్డాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్ స్టాక్స్ సూచీలకు దన్నుగా నిలిచాయి. భారత్‌న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం కూడా పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. సెన్సెక్స్ ఉదయం 85,145.90 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,929.36) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 85,601.33 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 638.12 పాయింట్ల లాభంతో 85,567.48 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 206 పాయింట్ల లాభంతో 26,172.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం 89.70గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్ పాసింజర్ వెహికల్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్ మాత్రమే నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61.20 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్స్ ధర 4,411 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## లెక్సస్ ఎల్ఎమ్ 350హెచ్ వేగవంతమైన వృద్ధి రికార్డు



లెక్సస్ ఇండియా తన ప్రధాన ఆభరణ ఎంపివి ఎల్ఎమ్ 350హెచ్ కోసం శక్తివంతమైన వృద్ధిని ప్రకటించింది. నవంబర్ 2025లో 40% వృద్ధి నమోదవగా, జనవరి నుండి నవంబర్ 2025 వరకు 15% వృద్ధి సాధించింది. ఈ వాహనం అత్యధిక విలాసవంతమైన మోబిలిటీ విభాగంలో ప్రత్యేకత సాధిస్తోంది మరియు ప్రయాణాన్ని వ్యక్తిగత స్థలంగా భావించే యజమానులను ఆకర్షిస్తోంది. ఎల్ఎమ్ 350హెచ్ యొక్క కేబిన్ "ఓమోటెనాషి" తత్వాన్ని అనుసరిస్తూ, సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేకంగా రూపకల్పన చేయబడింది. హైబ్రిడ్ సాంకేతికతతో నిశ్శబ్ద, స్మూత్ రైడ్, ఖచ్చితమైన హ్యాండ్లింగ్ మరియు వెనుక సీట్లో అత్యధిక సౌకర్యాన్ని కలిగి ఉంది. ఇది నాలుగు సీటర్ల మరియు ఏడు సీటర్ల వేరియంట్లలో అందుబాటులో ఉంది, అత్యంత విలాసవంతమైన ప్రయాణాన్ని అందిస్తోంది. లెక్సస్ ఇండియా అధ్యక్షుడు హికరు ఐకెయుచి చెప్పారు, "ఎల్ఎమ్ 350హెచ్ ద్వారా లెక్సస్ విలాసవంతమైన ప్రయాణంలో కొత్త ప్రమాణాలను సృష్టిస్తోంది. దేశంలోని ప్రధాన నగరాల్లో పెరుగుతున్న డిమాండ్, ప్రత్యేకంగా ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ మరియు చెన్నైలో కనిపిస్తోంది. మా ప్రాధాన్యం, ఈ అనుభవాన్ని మరింత విస్తరించి, యజమానుల కోసం నూతన వినూత్నతను అందించడం."యజమానులకు లెక్సస్ లగ్జరీ కేర్, 8 ఏళ్ల వాహన వారంటీ, వేర్వేరు సేవా ప్యాకేజీలు మరియు 5 ఏళ్ల రోడ్సైడ్ అసిస్టెన్స్ వంటి ప్రత్యేక ప్రయోజనాలు అందించబడతాయి.ఎల్ఎమ్ 350హెచ్ విజయవంతమైన ప్రదర్శన, భారతీయ యజమానులకు అత్యంత విలాసవంతమైన ప్రయాణ అనుభవాలను అందించగల లెక్సస్ ప్రత్యేకతను నిర్ధారిస్తుంది.

## డీబీఎస్ బ్యాంక్ ఇండియాకు ఆర్థిక సుస్థిరత-లింక్డ్ ఫెసిలిటీ



డీబీఎస్ బ్యాంక్ ఇండియా, ఇండోరామా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అత్యంత పెద్ద సుస్థిరత-సంబంధిత ట్రేడ్ ఫెసిలిటీని అందించింది. మొత్తం విలువ రూ. 670 కోట్లు ఉండగా, ఇది బ్యాంక్ ఇండియా యొక్క బాధ్యతాయుత బ్యాంకింగ్ ప్రతిపత్తిని ప్రదర్శిస్తుంది. ఈ ఫెసిలిటీ, ప్రత్యేకంగా తూర్పు భారతదేశం ఎరువుల రంగంలో సుస్థిర ఉత్పత్తిని ప్రోత్సహించడానికి రూపొందించబడింది, మరియు ట్రేడ్ ఫైనాన్స్‌ను పర్యావరణ పనితీరు లక్ష్యాలతో నేరుగా అనుసంధానిస్తుంది.
ఈ ఫెసిలిటీ గ్లోబల్ సుస్థిరత-లింక్డ్ లోన్ ప్రిన్సిపిల్స్‌తో సరిచేయబడింది, దీని ద్వారా ఇండోరామా ఇండియా గ్రీన్హౌస్ గ్యాస్ ఉత్సర్గ, నీటి వినియోగం మరియు శక్తి వినియోగాన్ని తగ్గించే విధంగా పెట్టుబడులు పొందగలదు. లెటర్స్ ఆఫ్ క్రెడిట్, పర్చేజ్ ఇన్వాయిస్ ఫైనాన్సింగ్, బయ్యర్ క్రెడిట్ ఇంపోర్ట్ అడ్వాన్స్ వంటి విభిన్న ఆర్థిక పద్ధతులు, కంపెనీ యొక్క ట్రేడ్, ప్రొక్యూర్మెంట్ మరియు వ్యాపార కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడతాయి.డీబీఎస్ బ్యాంక్ ఇండియా, బాధ్యతాయుత బ్యాంకింగ్ ద్వారా దీర్ఘకాలిక పర్యావరణ ఫలితాలతో ఫైనాన్సింగ్‌ను అనుసంధానిస్తుంది. మేనేజింగ్ డైరెక్టర్ డివ్యేష్ దలాల్ ప్రకారం, సుస్థిరత-లింక్డ్ నిర్మాణాలు కంపెనీలను దృఢమైన పర్యావరణ లక్ష్యాల వైపు ప్రోత్సహిస్తాయి. ఇండోరామా సీఎఫ్ఓ మణీష్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం కంపెనీ ఆర్థిక వ్యూహంలో సుస్థిరతను మిళితం చేయడంలో సహాయపడుతుంది మరియు ఇఎస్జి ప్రమాణాలను బలపరుస్తుంది.ఇది 2025లో డీబీఎస్ బ్యాంక్ ఇండియా నిర్వహించిన అనేక సుస్థిర ఆర్థిక లావాదేవీలలో ఒకటి. డీబీఎస్, గ్లోబల్ ఫైనాన్స్, యూరోమనీ మరియు క్రిసిల్ వంటి సంస్థల నుండి అనేక అవార్డులు పొందుతూ, భారత్‌లో సుస్థిరత ఫైనాన్స్ మరియు కార్పొరేట్ బ్యాంకింగ్‌లో శ్రేష్ఠతను సాధించింది. 30 ఏళ్ల నుండి దేశంలో స్థిరంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ, బ్యాంక్ భారతీయ మార్కెట్‌లో స్థిరమైన, బాధ్యతాయుతమైన మరియు వినియోగదారుల అనుభవం కేంద్రంగా ఉన్న సేవలను అందిస్తుంది.

## సెలవు ఋతువు, సైబర్ ముప్పు: జాగ్రత్తగా ఉండండి

FedEx

సెలవుల సమయంలో షాపింగ్, ప్రయాణం, చివరి నిమిషం పనులు ఎక్కువవుతాయి. ఈ సమయంలో మన దృష్టి విసర్జన చెందడంతో, మోసగాళ్లు త్వరిత నిర్ణయాలను ఉపయోగించి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారం దొంగిలించగలరు. నకిలీ సందేశాలు, ఫేక్ అలర్ట్స్, ఆకర్షణీయమైన ఆఫర్లు మనలను మోసగించడానికి ఉపయోగపడతాయి. అందువల్ల, ఎలాంటి లింక్‌ను క్లిక్ చేయకముందు ఆలోచించడం, నిజం చూసుకోవడం ముఖ్యం.
ముఖ్యమైన మోస పద్ధతులు:
డెలివరీ-ఆధారిత అలర్ట్స్, క్యూఆర్ కోడ్ క్యాష్‌బ్యాక్ ఆఫర్లు, అత్యధిక తగ్గింపుల వెబ్‌సైట్లు, అకౌంట్ హెచ్చరిక ఇమెయిల్స్, ఉచిత గిఫ్ట్ సందేశాలు వంటి పద్ధతులు సాధారణంగా కనిపిస్తాయి. ఇవి నిజమైనట్టే కనిపించగా, క్లిక్ చేసిన వెంటనే వ్యక్తిగత, బ్యాంకింగ్ లేదా డేటా నష్టానికి దారితీస్తాయి.
తెలియని లేదా ఫార్వర్డ్ లింక్‌లను క్లిక్ చేయవద్దు. నేరుగా అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్‌ను ఉపయోగించండి. తెలియని వ్యక్తుల క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయవద్దు. ఓటీపీ, బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత సమాచారం, కార్డ్ సమాచారం ఏ సందర్భంలోనైనా పంచకూడదు. అదనపు భద్రత కోసం 2-ఫాక్టర్ ఆథెంటికేషన్‌ను ఎనేబుల్ చేయండి.
మోసగాళ్లు కఠిన పద్ధతులను మాత్రమే ఆధారపడరుబీ మనం వేగంగా, నిర్ధారణ లేకుండా చర్యలు తీసుకోవడం వారి ఫలితం. సెలవులలో క్లిక్, చెల్లింపు లేదా స్కాన్ చేసే ముందు రెండు సార్లు ఆలోచించడం ముఖ్యం. మోసం లక్ష్యంగా అనిపిస్తే, 1930 నేషనల్ సైబర్ ఫ్రాడ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయవచ్చు లేదా cyber-crime.gov.inలో ఫిర్యాదు చేయవచ్చు.

## భారతంలో మానవ అభివృద్ధి పరిశోధన కొత్త దారులు





భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (బిఐపిపి), ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి) ద్వారా మానవ అభివృద్ధిలో మైక్రో స్టడీస్ పై ఆరు ఖండాల కలయికను ప్రకటించింది. ఈ వాల్యూమ్‌లు లో 192 మంది రచయితలు 102 అధ్యాయాలను అందించారు. ఈ వాల్యూమ్‌లు ను 'ప్లాట్‌ఫారం ఫర్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్' (పిడిఆర్‌సి) పద్ధతిలో ఆవిష్కరించారు.
లాంచ్ సమయంలో ప్రసంగించిన అమర్జీత్ సింహా, ఐఏఎస్ (పదవీ విరమణ) ఈ వాల్యూమ్‌లు తో అకాడమిక్, సివిల్ సొసైటీ మరియు పాలసీ మేకర్స్ మధ్య పొలిటికల్ కోలిషన్ లేకుండా సాంకేతిక, సాక్ష్యాధారిత అవగాహన పెంపొందించగలమని తెలిపారు. ఆయన పేర్కొన్నారు, ఈ వాల్యూమ్‌లు నిజమైన సమస్యలకు పరిష్కారాలు సూచించే సామర్థ్యం కలిగినవిగా ఉంటాయి.
బిఐపిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అశ్విని ఛత్రే, వ్యవహారిక అనుభవం మరియు సాక్ష్యాధారిత పరిశోధనను కలిపి పాలసీ మేకర్లకు మార్గదర్శకంగా ఉపయోగపడే వాల్యూమ్‌లుని తెలిపారు. ప్రొఫెసర్ అంజల్ ప్రకాష్, ఈ వాల్యూమ్‌లు లో వ్యవస్థల, జీవనోపాధుల, వాతావరణ ప్రభావాల మధ్య సంబంధాలను విశ్లేషించి భారత్ భవిష్యత్తుకు దారితీస్తాయని చెప్పారు.లాంచ్ కార్యక్రమంలో ఆరు థీమాటిక్ ప్యానెల్ చర్చలు, మరియు ప్రముఖ పాలసీ మేకర్లు, అకాడమిక్ ప్రతినిధులు పాల్గొన్నారు. డా. ఆరుషి జైన్ పేర్కొన్నారు, ఈ వాల్యూమ్‌లు మానవ అభివృద్ధిని నేర్చుకునే, పరిశీలించే, మరియు భవిష్యత్ పాలసీ రూపకల్పనలో మార్గదర్శకంగా పనిచేసే సాధనమని.

## ఏషియన్ పెయింట్స్ 'అపెక్స్ అల్టిమా ప్రొటెక్' క్యాంపెయిన్




ఏషియన్ పెయింట్స్ తన తాజా ఉత్పత్తి 'అపెక్స్ అల్టిమా ప్రొటెక్' కోసం కొత్త క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. భారత దేశపు చెస్ గ్రాండ్‌మాస్టర్లు విశ్వనాథన్ ఆనంద్ మరియు గుకేష్ దొమ్మరాజు ఈ ప్రచారంలో ప్రధాన పాత్రధారులు. వారు చెస్ ఆటలో చూపే వ్యూహాలు, ముందస్తు అంచనాలను ఈ పెయింట్ రక్షణ లక్షణాలతో పోలుస్తూ ఆవిష్కరించారు.
క్యాంపెయిన్‌లోని యాడ్ ఫిల్మ్‌లో ఆనంద్, గుకేష్ సరదాగా మేధస్సుతో కూడిన చెస్ పోరులో పాల్గొని గ్రాఫిన్ టెక్నాలజీ శక్తిని, అపెక్స్ అల్టిమా ప్రొటెక్ ఎలా ఇళ్లను కఠిన వాతావరణంలో రక్షిస్తుందో చూపించారు. ఇది ఇళ్ల యజమానులకు దీర్ఘకాల భరోసా మరియు నమ్మకం ఇస్తుంది.
ఏషియన్ పెయింట్స్ ఎండీ, సీఈఓ అమిత్ సింగల్ పేర్కొన్నారు, ఈ ఆవిష్కరణ ఎక్స్‌టీరియర్ పెయింట్స్ విభాగంలో పెద్ద ముందడుగు. దక్షిణ భారత తీర ప్రాంత వాతావరణం కోసం అధునాతన శాస్త్ర ఆధారిత పరిష్కారం అందించడానికి గ్రాఫిన్ ఉపయోగించబడిందని తెలిపారు.ప్రచారంలో చెస్ వ్యూహాలను ఇళ్ల రక్షణతో కలిపి చూపించడం ద్వారా, స్ట్రాటజిక్, ఇంటెలిజెంట్ డిఫెన్స్ అనే భావనకు ప్రాణం పోసినట్లయిందని ఉద్దేశించారు.
ఒగిల్వీ ఇండియా చీఫ్ క్లయంట్ ఆఫీసర్ బీ రామనాథన్, క్యాంపెయిన్ ప్రేక్షకులను ఆకర్షించి గ్రాఫిన్ శక్తిని సులభంగా, ఆకర్షణీయంగా చూపిన విధంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఒగిల్వీ ఇండియా చీఫ్ క్లయెంట్ ఆఫీసర్ బీ రామనాథన్ మాట్లాడుతూ ఈ ప్రచారంలో విశ్వనాథన్, గుకేశ్ చెస్ ఆటలోనూ, ఇళ్ల రక్షణలోనూ 'డిఫెన్స్' ఎంత ముఖ్యమో చెప్పిన తీరు చాలా బలంగా పని చేస్తోందన్నారు. వీరి కెమిస్ట్రీ గ్రాఫిన్ శక్తిని సులభంగా, ఆకర్షణీయంగా చూపిస్తుందన్నారు. దీంతో ఏషియన్ పెయింట్స్ అపెక్స్ అల్టిమా ప్రొటెక్ నిజమైన గ్రాండ్‌మాస్టర్ ఆఫ్ హోం ప్రొటెక్షన్గా నిలుస్తుందన్నారు. ఈ ప్రచారంతో ఏషియన్ పెయింట్స్ ప్రపంచ స్థాయి సాంకేతికతను మన సంస్కృతికి అనుసంధానమైన కథనంతో మిళితం చేస్తూ దక్షిణ భారత ఇళ్ల కోసం అత్యంత బలమైన, తెలివైన రక్షణను అందించే దిశగా తమ నూతన ఆవిష్కరణలను మరింత విస్తరించిందని తెలిపారు

## టాటా కార్లపై డిసెంబర్ ప్రత్యేక ఈఎంఐ ఆఫర్లు



టాటా మోటార్స్ ప్యాసెంజర్ వాహనాలు డిసెంబర్ నెలలో ప్రత్యేక ఈఎంఐ ఆఫర్లను ప్రకటించింది. టియాగో కోసం నెలవారీ ఈఎంఐలు 4,999 రూపాయల నుండి ప్రారంభమై, కర్వ్.ఇవి కోసం 14,555 రూపాయల వరకు ఉంటాయి. ఈ ఆఫర్ 2025 సంవత్సరాంతం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.ఈ ఆఫర్ ఐస్ (ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్) మరియు ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాలు) మోడళ్ళకు వర్తిస్తుంది. ఐస్ వాహనాలలో టియాగో, టిగోర్, పంచ్, ఆల్ట్రోజ్, నెక్సాన్, కర్వ్ ఉన్నాయి. ఈవీ వాహనాల్లో టియాగో.ఇవి, పంచ్.ఇవి, నెక్సాన్.ఇవి, కర్వ్.ఇవి మోడళ్లు ఉన్నాయి.ఈఎంఐల గణనలో ఫైనాన్సర్, బెలూన్ స్కీమ్ ఆప్షన్స్ మరియు రీపేమెంట్ పీరియడ్‌ను ఆధారంగా తీసుకున్నారు. ఐస్ వాహనాల కోసం 84 నెలల,ఈవీ వాహనాల కోసం 120 నెలల పీరియడ్ వాడారు. నిజమైన ఈఎంఐ మొత్తం వాహన ధర మరియు రుణం ఆధారంగా మారవచ్చు.ఆఫర్ గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి, సమీప టాటా మోటార్స్ షోరూమ్‌ను సందర్శించవచ్చు లేదా అధికారిక వెబ్‌సైట్ cars.tatamotors.com 9 ను చూడవచ్చు. ఈ ఆఫర్లు షోరూమ్ మరియు ఆన్‌లైన్ రెండింటికి వర్తిస్తాయి.

## రాధే సమూహం క్రిస్మస్ ఉత్సవ మహోత్సవం నిర్వహణ



హైదరాబాద్ వెలిమెలలోని రాధే స్కైలో రాధే సమూహం తమ గృహ యజమానుల సముదాయంతో కలిసి క్రిస్మస్ కార్నివల్‌ను ఘనంగా నిర్వహించింది. ఐదు వందలకుపైగా కుటుంబాహాజరైన ఈ వేడుక చిన్నారులకే ప్రధానంగా రూపకల్పన చేసిన ఎత్తైన నివాస సముదాయంలో పండుగ ఉత్సాహాన్ని నింపింది. ఆకర్షణీయ అలంకరణ, సంగీతం, ఆట, సృజనాత్మక కార్యక్రమా, పండుగ పాత్రలతో చిన్నారుఆనందించగా కుటుంబాకలిసి సంతోష క్షణాలను పంచుకున్నాయి. వివిధ రకాల వంటకా, క్రిస్మస్ ప్రత్యేక మితాయిఅందరినీ ఆకట్టుకున్నాయి. నృత్యం, సంగీతం, బహుమతు, వెగులతో మెరిసే అలంకరణ, ఫోటో కేంద్రా, సాంటా ఆధ్వర్యంలో మితాయిల వర్షం, విన్యాస కళాకారుఈ వేడుకకు మరింత మాయాజాలాన్ని జోడించాయి. ఈ విధమైన ప్రత్యేక కార్యక్రమాల ద్వారా కుటుంబాకలిసిమెలిసి ఆనందించే, పిల్లల ప్రతిభ వికసించే, చిరస్మరణీయ జ్ఞాపకాసృష్టించే నివాస వాతావరణాన్ని రాధే సమూహం మరింత బలోపేతం చేసింది.

## విజయవాడలో అంతర్జాతీయ కార్యాలయ వేదిక ప్రారంభం




ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయ వేదికల సమూహంగా పేరుగాంచిన అంతర్జాతీయ కార్యాలయ సమూహం విజయవాడలో తొలిసారిగా తమ ప్రధాన బ్రాండ్ కార్యాలయ కేంద్రాన్ని ఇటుకమరియు తాటి చెట్లు సముదాయంలో ప్రారంభించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతీయ నగరాలలో అనువైన కార్యాలయాల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ఈ కేంద్రం స్థానిక సంస్థ, నూతన వ్యాపారామరియు ప్రారంభం మకారులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన లవచిక కార్యాలయ వాతావరణాన్ని అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ బ్రాండ్ ప్రవేశం సంస్థ భారత విస్తరణలో కీలక మైలురాయిగా నిలిచింది. సౌకర్యవంతమైన పని స్థలా, వ్యక్తిగత కార్యాలయా, సమావేశ గదువంటి సదుపాయాలతో ఈ కేంద్రం విభిన్న వ్యాపార అవసరాలను తీర్చేలా రూపొందించబడింది. రాష్ట్ర ప్రభుత్వ సమాచార సాంకేతిక విధానానికి అనుగుణంగా రెండవ స్థాయి నగరాల అభివృద్ధికి ఈ కేంద్రం తోడ్పడుతూ, సంయుక్త మరియు దూర కార్య విధానాలను ప్రోత్సహిస్తోంది. భాగస్వామ్య సంస్థ సహకారంతో ప్రారంభమైన ఈ కార్యాలయం విజయవాడను వాణిజ్య మరియు నవోత్తేజ కేంద్రంగా మరింత బలోపేతం చేస్తూ, వ్యాపార సముదాయానికి ప్రపంచ స్థాయి పని అనుభూతిని అందించనుంది.

## ఎక్స్‌కాన్‌లో ఎస్కార్ట్స్ కుబోటా యంత్రాల ఆవిష్కరణ



భారత నిర్మాణ రంగ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ ఎక్స్‌కాన్ 2025లో తన తదుపరి తరం నిర్మాణ పరికరాల శ్రేణిని ప్రదర్శించింది. ఈ కొత్త శ్రేణి ఆధునిక ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా రూపుదిద్దుకొని, అధిక ఉత్పాదకత, విశ్వసనీయత, నిర్వహణ వ్యయం తగ్గింపు మరియు ఆపరేటర్ సౌకర్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. పట్టణ నిర్మాణం, పారిశ్రామిక రవాణా, గనుల రంగాల్లో పెరుగుతున్న ప్రత్యేక అవసరాలను తీర్చేలా చిన్న తవ్వక యంత్రం, గనుల వినియోగానికి అనువైన నమూనా, అధునాతన వెనుక లోడర్ యంత్రం మరియు అధిక ఎత్తులో బరువుఎత్తగల క్రేన్ వంటి వాణిజ్య, నమూనా మరియు భావన దశ ఉత్పత్తులను సంస్థ ఆవిష్కరించింది. భారతీయ సాంకేతిక నైపుణ్యాన్ని జపాన్ ఖచ్చితత్వంతో మేళవిస్తూ రూపొందించిన ఈ యంత్రాపనితీరు మెరుగుదలతో పాటు దీర్ఘకాలిక వినియోగంలో ఖర్చు తగ్గించేలా అభివృద్ధి చేయబడ్డాయి. ఈ ప్రదర్శన ద్వారా ఎస్కార్ట్స్ కుబోటా స్థిరమైన అభివృద్ధి, ఆవిష్కరణమరియు భవిష్యత్తు నిర్మాణ రంగ అవసరాలకు తగిన పరిష్కారాలను అందించాలనే తన నిబద్ధతను మరింత బలపరిచింది.

## హ్యుందాయ్ విద్యుత్ వాహన దీర్ఘ ప్రయాణ విజయము




హ్యుందాయ్ మోటార్ ఇండియా సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించిన విస్తృత విద్యుత్ వాహన రహదారి పరీక్షా కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించింది. చెన్నైలో ప్రారంభమై శ్రీనగర్ వరకు సాగిన ఈ ప్రయాణంలో వందకు పైగా సృజనాత్మక ప్రతినిధుపాల్గని పదికి పైగా రాష్ట్రా, అనేక నగరామరియు వివిధ భౌగోళిక పరిస్థితులను దాటి ఒక్క విద్యుత్ వాహనంతో పదిహేను వేల కిలోమీటర్లకు పైగా ప్రయాణించారు. తీరప్రాంతాల తేమ, ఎండ మండే మైదానా, నగర రద్దీ, కొండ ప్రాంతా, మంచు మార్గామరియు ఎడారి భూభాగాల్లో ఈ వాహనం తన సామర్థ్యం, స్థిరత్వం మరియు నమ్మకాన్ని నిరూపించింది. డిజిటల్ మాధ్యమాల ద్వారా ఈ ప్రయాణం కోట్లాది మందిని చేరుకుని విద్యుత్ వాహనాల వినియోగంపై అవగాహనను పెంచింది. ఈ కార్యక్రమం భారతదేశంలో విద్యుత్ వాహనాల సిద్ధతను వాస్తవ పరిస్థితుల్లో పరీక్షిస్తూ, సాంకేతిక పురోగతి మరియు భవిష్యత్తు రవాణా దిశగా హ్యుందాయ్ నిబద్ధతను ప్రతిబింబించే మైలురాయిగా నిలిచింది.వైద్య అభివృద్ధి మరియు రోగి సంరక్షణలో నూతన సాంకేతికత వినియోగంపై గ్లీనీగల్స్ ఆసుపత్రి నిబద్ధతను స్పష్టంగా చూపించింది.

## గ్రాన్యూల్స్ ఔషధ సంస్థకు కీలక అనుమతి

GRANULES

గ్రాన్యూల్స్ ఇండియా సంస్థకు చెందిన గ్రాన్యూల్స్ ఔషధ సంస్థకు అమెరికా ఆహార ఔషధ పరిపాలన నుంచి ప్రత్యేక అనుమతి లభించింది. శ్రద్ధ లోపం మరియు అతిస్థితి సమస్యల చికిత్సకు ఉపయోగించే నోటిలో కరిగే దీర్ఘకాలిక ప్రభావం కలిగిన అమ్ఫెటమిన్ మాత్రల తయారీకి ఈ అనుమతి మంజూరైంది. ఈ ఔషధం వివిధ మోతాదుల్లో అందుబాటులోకి రానుండగా, అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలో ఉన్న సంస్థ తయారీ కేంద్రంలో ఉత్పత్తి చేయనున్నారు. ప్రస్తుతం ఈ ఔషధ విభాగంలో పరిమిత ప్రత్యామ్నాయామాత్రమే ఉండటంతో, రోగులకు సరసమైన ధరలతో చికిత్స అందించేందుకు ఇది దోహదపడనుంది. క్లిష్టమైన మరియు ప్రత్యేకమైన సాధారణ ఔషధాల అభివృద్ధిపై సంస్థ దృష్టి పెట్టినట్లు ఈ అనుమతి సూచిస్తోంది. నాడీ సంబంధిత వ్యాధుల చికిత్సలో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తూ, ప్రపంచవ్యాప్తంగా రోగులకు నాణ్యమైన ఔషధాలను అందించాలన్న సంస్థ లక్ష్యానికి ఇది మరో కీలక అడుగుగా స్తోంది.ఈ ఆమోదం గ్రాన్యూల్స్ యొక్క %ఖా% జనరిక్స్ పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తుంది మరియు సంక్లిష్టమైన డోసేజ్ ఫారమ్‌లు, రోగికి అనుకూలమైన డెలివరీ టెక్నాలజీలు మరియు విలువ ఆధారిత ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలలో దాని నిరంతర పెట్టుబడులను నొక్కి చెబుతుంది.

## డిజిటల్ సంస్కరణలతో సంక్షేమ లీకేజీ తగ్గింపు

BCG


భారతదేశం ప్రజా సంక్షేమ వ్యవస్థలో పారదర్శకతకు ప్రపంచానికి మార్గదర్శకంగా నిస్తూ డిజిటల్ చెల్లింపుల సంస్కరణల ద్వారా గణనీయమైన మార్పును సాధించింది. ఆధార్ అనుసంధానిత డిజిటల్ చెల్లింపుమరియు జీవ ప్రమాణీకరణను అమలుచేసిన రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలలో లీకేజీ దాదాపు పదమూడు శాతం వరకు తగ్గినట్లు అంతర్జాతీయ నివేదిక వెల్లడించింది. ఈ విధానం ద్వారా నిజమైన లబ్ధిదారులను తప్పించకుండా, మోసా, ద్వంద్వ గుర్తింపు, మధ్యవర్తులను తొలగించడంతో పాటు నిర్వహణ ఖర్చుకూడా తగ్గాయి. ఆంధ్రప్రదేశ్, ఝార్ఖండ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో చివరి వ్యక్తి వరకు సంక్షేమం సమర్థవంతంగా చేరుతూ ఆహార సరఫరా, సామాజిక పింఛన్లు, ఇంధన రాయితీ, ఎరువుల సహాయం మరియు గ్రామీణ ఉపాధి వేతనావేగంగా అందుతున్నాయి. ఆధార్ ఆధారిత డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాప్రజా ధన వినియోగంలో విశ్వాసాన్ని పెంచుతూ, సంక్షేమ ప్రయోజనాసరైన వారికి చేరేలా చేయడంలో భారతదేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలబెడుతున్నాయి.

## స్త్రీరోగ చికిత్సలో గ్లీనీగల్స్ కొత్త ప్రమాణం



తిరుపతిలో నిర్వహించిన వైద్య విద్యా కార్యక్రమంలో చెన్నై గ్లీనీగల్స్ ఆసుపత్రి స్త్రీరోగ చికిత్సలో ఆధునిక రోబోటిక్ శస్త్రచికిత్సల ప్రాధాన్యతను విశదీకరించింది. ఈ కార్యక్రమంలో నలభై మందికి పైగా ప్రముఖ స్త్రీరోగ వైద్యుపాల్గని, తక్కువ గాయాలతో చేసే శస్త్రచికిత్సల భవిష్యత్తుపై చర్చించారు. ఈ శాస్త్రీయ సమావేశంలో ప్రధాన ఆకర్షణగా దాదాపు ఐదు కిలోల బరువున్న గర్భాశయ గడ్డను రోబోటిక్ పద్ధతిలో విజయవంతంగా తొలగించిన అరుదైన కేసును ప్రదర్శించారు. ఈ అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలో తక్కువ రక్తనష్టం, వేగవంతమైన కోలుకోవడం, ముఖ్య అవయవాల వద్ద అత్యధిక ఖచ్చితత్వం సాధ్యమవుతుందని వివరించారు. స్థానిక వైద్యులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం ద్వారా ప్రాంతంలోని మహిళలకు మరింత సురక్షితమైన, ఆధునిక చికిత్సఅందుబాటులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమ లక్ష్యంగా పేర్కొన్నారు.

## బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ కొత్త విప్లవం




ఈ సంవత్సరపు బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ కోల్‌కతాలో ఘనంగా ముగిసింది, సంప్రదాయ శిల్పకళకు సరికొత్త అర్థాన్ని ఇచ్చే వినూత్న ఫ్యాషన్ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది. హుగ్లీ నది తీరంలో, హౌరా వంతెన నేపథ్యంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో డిజైనర్ అనామిక ఖన్నా తన సృజనాత్మక కలెక్షన్ ద్వారా సంప్రదాయ అలంకరణ శైలను ఆధునిక రూపంలో మలిచారు. శిల్పకళను స్థిరమైన సంప్రదాయంగా కాకుండా, కాలానుగుణంగా మారే శక్తిగా చూపిస్తూ వస్త్ర రూపకల్పనలో కొత్త దిశను ఆవిష్కరించారు. నదిమధ్యలో ఏర్పాటు చేసిన వేదికపై వెగు, సంగీతం, కదలికల సమన్వయంతో ప్రదర్శన సాగి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. సంప్రదాయం, ఆధునికత, సంస్కృతి మేళవించిన ఈ ఫ్యాషన్ వేడుక భారతీయ ఫ్యాషన్ భవిష్యత్తుకు దారితీసే మైలురాయిగా నిలిచింది.

## కోరమండల్ కొత్త తరం ఎరువు ఆవిష్కరణ




భారతదేశ వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలిచిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధునిక నీటిలో కరిగే ఎరువుగాాఫెర్టినెక్స్ ను ప్రవేశపెట్టింది. విస్తృతమైన పరిశోధనమరియు వ్యవసాయ పరీక్షల ఆధారంగా అభివృద్ధి చేసిన ఈ ఉత్పత్తి పంటలకు సమతుల్య పోషణను అందించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచే వినూత్న సంకేత సాంకేతికతతో శక్తివంతమైంది. ఈ సాంకేతికత మొక్కల వేర్లు మరియు నేలలోని మేచేసే సూక్ష్మజీవుల మధ్య సహకారాన్ని పెంపొందించి, పోషకాల గ్రహణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రారంభ దశలోనే పంట ఎదుగుదలను బలోపేతం చేస్తూ, జీవ మరియు అజీవ ఒత్తిడులను తట్టుకునే శక్తిని పెంచుతుంది. పండ్లు, కూరగాయ, పప్పుదినుసు, తోటల పంటలకు అనుకూలంగా రూపొందించిన ఈ ఎరువు పూర్తిగా నీటిలో కరిగి సమానంగా పంపిణీ అవుతుంది. అధిక దిగుబడు, నాణ్యమైన ఉత్పత్తి, పర్యావరణానికి తక్కువ ప్రభావంతో స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కోరమండల్ ఈ కొత్త శ్రేణిని రైతులకు అందిస్తోంది.

## అమెజాన్ బజార్‌తో పండుగ వెగుల సందడి




క్రిస్మస్ మరియు నూతన సంవత్సర వేడుకల వేళ దేశవ్యాప్తంగా వినియోగదారుల కోసం అమెజాన్ బజార్ తక్కువ ధరల పండుగ ఉత్పత్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. బహుమతు, ఇంటి అలంకరణ, దీపా, అలంకార వస్తువు, రోజువారీ వినియోగ సామగ్రి వరకు కోట్లాది ఉత్పత్తుఅందుబాటులో ఉన్నాయి. పండుగ ప్రత్యేక కప్పు, దీపా, చిన్న క్రిస్మస్ చెట్లు, చెక్క కప్పు స్టాండ్లు, వెగుప్రసరించే అలంకార దీపాల గొు, అలంకార పుష్పహారావంటి వస్తువుతక్కువ ఖర్చుతో పండుగ ఆనందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఇంటిని అలంకరించుకోవాలన్నా, స్నేహితులకు బహుమతుఇవ్వాలన్నా అందరికీ సరిపోయే ఈ ఉత్పత్తుసులభంగా లభ్యమవుతూ పండుగ వేళలను మరింత ఉల్లాసంగా మారుస్తున్నాయి. అమెజాన్ బజార్ ఈ పండుగ కాలంలో సంతోషం, వెగు, ఉత్సాహాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలనే లక్ష్యంతో వినియోగదారులకు విశేషమైన ఎంపికలను అందిస్తోంది.


## అంకురా హాస్పిటల్స్ కొత్త సీఓఓ నియామకం



అంకురా హాస్పిటల్స్, భారతదేశంలో మహిళమరియు పిల్లల ఆరోగ్య సేవలలో ముందువెళ్ళిన హాస్పిటల్ చైన్, రాహుల్ దత్తా గారిని గ్రూప్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ)గా నియమించింది. ఈ నియామకంతో ఆయన క్లినికల్ నాణ్యత మరియు ఆపరేషనల్ సామర్థ్యాన్ని సమన్వయం చేస్తూ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, స్టాండర్డైజ్డ్ ప్రాసెస్‌మరియు దాతృత్వపరమైన రోగి కేంద్రిత కేర్ ద్వారా విస్తృతమైన వృద్ధిని సాధించనున్నారు. 20 సంవత్సరాల ఆరోగ్య పరిరక్షణ అనుభవంతో, రాహుల్ దత్తా ఆసుపత్రి ఆపరేషన్లు, మార్కెటింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుమరియు ఆరోగ్య బీమా వంటి విభాగాలను సమగ్రంగా పర్యవేక్షిస్తారు. ఆయన నాయకత్వంలో కొత్త హాస్పిటల్స్ విస్తరణ, పనితీరు మెరుగుదల, డిజిటల్ సిస్టమ్స్ అవలంబన వంటి కీలక అభివృద్ధుచేపట్టబడ్డాయి. ఈ నియామకం అంకురా హాస్పిటల్స్‌ను మహిళమరియు పిల్లలకు నాణ్యమైన, ప్రపంచ-స్థాయి వైద్య అనుభవం అందించే గ్లోబల్ లీడర్‌గా నిలిపే దిశగా కీలక మైలురాయిగా స్తోంది.గ్రూప్ సీఓఓగా, శ్రీ దత్తా ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ రంగంలో అంకురాను ప్రపంచ నాయకురాలిగా నిలపడానికి వ్యక్తులను, ప్రక్రియలను మరియు మౌలిక సదుపాయాలను సమన్వయం చేస్తారు.




# ఇండియా- న్యూజిలాండ్ మధ్య ట్రేడ్ డీల్




## న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో ఫోన్‌లో సంభాషించిన భారత ప్రధాని

న్యూఢిల్లీ : భారత్-న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. ఈ క్రమంలో ఇరుదేశాల నాయకుసంయుక్తంగా భారత్- న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాల మధ్య ఎక్కువ వాణిజ్యం, పెట్టుబడు, ఆవిష్కరణ, భాగస్వామ్య అవకాశాలకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని ఇరుదేశాధినేతఅభిప్రాయపడ్డారు.తొమ్మిది నెల్లలోనే కుదిరిన ట్రేడ్ డీల్2025 మార్చిలో న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ భారత పర్యటనకు వచ్చారు. ఆ సమయంలో భారత్-న్యూజిలాండ్ మధ్య వాణిజ్య చర్చప్రారంభమయ్యాయి. అయితే 9 నెలల రికార్డు సమయంలోనే భారత్- న్యూజిలాండ్ మధ్య కుదిరింది. ఇది ఇరు దేశాల రాజకీయ సంకల్పాన్ని, వ్యూహాత్మక అవగాహనను ప్రతిబింబిస్తుందని కివీస్, భారత్ ప్రధానులక్సన్, నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. ఈ ట్రేడ్ డీల్ భారత్- న్యూజిలాండ్ మధ్య ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడు, సరికొత్త ఆవిష్కరణ, సప్లై చైన్ సిస్టమ్ సహకారానికి కొత్త ఊపునివ్వనుంది. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. వివిధ రంగాలలో రెండు దేశాల ఆవిష్కర్త, వ్యవస్థాపకు, రైతు, ఎంఎస్ఎంఈ, విద్యార్థు, యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తుంది.

**భారత్‌లో కివీస్ భారీగా పెట్టుబడు :** ఇరుదేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత రాబోయే ఐదేళ్లలో ప్రస్తుత ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని ఇరు దేశాల నాయకునిర్ణయించారు. అలాగే న్యూజిలాండ్ రాబోయే 15 ఏళ్లలో భారత్లో 20 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడుపెట్టనున్నట్లు వెల్లడించారు. క్రీడ, విద్య, ప్రజా సంబంధావంటి ద్వైపాక్షిక సహకార రంగాలలో సాధించిన పురోగతిని కూడా నాయకుస్వాగతించారు.వరల్డ్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భారత్ ఒకట్టి భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్కీలక వ్యాఖ్యచేశారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కొనియాడారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించారు.నిన్యూజిలాండ్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన తర్వాత నేను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఫోన్ కాల్ మాట్లాడాను. ఈ డీల్ ద్వారా భారత్ కు న్యూజిలాండ్ నుంచి ఎగుమతయ్యే 95 శాతం ఉత్పత్తులపై సుంకాలను ఇండియా తగ్గిస్తుంది లేదా తొలగిస్తుంది. రాబోయే రెండు దశాబ్దాలలో భారత్ కు న్యూజిలాండ్ ఎగుమతుసంవత్సరానికి 1.1 బిలియన్ డాలర్లు నుంచి 1.3 బిలియన్ డాలర్లు వరకు పెరుగుతాయి. ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెరగడం వల్ల న్యూజిలాండ్ పౌరులకు మరిన్ని ఉద్యోగ అవకాశా, మెరుగైన వేతనాలభిస్తాయి అని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ట్రేడ్ డీల్ రెండు దేశాల మధ్య బలమైన స్నేహాన్ని తెలియజేస్తుందని లక్సన్ అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్లోని 140 కోట్ల మంది వినియోగదారులకు న్యూజిలాండ్ వ్యాపార సంస్థచేరువయ్యేందుకు ఈ ఒప్పందం గొప్ప అవకాశమని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. ఇలాంటి కొత్త వాణిజ్య ఒప్పందాదేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి సహాయపడతాయని తెలిపారు. తద్వారా న్యూజిలాండ్ పౌరప్రగతి పథంలో సాగవచ్చని వెల్లడించారు.

**విద్యార్థులకు గుడ్‌న్యూస్ :** అలాగే భారతీయ విద్యార్థులకు న్యూజిలాండ్ గుడ్ న్యూస్ చెప్పింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మ్యాథమెటిక్స్ (రుజువీ) బ్యాచిలర్ గ్రాడ్యుయేట్లకు, మాస్టర్స్ గ్రాడ్యుయేట్లకు మూడేళ్ల వరకు, డాక్టరేట్ హోల్డర్లకు నాగు సంవత్సరాల వరకు పోస్ట్ స్టడీ వర్క్ వీసాలభించనున్నాయి. అదనంగా, కొత్త తాత్కాలిక ఉపాధి ప్రవేశ వీసా వచ్చింది. ఇది నైపుణ్యం కలిగిన వృత్తులలో ఉన్న 5,000 మంది భారతీయ నిపుణుఎప్పుడైనా మూడేళ్ల వరకు న్యూజిలాండ్లో ఉండడానికి వీకల్పిస్తుంది. వీటిలో ఆయుష్ ప్రాక్టీషనర్లు, యోగా బోధకు, భారతీయ చెఫ్లు, మ్యూజిక్ టీచర్స్ వంటి భారతీయ ఐకానిక్ వృత్తు, అలాగే ఐటీ, ఇంజినీరింగ్, ఆరోగ్య సంరక్షణ, విద్య, నిర్మాణం వంటి రంగాఉన్నాయి. ఇటీవల కాలంలో పదేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను చేసుకుంటూ దూసుకెళ్తోంది. కొద్ది రోజుల క్రితం ఒమన్ కు పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ, ఆ దేశంతో ట్రేడ్ డీల్ ను కుదుర్చుకున్నారు. అంతకుముందు యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, మారిషస్ వంటి దేశాలతోనూ ఒప్పందాకుదిరాయి.

# భారత్ ఎప్పటికీ హిందూ దేశమే



● రాజ్యాంగం ఆమోదం అవసరం లేదు ● పార్లమెంటు చట్టాన్ని సవరించినా,సవరించకపోయినా ఆర్ఎస్ఎస్ పట్టించుకోదు
● కుల వ్యవస్థ హిందుత్వానికి చిహ్నం కాదు ● రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్

న్యూఢిల్లీ : భారత్ సహజసిద్ధంగా హిందూ దేశమేనని, అందుకు రాజ్యాంగ సవరణ అవసరం లేదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భాగవత్ స్పష్టం చేశారు.ాఇది ఒక నిజమని, అందుకే దానికి రాజ్యాంగ ఆమోదం అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్ స్థాపనకు 100 సంవత్సరాపూర్తయిన సందర్భంగా కోల్‌కతాలో నిర్వహించిన 100 వ్యాఖ్యాన్ మాల కార్యక్రమంలో భాగవత్ ఈ వ్యాఖ్యచేశారు.

**భారత్ హిందూ దేశమే. ఇదే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం!**

భారత్ హిందూ దేశమని చెబుతూ ఆయన ఉదాహరణ ఇచ్చారు. సూర్యుడు తూర్పునే ఉదయిస్తాడు. అది ఎప్పటి నుంచో జరుగుతోంది. దానికి కూడా రాజ్యాంగ అనుమతి కావాలా? అదే విధంగా హిందుస్థాన్ ఒక హిందూ దేశం. భారత్‌ను తన మాతృభూమిగా భావించే వారు, భారతీయ సంస్కృతిని గౌరవించే వారు ఉన్నంత కాలం ఈ దేశం హిందూ దేశంగానే ఉంటుంది. భారతీయ పూర్వీకుల గౌరవాన్ని నమ్మి కాపాడే ఒక్క వ్యక్తి కూడా ఈ నేలపై ఉన్నా, భారత్ హిందూ దేశమే. ఇదే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం అని భాగవత్ పేర్కొన్నారు.

**హిందుత్వాన్ని కులవ్యవస్థతో ముడిపెట్టడం సరికాదు!**

రాజ్యాంగంలో హిందూ రాష్ట్రం అనే పదాన్ని చేర్చాలా అనే ప్రశ్నపై ఆయన స్పందిస్తూ, నిపార్లమెంట్ ఎప్పుడైనా ఆ పదాన్ని చేర్చాలని నిర్ణయిస్తే చేర్చుకోవచ్చు, లేకపోతే అవసరం లేదు. ఆ పదం మాకు అంతగా ముఖ్యం కాదు. ఎందుకంటే మేం హిందువులం, మా దేశం హిందూ దేశం. ఇదే సత్యం అని అన్నారు. అలాగే హిందుత్వాన్ని కులవ్యవస్థతో ముడిపెట్టడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. పుట్టుక ఆధారంగా ఉండే కులవ్యవస్థ హిందుత్వానికి లక్షణం కాదు అని అన్నారు.

**రాజ్యాంగంలో సెక్యులర్ అనే పదం మొదటగా!**

భారత్‌ను హిందూ దేశంగా ఆర్ఎస్ఎస్ ఎందుకు భావిస్తుందో వివరిస్తూ భాగవత్, దేశ సంస్కృతి, సంప్రదాయా, మెజారిటీ ప్రజల జీవన విధానం హిందూ ఆలోచనలతో ముడిపడి ఉన్నాయని చెప్పారు. అయితే, రాజ్యాంగంలో సెక్యులర్ అనే పదం మొదటగా లేదని, అత్యవసర పరిస్థితి సమయంలో 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వం తీసుకువచ్చిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సోషలిస్ట్‌తో పాటు సెక్యులర్ పదాలను ప్రస్తావనలో చేర్చారని ఆయన గుర్తు చేశారు.

**ఆర్ఎస్ఎస్ పనితీరు పూర్తిగా పారదర్శకం!**

ఆర్ఎస్ఎస్‌పై ఉన్న ముస్లింలకు వ్యతిరేకం అన్న ఆరోపణలను కూడా భాగవత్ ఖండించారు. మా సంస్థను కొందరు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. మేము ముస్లింలకు వ్యతిరేకం కాదని స్పష్టంగా చెబుతున్నాం. ప్రజమా కార్యాలయాలకు, శాఖలకు వచ్చి ప్రత్యక్షంగా చూసి అర్థం చేసుకోవాలి అని ఆయన పిపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ పనితీరు పూర్తిగా పారదర్శకమని, ఎవరైనా వచ్చి పరిశీలించవచ్చని అన్నారు.

**అర్థం చేసుకోవాలనుకోని వారిని ఎవరూ మార్చలేరు!**

నిమీరు వచ్చి మా కార్యకలాపాలను చూసిన తర్వాత కూడా మేం ముస్లింలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నామని అనిపిస్తే, మీ అభిప్రాయాన్ని అలాగే ఉంచుకోండి. కానీ అలాంటిది కనిపించకపోతే, మీ అభిప్రాయాన్ని మార్చుకోండి. అర్థం చేసుకోవాలనుకునే వారికి చాలా ఉంది. కానీ అర్థం చేసుకోవాలనుకోని వారిని ఎవరూ మార్చలేరు అని భాగవత్ వ్యాఖ్యానించారు.

**ఇంకా తెలుసుకోవాలనుకునే వాళ్లు మా దగ్గరకు రావాలి!**

ప్రజఆర్ఎస్ఎస్‌ను ఒక జాతీయవాద సంస్థగా గుర్తించారని ఆయన తెలిపారు. మీరు హిందువులను సంఘటితం చేస్తారు, హిందువుల రక్షణ కోసం పనిచేస్తారు, మీరు కఠిన జాతీయవాదు. కానీ ముస్లింలకు వ్యతిరేకం కాదు అని చాలామంది ఇప్పటికే అర్థం చేసుకున్నారు.

# సర్ పేరుతో ప్రజాస్వామ్యంపై దాడి



● ఈసీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శ ● రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా పనిచేయకుండా అడ్డుకోవడమే ఈసీ లక్ష్యం
● ఎస్ఐఆర్ ప్రక్రియలో గ్రాస్ ఎర్రర్స్ ఉన్నాయన్న మమత

కోల్‌కతా : బంగాల్‌లో ఎన్నికల కమిషన్ (ఈసీ) చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ప్రక్రియపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో విమర్శగుప్పించారు. సాధారణంగా రెండేళ్లు పట్టే ప్రక్రియను కేవలం రెండు నెలల్లోనే పూర్తిచేయాలని తొందర పెట్టడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా పనిచేయకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా ఈసీ ఈ విధంగా వ్యవహరిస్తోందని మమతా వ్యాఖ్యానించారు. కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో టీఎంసీ బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో మాట్లాడిన మమతా బెనర్జీ, ఎస్ఐఆర్ పేరుతో ఓ పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ ఆదేశాల ప్రకారమే ఈసీ పనిచేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియలో గ్రాస్ ఎర్రర్స్ ఉన్నాయని ఆమె అన్నారు.

1.5 కోట్ల ఓటర్ల పేర్లు తొలగించే యత్నం?

బీజేపీ లక్ష్యం పశ్చిమ బెంగాల్‌లో దాదాపు 1.5 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడమేనని మమతా సంచలన వ్యాఖ్యచేశారు. ఇది ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నమని విమర్శించారు. ఓటు హక్కును లాక్కోవడం అంటే ప్రజల స్వరం నొక్కివేయడమేని ఆమె అన్నారు. అసోంలో ఎన్నికఉన్నప్పటికీ అక్కడ ఎందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించలేదని మమతా ప్రశ్నించారు. ఎన్నికజరిగే అసోంలో ఎస్ఐఆర్ అవసరం లేదంటారా? మరి బంగాల్‌లో మాత్రమే ఎందుకు తొందర? అని ఈసీ తీరుపై ఆమె అనుమానం వ్యక్తం చేశారు.

**బయట నుంచి ప్రజలను తీసుకొస్తున్నారు!**


బీజేపీ రాష్ట్రంలోకి బయట రాష్ట్రాల నుంచి ప్రజలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని మమతా ఆరోపించారు. నిన్న బర్ద్వాన్‌లో బీహార్ రిజిస్ట్రేషన్ ఉన్న 50 మోటార్ బైకుడెలివరీ అవుతుండటం నేను చూశాను. ఎన్నికల కోసం బయటి నుంచి జనాలను ఇక్కడికి తీసుకురావాలని చూస్తున్నారు అని ఆమె అన్నారు. ఎస్ఐఆర్ విచారణల కోసం నియమించిన కేంద్ర అధికారులపై కూడా మమతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భాషపై అవగాహన లేని వారిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించడం సరికాదని, వారు రెండో దశ ధృవీకరణ ప్రక్రియ నిర్వహించడానికి అనర్హులని అన్నారు.

**బీఎల్ఏలకు మమతా సూచన :** రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా పరిశీలకులను నియమించడం కూడా ప్రజాస్వామ్య విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని టీఎంసీ బూత్ లెవల్ ఏజెంట్లకు మమతా సూచించారు. అందరు బీఎల్ఏఎమ్మెల్యే, కౌన్సిలర్లు, బ్లాక్ అధ్యక్షులతో సంప్రదింపుజరపాలని, ఏ చిన్న తప్పిదం జరిగినా వెంటనే పార్టీకి తెలియజేయాలని ఆదేశించారు మమతా బెనర్జీ.

మరోవైపు, బంగాల్‌లో ఎన్నికల సంఘం 58 లక్షల ఓట్లనుస ఇటీవల తొలగించింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికజరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ అధికారువిడుదల చేశారు. పేర్లు తొలగించిన ఓటర్లలో 24 లక్షల మంది మరణించారని, మరో 19 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని, 12 లక్షల మంది తప్పిపోయారని, 1.38 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇతర కారణాలతో మరో 57 వేల మంది పేర్లను తొలగించినట్లు తెలిపారు.

వచ్చే శాసనసభ ఎన్నికల దృష్ట్యా రాష్ట్రంలో సర్ పనులను నవంబరు 4న ప్రారంభించారు. ఈ పనులకు మొదట నెల మాత్రమే గడువు విధించగా తర్వాత వారం రోజు, మరోసారి 3 రోజుగడువును పొడిగించారు. ఈ మేరకు ఇటీవల పనుముగిశాయి. ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడంతో నేటినుంచి జనవరి 17 వరకు వీటిలో మార్పు, చేర్పు, అభ్యంతరాతెలపడానికి ఓటర్లకు అవకాశం ఇవ్వనున్నారు. తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 2026లో ప్రచురిస్తారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు మరోసారి నోటీసు



● ట్రయల్ కోర్టు తీర్పును సవాచేస్తూ పిటిషన్ దాఖచేసిన ఈడీ
●స్పందించాలంటూ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసు,మార్చి 12 నాటికి వాయిదా

న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసులో ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖచేసిన పిటిషన్‌పై స్పందించాలని కాంగ్రెస్ అగ్రనేతసోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. డిసెంబర్ 16న ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వుపై స్టే కోరుతూ జుణ దాఖచేసిన పిటిషన్‌పై జస్టిస్ రవీంద్ర దూదేజా నోటీసుజారీ చేశారు. కాగా, ఈ పిటిషన్ తదుపరి విచారణను 2026 మార్చి 12 నాటికి వాయిదా వేసింది ఢిల్లీ హైకోర్టు . జుణ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించగా, గాంధీ తరపున సీనియర్ న్యాయవాదుఅభిషేక్ సింఘ్వీ, చీమా హాజరయ్యారు. చట్టప్రకారం పరిగణనలోకి తీసుకోవడం కుదరదని ట్రయల్ కోర్టు తీర్పు అంతకుముందు నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతసోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ దాఖచేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది.మనీ లాండరింగ్ యాక్ట్ కింద ఈడీ దాఖచేసిన ఫిర్యాదును కొనసాగించలేమని కోర్టు అభిప్రా యపడింది. ప్రైవేటు వ్యక్తి చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు జరిపి ఛార్జ్‌షీట్‌ను దాఖచేసినట్లు ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే అన్నారు. చట్టప్రకారం దీనిని పరిగణనలోకి తీసుకోవడం కుదరదని స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ ఆర్థిక నేరాల విభాగం ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, అలాంటప్పుడు ఈడీ ఛార్జ్‌షీట్ ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటు చర్యే అవుతుందన్నారు.

**ఏంటీ కేసు?**

1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక నేషనల్ హెరాల్డ్‌లో అవకతవకజరిగాయంటూ 2012లో బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి పిటిషన్‌ను దాఖచేశారు. ఆ తర్వాత ఈ నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ూజీ) సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ తేల్చింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేతసోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ ఏజెఎల్ సంస్థకు చెందిన రూ.2000 వైన స్థలాలను కేవలం రూ.50 లక్షలకే దక్కించుకున్నట్లు అభియోగామోపింది. వైఐఎల్‌లో రాహుల్‌కు 38శాతం, సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమని ఈడీ ప్రధానంగా ఆరోపిస్తోంది.

**2021 నుంచి సాగుతున్న ఈడీదర్యాప్తు**

దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ 2021 నుంచి అధికారికంగా దర్యాప్తును ప్రారంభించింది. 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3, 4 కింద చార్జిషీట్ దాఖచేసింది.ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. వారితో పాటు మోతీలాల్ వోరా,స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక నేషనల్ హెరాల్డ్‌లో అవకతవకజరిగాయంటూ 2012లో బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి పిటిషన్‌ను దాఖచేశారు. ఆ తర్వాత ఈ నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ూజీ) సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ తేల్చింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేతసోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ ఏజెఎల్ సంస్థకు చెందిన రూ.2000 వైన స్థలాలను కేవలం.

# నరేగా విధ్వంసం - గ్రామీణ భారతానికి విపత్తు

● హక్కుల రక్షణ కోసం ఐక్యం అవసరం
● మోడీ సర్కార్‌పై సోనియా గాంధీ విమర్శ



న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని(ఎంజీఎన్ఆర్ఈజీఏ) బలహీనపరుస్తూ మోదీ సర్కార్ తీసుకున్న చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పథకం విధ్వంసం అనేది సమష్టి నైతిక వైఫల్యమే అన్నారు. నరేగా విధ్వంసం అనేది గ్రామీణ భారతంలో ఉన్న కోట్లాది మంది ప్రజలకు విపత్తుగా పరిణమిస్తుందన్నారు. అందరూ ఐక్యంగా నిలిచి ప్రతి ఒక్కరినీ రక్షించే హక్కులను కాపాడాలని పిపునిచ్చారు.ాది బుల్డోజర్ డిమొలిషన్ ఆఫ్ ఎంజీఎన్ఆర్ఈజీఏ్ణ పేరుతో ఓ ఆంగ్ల పత్రికకు రాసిన వ్యాసంలో ఈ మేరకు వ్యాఖ్యచేశారు.ఎంజీఎన్ఆర్ఈజీఏ కేవలం సంక్షేమ పథకం కాదు. గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి భద్రత, గౌరవాన్ని కల్పించిన హక్కుల ఆధారిత చట్టం. ఎంజీఎన్ఆర్ఈజీఏ అనేది మహాత్మా గాంధీకి ప్రజల సంక్షేమపై ఉన్న విజన్‌ను ఆచరణలో పెట్టింది. ఇది రాజ్యాంగబద్ధమైన పని హక్కును అమచేసింది. ఈ పథకం నాశనం కావడం మన సమష్టి నైతిక వైఫల్యం. దీని ప్రభావం రానున్న సంవత్సరాల్లో కోట్లాది కార్మిక కుటుంబాలపై ఆర్థికంగా ప్రభావం పడుతుంద్ణి అని సోనియా గాంధీ పేర్కొన్నారు.

హక్కుల రక్షణ కోసం ఐక్యం అవసర్ణం : దేశంలో అనేక హక్కుక్రమంగా బలహీనమవుతున్నాయని సోనియా గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ విద్యా విధానం-2020 ద్వారా దాదాపు లక్ష ప్రాథమిక పాఠశాలమూతపడ్డాయని తెలిపారు. దీనివల్ల విద్య హక్కు తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని కూడా ప్రభుత్వం నీరుగార్చిందని విమర్శించారు. 2022 అటవీ సంరక్షణ నిబంధనలతో గ్రామ సభ పాత్రను తొలగించారని అన్నారు. అటవీ భూముల మళ్లింపులో ప్రజల మాటకు విలేకుండా చేశారని ఆరోపించారు. భూమి సేకరణ, పునరావాస చట్టాన్ని తీవ్రంగా బలహీనపరిచారని, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాల ద్వారా కనీస మద్దతు ధర హక్కును రైతుల నుంచి దూరం చేయాలన్న ప్రయత్నం జరిగిందని ఆమె గుర్తుచేశారు. ఇక వారి తదుపరి లక్ష్యంగా జాతీయ ఆహార భద్రత చట్టం ఉండొచ్చు అని పేర్కొన్నారు. ఇక తర్వాత జాతీయ ఆహార భద్రత చట్టం కూడా లక్ష్యంగా మారే ప్రమాదం ఉందని సోనియా గాంధీ హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల హక్కులను కాపాడేందుకు ఐక్యత అత్యవసరమని సోనియా గాంధీ పిపునిచ్చారు. మనందరినీ కాపాడే హక్కులను రక్షించేందుకు ఇప్పుడే ఏకం కావాలని పేర్కొన్నారు.ఎంజీఎన్ఆర్ఈజీఏను మోదీ ప్రభుత్వం బుల్డోజర్‌తో తొక్కేసిందని ఇటీవల సోనియా గాంధీ తీవ్ర ఆరోపణచేశారు. ఈ చట్టాన్ని రద్దు చేసి తీసుకొచ్చిన కొత్త బ్లిను ఆమె బ్లాక్ లాగా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన లక్షలాది కార్యకర్తఈ చట్టాన్ని ధిక్కరిస్తారని స్పష్టం చేస్తూ ఓ వీడియోను విడుదల చేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను బలహీనపరచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కోట్లాది రైతు, కూలీ, భూమిలేని పేదల ప్రయోజనాలపై దాడి చేసిందని అన్నారు. చట్టంగా వీబీ జీ రాం జీ బ్లి ఇక ఆదివారమే ఉపాధి హామీ పథకం స్థానంలో మోదీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీ-జీ రాం జీ బ్లి చట్టంగా మారింది. పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొందిన ఈ బ్లికు ఆదివారం రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. దీనిద్వారా ప్రతి ఏటా గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు 125 పని దినాలకు హామీ లభిస్తుంది. వ్యవసాయ పనులకు కూలీల కొరత ఎదురుకాకుండా చూడటానికి విత్తనా, నూర్పిళ్లు ఎక్కువగా ఉండే 60 రోజులపాటు ఈ పథకాన్ని నిలిపేస్తారు. దీనికింద చేపట్టే పనుల ప్రణాళిక, పర్యవేక్షణ అంతా గ్రామ పంచాయతీల ద్వారానే జరుగుతుంది. ఇందులో ప్రధానంగా నాగు రకాల పనులకే వీకల్పిస్తారు.

# బంగ్లాదేశ్‌లో అలర్లు- మరో విద్యార్థి నేతపై కాల్పులు

● తలలోకి దూసుకెళ్లిన తూటా
● పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం



ఇంక్విలాబ్ మోంచో యువనేత షరీఫ్ ఉస్మాన్‌హాదీ హత్యతో బంగ్లాదేశ్ భగ్గుమంటున్న వేళ మరో విద్యార్థి నాయకుడిపై హత్యాయత్నం జరిగింది. బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ నేత మోతాలెబ్ సికదార్‌పై సోమవారం గుర్తుతెలియని వ్యక్తుక్పాజరిపారు.సోమవారం ఉదయం 11:45 గంటల ప్రాంతంలో ఖులానా పట్టణంలోని సికదార్ ఇంటి వద్దే ఈ ఘటన జరిగింది. గుర్తు తెలియని వ్యక్తుక్పాజరపడంతో సికదార్ తల్లోకి తూటా దూసుకెళ్లింది. దీంతో ఎడమవైపు తీవ్రంగా గాయమైంది. దీంతో అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై పోలీసుదర్యాప్తు చేస్తున్నట్లు పోలీసుతెలిపారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలకు సిద్ధమవుతోన్న వేళ నేషనల్ సిటిజన్ పార్టీ నేతపై క్పాల జరగడం గమనార్హం హాదీపై క్పా గత సంవత్సరం షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వాన్ని కూలదోసిన విద్యార్థుల ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన హాదీపై ఈ నెల 12న ముసుగు ధరించిన ఓ వ్యక్తి క్పాజరిపారు. ఎన్నిక ప్రచారంలో పాల్గన్న హాదీపై గుర్తు తెలియని వ్యక్తుక్పాజరిపారు. తీవ్రంగా గాయపడిన హైదిని మెరుగైన చికిత్స కోసం సింగపూర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందతూ డిసెంబర్ 18న ప్రాణాకోల్పోయాడు. హాదీ మరణవార్తతో ఢాకాలో పెద్ద ఎత్తున నిరసవ్లెవెత్తాయి. హాదీ మద్దతుదారు, విద్యార్థుపెద్దఎత్తున ఆందోళనచేపట్టారు. భారత్, అవామీలీగ్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాచేశారు.ఈ ఘటనపై పెద్దఎత్తున విమర్శవ్లెవెత్తుతుండటంపై యూనస్ ప్రభుత్వం స్పందించింది. ఈ హత్య కేసులో ఇప్పటివరకు ఏడుగురిని అరెస్టు చేసినట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వెల్లడించారు. ఈ ఘటనపై మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా ఆందోళనను వ్యక్తం చేశారు. దేశంలో మైనారిటీల భద్రతను కాపాడడంలో తాత్కాలిక ప్రభుత్వం విఫలమయ్యిందని అన్నారు. ఈ ఘటనతో మరింత స్పష్టం అయ్యిందని పేర్కొన్నారు. యూనస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే భారత్‌కు పమీడియా కార్యాలయా, అవామీలీగ్ ఆఫీసులకు నిప్పు పెట్టారు. దీంతో పరిస్థితుఉద్రిక్తంగా మారాయి. మాజీ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ నివాసంపై కూడా ఆందోళనకారుదాడి చేశారు.ఇదిలా ఉండగా, హాదీ హత్యకు వ్యతిరేకంగా ఆందోళనకొనసాగుతోన్న వేళ తాత్కాలిక ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. హాదీపై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఫైసల్ కరీం మసూద్‌పై క్అవుట్ నోటీసుజారీ చేసింది. అతడిపై ప్రయాణ నిషేధాన్ని విధిస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లోనే ఉన్న మసూద్ అరెస్టు నుంచి తప్పించుకోవడానికి తరచూ స్థానాలను మారుస్తున్నాడని భద్రతా సంస్థతెలిపాయి. అతడి కదలికలను తెలుకోవడానికి బహుళ దర్యాప్తు బృందాలను మోహరించినట్లు పేర్కొన్నాయి.హాదీ మృతి రోజు రాత్రి నిరసచేస్తున్న సమయంలోనే హిందూ వ్యక్తి దీపూ చంద్ర దాస్ దారుణ హత్యకు గురయ్యారు. మైమెన్‌సింగ్ నగరంలో చంద్రదాస్ అనే వ్యక్తిని ఒకగుంపు అతణ్ని తీవ్రంగా కొట్టి చెట్టుకు వేలాడదీసి ఉరి తీశారు. అనంతరం రహదారి పక్కన పడేశారు. ఆ తర్వాత మళ్లీ ఇంకొందరు ఆ మృతదేహానికి నిప్పు అంటించారు. ఈ ఘటనపై పెద్దఎత్తున విమర్శవ్లెవెత్తుతుండటంపై యూనస్ ప్రభుత్వం స్పందించింది. ఈ హత్య కేసులో ఇప్పటివరకు ఏడుగురిని అరెస్టు చేసినట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వెల్లడించారు. ఈ ఘటనపై మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా ఆందోళనను వ్యక్తం చేశారు. దేశంలో మైనారిటీల భద్రతను కాపాడడంలో తాత్కాలిక ప్రభుత్వం విఫలమయ్యిందని అన్నారు. ఈ ఘటనతో మరింత స్పష్టం అయ్యిందని పేర్కొన్నారు. యూనస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే భారత్‌కు వ్యతిరేకంగా చర్యతీసుకుంటోందని అన్నారు. కానీ పైకి మాత్రం భారత్‌తో స్నేహం కోరుకుంటున్నట్లు మాటచెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఎన్ని తాత్కాలిక ప్రభుత్వావచ్చినా భారత్‌బంగ్లా మధ్య ఉన్న బంధాన్ని బలహీనపరచలేవని అన్నారు.

# విద్యకు పెద్దపీట



● అంటే..ఫీజు బకాయి నిలిపివేయడమేనా..? ● కాంట్రాక్టర్ల బిల్లు చెల్లిస్తున్న ప్రభుత్వానికి బడుగుల భవిష్యత్తు కనిపించదా? ● 15లక్షల మంది పేద విద్యార్థుల ఫీజు బకాయి రూ.10వేల కోట్లు చెల్లించలేరా? ● చదువుపూర్తయినా..సర్టిఫికెట్లు ఇవ్వని కాలేజీ యాజమాన్యాలు ● ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉద్యోగాలు కోల్పోతున్న పేద విద్యార్థులు ● విదేశాలకు వెళ్లాలనునే విద్యార్థులకూ తప్పని కష్టాలు ● ఫీజుల బకాయిలు విడుదల చేయాలని విద్యార్థుల భారీ ప్రదర్శనలో బీసీ నేత ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి) రాష్ట్రంలో చదువుకు పెద్ద పీట అంటే ఫీజు బకాయినిలిపివేయడమేనా అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షు, రాజ్యసభ సభ్యుఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యా రంగంలో సంస్కరణతీసుకువస్తున్నామని దేశ రాజధానిలో కూడా చెప్పడం అభినందనీయమే అయినా..ఆచరణలో ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు లక్షల కోట్ల బ్లిచెల్లిస్తున్న ప్రభుత్వానికి పేద విద్యార్థుల ఫీజు బకాయిరూ.10వేల కోట్లు చెల్లించలేరా అని ప్రశ్నించారు. సోమవారం వివిధ కాలేజీ కోర్సుచదువు చున్న 15 లక్షల మంది విద్యార్థుల రూ.10వేల కోట్ల ఫీజుల బకాయివెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు వేలాదిమంది బీసీ విద్యార్థుబర్కత్ పుర నుంచి నారాయణగూడ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్ నాయకత్వం వహించారు. బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహ అధ్యక్షుడు నీలా వెంకటేష్, శివ కుమార్ యాదవ్, నరేష్ గౌడ్, జిల్లపల్లి అంజి, రామకోటి బీసీ యువజన సంఘం విద్యార్థి సంఘం అధ్యక్షురామ్మూర్తి, మోడీ రాందేవ్, నిఖిల్ పాల్గన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ద్దేశించి ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రత్యేక ప్రాథమిక ఇస్తుందని ప్రకటించారు ఇంకొకవైపు విద్యార్థుచదువుకోకుండా అనేక ఆటంకాసృష్టించాలని విమర్శించారు. ఈ ఫీజుల బకాయిచెల్లించకపోవడంతో విద్యార్థుఅష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజుకట్టాలని కాలేజీ. విద్యార్థులపై యాజమాన్యాఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన ఫీజులేక సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగావచ్చినవారికి అప్పుచేసి ఫీజుకట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. కొందరు సర్టిఫికెట్లు తీసుకోలేక ఉద్యోగాకోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాపొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగావచ్చిన వారికి కూడా ఫీజురాక సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాకోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు. ఇక కాలేజీ యాజమాన్యాకష్టాకూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతానెలల తరబడి ఇవ్వక ఇబ్బందుపడుతున్నారు లెక్చరర్లు, జీతారాక కుటుంబాపోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. అనేక కాలేజిఅప్పుల పాలై ం వందలాది కాలేజిమూసివేశారు. ఫీజుల బకాయిచెల్లిందాలని రాష్ట్రంలోని 8వేల కాలేజీలలో 15 లక్షల మంది విద్యార్థుకష్టాపడతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ పేద వర్గాఉన్నత చదువు కొని అభివృద్ధి చెందుతుంటే ప్రభుత్వంలో అగ్రకులాఓర్వలేక పోతున్నారు. ప్రతి దశలో ముఖ్యమంత్రుమారినప్పుడల్లా ఈ స్కీము అమకు ఆటంకాసృష్టిస్తున్నారని విమర్శించారు. బడ్జెటు లేకపోతే మూసి సుందరికరణ కు లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటించారు. ఫోర్త్ సిటీ కోసం లక్షల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటనజారీ చేశారు. వీటికి బడ్జెటులో ఎలా వస్తాయి. గత రెండు సంవత్సరాల కాలంలో 2 లక్షల 50వేల కోట్లు అప్పుతెచ్చారు. అలాగే ప్రభుత్వానికి పన్నుఇతర ఆదాయ రూపంలో 5 లక్షల కోట్లు వచ్చాయి. ఇంత బడ్జెట్ ఇచ్చిన 6వేల కోట్లు ఇవ్వడానికి మన పాలకులకు మనసు ఒప్పడం లేదు. కాంట్రాక్టర్లకు ఒక్కొక్కరికి 6వేల కోట్ల నుంచి 7వేల కోట్ల వరకు కమిషన్లు తీసుకుని బడ్జెటు ఇచ్చారు. ఫీజుచెల్లించడానికి డబ్బులేవనడం విద్యాను నిర్లక్ష్యం చేయడమే కాదాయని విమర్శించారు. బిసిబలహీనవర్గాచదువు కోరదానే కుట్ర దాగి ఉంది. బీసీపేదవర్గాచదువు కుంటున్నారని అభివృద్ధి చెందరాదనే అసూయ ద్వేషం ఉంది. ఓర్వలేని తనమనే దుర్బుద్ధి దాగి ఉంది. ఫీజుబడ్జెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని హెచ్చరించారు.

లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకం కు ఒక 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీ.లకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు కేటాయిస్తే వీటిని ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ప్రదర్శన లో స్నేహ, మంజుల, మమత, మాధవి, అంజలి, అద్విత, సుమలత తదితరుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ ఖరారు

● 71,387 మంది ఉద్యోగులకు ప్రయోజనం
● విద్యుత్ సంస్థలపై ప్రతి నెలా 9.39 కోట్ల అదనపు భారం
● ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ ఖరారు చేస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారు రూపొందించిన ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మ్లు ఆమోదం తెలిపారు. బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న ధరల సూచి ఆధారంగా ప్రతి సంవత్సరం జనవరి, జులై నెలలో డియర్ నెస్ అలవెన్స్ (డీఏ)/డియర్ నెస్ రిలీఫ్ (డీఆర్) ను సమీక్షిస్తూ విడుదల చేస్తారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 1-7-2025 నుంచి అమలయ్యేలా ఉద్యోగు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు డిఎ/డిఆర్ ను 17.651 శాతంగా ఖరారు చేశారు. తాజా ఉత్తర్వులతో విద్యుత్ సంస్థల పరిధిలోనికి 71,387 వేల మంది ఉద్యోగు, ఆర్టిజెన్లు, పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. పెంచిన డీఏ ప్రకారం టీజీ ట్రాన్స్ కోలో 3,036 మంది ఉద్యోగులకు, 3,769 మంది ఆర్టిజన్లకు, 2,446 మంది పెన్షనర్లకు మొత్తంగా 9,251 మందికి లబ్ది చేకూరనుంది. జెన్ కో విషయానికి వస్తే 6,913 మంది ఉద్యోగులకు 3,583 మంది ఆర్టిజన్లకు, 3,579 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. ఎస్పీడీసీఎల్ లో 11,957 మంది ఉద్యోగులకు 8,552 మంది ఆర్టిజన్లకు, 8,244 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. ఎన్పీడీసీఎల్ పరిధిలో 9,728 మంది ఉద్యోగులకు 3,465 మంది ఆర్టిజన్లకు, 6,115 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. మొత్తంగా ఉద్యోగు, ఆర్టిజన్లు, పెన్షనర్లు కలిపి 71,387 మందికి లబ్ది చేకూరనుంది.

## కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో సీఎం రేవంత్‌కు తెలుసు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: బీఆర్ఎస్పై మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యచేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజఎప్పుడో బీఆర్ఎస్ను ఫుట్బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్తో ఫుట్బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూత, తప్పుడు మాట, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు. అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజబీఆర్ఎస్కు 10 సంవత్సరాఅవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజఅధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్ను కూడా దించుతారని అన్నారు.

## తెలంగాణా లైఫ్ సైన్సెస్ కొత్త డైరెక్టర్ సిఇఓగా సర్వేశ్ సింగ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణా నూతన ఆవిష్కరణల్లో మరింత వేగంగా దూసుకెళ్తోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. తెలంగాణా బయోసైన్సెస్ డైరెక్టర్, సిఇఓగా బాధ్యతలు స్వీకరించిన సర్వేశ్ సింగ్ సోమవారం నాడు సచివాలయంలో తనను కలిసిన సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో తనకున్న 22 సంవత్సరాల అపార అనుభవాన్ని రాష్ట్రంలో మంచి ఎకో సిస్టంను నెలకొల్పేందుకు వినియోగించాలని సూచించారు. ప్రపంచానికి సరఫరా అవుతున్న వ్యాక్సిన్లలో మూడో వంతు రాష్ట్రం నుంచే ఎగుమతి అవుతున్న విషయాన్ని శ్రీధర్ బాబు గుర్తు చేసారు. ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా హైదరాబాద్ ఎదిగిందని తెలిపారు. ఫార్మా ఎగుమతుల్లో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నామని తెలిపారు. జినోమ్ వ్యాలీని మరింత విస్తరించి, మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ద్వారాలు తెరుస్తున్నామని చెప్పారు.



# ఖబడ్దార్ కేసీఆర్

● మీడియా ముందుకు వస్తే టీడీపీని విమర్శించుడేనా? ● జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓడించినా బుద్ధి రాలేదా? ● తెగులుదేశం పార్టీలో రాజకీయాల్లో చేరి తెలంగాణ పేరుతో ఊగుతున్నావు ● రెచ్చగొట్టే మాటమాట్లాడితే టీడీపీ నేతలురంగంలోకి దిగుతారు ● టీటీడీపీ ఉపాధ్యక్షురాలు సూర్యదేవర లత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెగుదేశం పార్టీలో రాజకీయాచేసి అధికారం పోగానే ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతూ ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు పై విమర్శచేయడం ఎంతవరకు సమంజసం అని టిటిడిపి ఉపాధ్యక్షురాసూర్యదేవ. లత విమర్శించారు. వస్తున్నాను వస్తున్నాను అంటూ మీడియా ముందుకు వచ్చిన కెసిఆర్ రాగానే కృష్ణా జిల్లాలను దొంగిలించుకో పోయామని విమర్శిస్తూ తెలంగాణ వాదులను రెచ్చగొడుతున్నారని అన్నారు. అధికారం పోయిన తర్వాత రెండు సంవత్సరామౌనంగా ఉన్న కేసీఆర్ నేను లేస్తే మనిషిని కాదంటూ రెచ్చగొట్టే ఉపన్యాసాచేస్తూ, ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నారని ఇది మానుకోవాలని అన్నారు. ఇటీవల జరిగిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో ఎన్నికజరిగితే మీ పార్టీ ఓడిపోవడంతో నైనా బుద్ధి రాలేదని ప్రశ్నించారు. తెలంగాణలో చాలా ప్రాంతాల్లో తెగుదేశం పార్టీ మద్దతుతో భారతీయ జనతా పార్టీ సర్పంచుగెలిందారని గుర్తు చేశారు. నీతివాట కోసం బహిరంగ సభపెడతానని, అందులో నేను పాల్గంటానని మీడియా సమావేశంలో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టడం కేసీఆర్ కి దక్కిందన్నారు. భవిష్యత్తులో జరగబోయే జిహెచ్ఎంసి కానీ ఇతర స్థానిక సంస్థల్లో సైతం తెగుదేశం పార్టీ ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న బిజెపికి పూర్తి మద్దతు ఇస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అధికారం పోయినప్పటికీ ఇంకా రెచ్చగొట్టే మాటలతో తెలంగాణ వాదులను రెచ్చగొడుతున్న కెసిఆర్ కు రాబోయే ఎన్నికల్లోనైనా ప్రజతగిన బుద్ధి చెబుతారని సూర్యదేవర లత తెలిపారు.

## జీహెచ్‌ఎంసి వార్డుల పునర్విభజన సమీక్షించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధిబీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల అధికారుపెంచిన వార్డులను పునర్ సమీక్షించి ఎవరికి అన్యాయం చేయకుండా చర్యతీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ డివిజన్ల తాజా పునర్విభజనలో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలో అస్తవ్యస్తంగా చేపట్టిన డివిజన్ విభజనపై అధికారులతో పున్ణసమీక్ష చేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ ను జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకుఉమ్మారెడ్డి ప్రేమకుమార్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎంపీ ఈటెల రాజేందర్ నివాసంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకుఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డివిజన్ల తాజా పునర్విభజన ప్రక్రియలో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అస్తవ్యస్తంగా విభజించడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందుఎదురవుతున్నాయని ఆయన ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేకంగా ప్రజల అభిప్రాయాపరిగణనలోకి తీసుకోకుండా, భౌగోళిక సౌలభ్యాలను విస్మరించి డివిజన్లను విభజించడం వల్ల పరిపాలనా సమస్య, అభివృద్ధి పనుల్లో జాప్యం, ప్రజల మధ్య ఐక్యతకు భంగం కలిగే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో అధికారులతో కలిసి డివిజన్ల పునర్విభజనపై సమగ్రంగా పున్ణపరిశీలన జరిపించాలని ఎంపీ ఈటెల రాజేందర్‌ను కోరారు.అదేవిధంగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుందిన కేపిహెచ్‌బీ కాలనీని మూడు ముక్కగా విభజించడం వల్ల కాలనీ అస్తిత్వానికే ముప్పు ఏర్పడుతోందని, దీనికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులకు ప్రజాప్రతినిధుఅండగా నిలవాలని కోరారు. ప్రజల ఐక్యత దెబ్బతీయకుండా, ఒకే డివిజన్‌గా కేపిహెచ్‌బీ కాలనీని కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రజాస్వామ్యబద్ధంగా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి న్యాయం జరిగేలా చర్యచేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎంపీ ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందిస్తూ జిహెచ్ఎంసిలో వార్డుల పునర్విభజన చేపట్టాలని డిమాండ్ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుకొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్ తదితరుపాల్గన్నారు.

## తెలంగాణలో చరిత్ర సృష్టించిన తొలి ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్

### ఇండియాలో రెండో అధికారిక రాష్ట్ర స్థాయి ప్రొ బాస్కెట్‌బాల్ లీగ్‌గా టీపీబీఎల్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం భారతీయ క్రీడా చరిత్రలో తన పేరును స్వర్ణాక్షరాలతో లిఖించుకుంది. రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రొ బాస్కెట్‌బాల్ లీగ్ (టీపీబీఎల్ ) ప్రారంభంతో ఇది తెలంగాణకు చెందిన తొలి ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్‌గా, అలాగే భారతదేశంలో రెండో అధికారిక రాష్ట్ర స్థాయి ప్రొ బాస్కెట్‌బాల్ లీగ్‌గా గుర్తింపు పొందింది. టీపీబీఎల్ సీజన్ ం 1 ప్రస్తుతం హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని ప్రతిష్టాత్మక కె.వి.బి.ఆర్. ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 24 వరకు జరుగుతోంది. ఉత్కంఠభరితమైన మ్యాచ్, తీవ్రమైన పోటీ, ఛాంపియన్‌షిప్ ఆశయాలతో ఈ లీగ్ ప్రేక్షకుమరియు ఆటగాళ్లకు ఉత్కంఠభరిత అనుభవాన్ని అందిస్తోంది. హైదరాబాద్ నగరం ఈ రోజుల్లో ఎలైట్ బాస్కెట్‌బాల్ ఆటకు కేంద్రబిందువుగా మారింది. తెలంగాణలో సుమారు 10 వేల మంది క్రియాశీల బాస్కెట్‌బాల్ ఆటగాళ్లు ఉన్నారని అంచనా. ఈ లీగ్ పూర్తిగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆటగాళ్లకే ప్రత్యేకం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతిభను ఇది వెగులోకి తెస్తోంది. మొత్తం 72 మంది ఆటగాళ్లు, అలాగే కోచ్, టెక్నికల్ అధికారు, వైద్య సిబ్బంది, ఈవెంట్ సిబ్బంది కలిపి దాదాపు 200 మంది సహాయక నిపుణుఈ లీగ్‌లో పాల్గంటున్నారు. ఇది రాష్ట్రంలో బాస్కెట్‌బాల్‌కు ఉన్న విస్తృతి మరియు లోతును ప్రతిబింబిస్తోంది. ప్రతి జట్టులో 12 మంది ఆటగాళ్లు ఉండగా, వీరిని పోటాత్మక ప్లేయర్ ఆక్షన్ ద్వారా ఎంపిక చేశారు. హైదరాబాద్ హాక్స్ జట్టుకు చెందిన ఆకాశ్ అత్యధిక ధరకు కొనుగోచేయబడిన ఆటగాడిగా నిలిచారు. ఆయనను రూ.2.5 లక్షల రికార్డు ధరకు దక్కించుకున్నారు. ఈ లీగ్‌లో పాల్గంటున్న ఆటగాళ్ల వయస్సు 15 నుంచి 36 సంవత్సరాల మధ్య ఉండగా, వీరిలో విద్యార్థుమరియు ఉద్యోగుకూడా ఉన్నారు. ఇది లీగ్ యొక్క సమగ్రతను మరియు అభివృద్ధి లక్ష్యాన్ని చాటుతోంది. ఈ లీగ్‌ను సంవత్సరానికి రెండు సార్లు నిర్వహించనున్నారు. లీగ్ ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా రూ.100 కోట్లకు పైగా వ్యాపార లావాదేవీజరగనున్నట్లు అంచనా. విజేత జట్టుకు రూ.20 లక్షల ప్రైజ్ మనీ, అలాగే ఎంవీపీ అవార్డు కింద ఆర్ 15 మోటార్‌సైకిల్ అందజేయనున్నారు. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మ్యాచ్‌జరుగుతున్నాయి. లీగ్‌లో పాల్గంటున్న వారిలో మేడ్చల్ మావెరిక్స్ జట్టుకు చెందిన శ్రీనివాస్ రెడ్డి అత్యంత పొడవైన ఆటగాడిగా నిలిచారు. ప్రారంభ మ్యాచ్‌ల నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. ఉత్సాహభరిత వాతావరణం, గట్టిగా హర్షధ్వానా, స్నేహితులతో కలిసి మ్యాచ్‌లను వీక్షించే ఆనందం టీపీబీఎల్ సీజన్ 1ను మరపురాని అనుభవంగా మార్చింది. ప్రతి మ్యాచ్‌ను లైవ్ ప్రసారం చేస్తున్నారు. ఇప్పటివరకు 20,000 మందికి పైగా ప్రేక్షకుప్రత్యక్షంగా మ్యాచ్‌లను వీక్షించారు. టీపీబీఎల్ ప్రారంభానికి ముందే నవంబర్ నెలలో ఫ్రాంచైజీ ఆక్షన్ నిర్వహించబడింది. మొత్తం ఆరు ఫ్రాంచైజీరూ.1.27 కోట్ల వికు అమ్ముడయ్యాయి, ఇది రాష్ట్రంలో ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్‌పై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని స్పష్టంగా చూపిస్తోంది. రంగారెడ్డి రైజర్స్ జట్టుకు చెందిన తేజేంద్ర మరియు రాజు భాయ్





ఇప్పటివరకు లీగ్‌లో అత్యధిక స్కోర్లు చేసిన ఆటగాళ్లుగా నిలిచారు. తెలంగాణ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, నిక్రికెట్ లాగా విస్తృత స్థాయి క్రీడ కాకపోయినా, తెలంగాణలో బాస్కెట్‌బాల్ అత్యంత వేగంగా ఎదుగుతున్న క్రమబద్ధమైన క్రీడలలో ఒకటి అన్నారు. ఎ. ప్రుధ్వీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నితెలంగాణలో బాస్కెట్‌బాల్ స్థిరమైన మరియు అర్థవంతమైన వృద్ధిని సాధిస్తోంది. 30కి పైగా అకాడమీ, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ మరియు అంతర్జాతీయ పాఠశాలలలో బలమైన కార్యక్రమాఉన్నాయి. మౌలిక వసతుపరిమితంగానే ఉన్నప్పటికీ, అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోంది అన్నారు. తన లక్ష్యం స్థానిక ఆటగాళ్లను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమేనని, జాతీయ ఆటగాడిగా ఇది క్రీడకు తాను ఇస్తున్న తిరుగు ప్రయాణమని తెలిపారు.



# తెలంగాణను వణికిస్తున్న చలి

● పలుచోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రత! ● సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 5 డిగ్రీల ఉష్ణోగ్రత ● 17 జిల్లాల్లో 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రత ● ఏడు జిల్లాలకు భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ ● హైదరాబాద్‌తో సహా పలుప్రాంతాల్లో దట్టంగా కమ్ముకున్న పొగమంచు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధ్ధి తెలంగాణ రాష్ట్రాన్ని చలిగావణికిస్తున్నాయి. సోమవారం పప్రాంతాల్లో ఉష్ణోగ్రతసింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజతీవ్ర ఇబ్బందుఎదుర్కొంటున్నారు. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం రెడ్డిపల్లెలో 6.9 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రత10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో 7, ఆదిలాబాద్ జిల్లా అర్లిలో 8.3, వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్‌లో 8.7, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 9.5, కామారెడ్డిలో 9.7 డిగ్రీల చొప్పున కనిష్ఠ ఉష్ణోగ్రతనమోదయ్యాయి. హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతగణనీయంగా పడిపోయాయి. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, ఆదిలాబాద్‌తో పాటు పజిల్లాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఏడు జిల్లాలకు కోల్డ్ వేవ్ హెచ్చరికజారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో డిసెంబర్ 26 వరకు కనిష్ఠ ఉష్ణోగ్రత5 నుంచి 10 డిగ్రీల మధ్య ఉండే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు హైదరాబాద్, హనుమకొండ, కరీంనగర్, వరంగల్‌తో సహా 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక్కడ ఉష్ణోగ్రత11 నుంచి 15 డిగ్రీల మధ్య ఉండొచ్చని అంచనా వేసింది. రానున్న 24 గంటల్లో హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం వేళ పొగమంచు కురిసే అవకాశం ఉందని, గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతవరుసగా 28, 13 డిగ్రీగా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ బులెటిన్‌లో పేర్కొంది.

## కో-లివింగ్ హాస్టల్లో డ్రగ్స్ దందా

● కో-లివ్ గార్నెట్ పీజీలో రాజేంద్రనగర్ ఎస్‌వోటి పోలీసుల దాడులు
● డ్రగ్ సరఫరా చేస్తున్న డ్రగ్ పెడ్లర్లు, ముగ్గురు వినియోగదారుల అరెస్ట్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధ్ధి భాగ్యనగరంలోని ఐటీ హబ్గా పేరుగాంచిన మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం పరిసరాల్లోని కో-లివింగ్ హాస్టల్స్ ఇప్పుడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. ముఖ్యంగా రాయదుర్గం అంజయ్యనగర్లోని—కో-లివ్ గార్నెట్ పీజీ హాస్టల్ణ్ వేదికగా జరుగుతున్న డ్రగ్స్ దందాను పోలీసుబట్టబయచేశారు. రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసు, రాయదుర్గం పోలీసుసంయుక్తంగా నిర్వహించిన ఈ భారీ ఆపరేషన్లో కో-లివింగ్ హాస్టళ్ల ముసుగులో సాగుతున్న చీకటి వ్యాపారం బయటపడింది. హాస్టల్పై ఆకస్మిక దాడి చేసిన పోలీసు బృందం, అక్కడ డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు పెడ్లర్లతో పాటు వాటిని వినియోగిస్తున్న ముగ్గురు కన్స్యూమర్లను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ దాడుల్లో నిందితుల నుండి పోలీసుఅత్యంత ఖరీదైన 12 గ్రాముల ఎండీఎంఎ డ్రగ్స్ , 7 గ్రాముల ఓజి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ పెడ్లర్లుగా వ్యవహరిస్తున్న కంభం వంశీ దిలీప్, బాల ప్రకాష్లను పోలీసుఅరెస్ట్ చేయగా, డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ మణికంఠ ముచ్చు, రోహిత్ గౌడ్, తరుణ్లకు పరీక్షనిర్వహించగా డ్రగ్ పాజిటివ్ అని తేలింది. దీనితో వీరి ఐదుగురిపై ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద కఠినమైన కేసునమోదు చేశారు.

రాయదుర్గం, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో కో-లివింగ్ హాస్టల్స్ సంఖ్య విపరీతంగా పెరిగిపోవడం, అక్కడ సరైన నిఘా లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని డ్రగ్ మాఫియా పాగా వేస్తోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదే—కో-లివ్ గార్నెట్ణ్ హాస్టల్లో గతంలో కూడా డ్రగ్స్ పట్టుబడటం గమనార్హం. మరోవైపు, ఈ డ్రగ్స్ దందాపై ఆరా తీసేందుకు, వార్తలను కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా సిబ్బందిపై హాస్టల్ యజమానుబరితెగించి దౌర్జన్యానికి దిగారు. హాస్టల్ వద్ద దృశ్యాచిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులను అడ్డుకోవడమే కాకుండా, వారిపై భౌతిక దాడికి ప్రయత్నించి తీవ్రంగా బెదిరించారు. కో-లివింగ్ హాస్టళ్ల యజమానుఇంతటి అక్రమాలకు పాల్పడుతూ, ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేస్తుండటం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనతో ఐటీ కారిడార్లోని హాస్టళ్లపై పోలీసుల నిఘా మరింత కఠినతరం చేయాలని, అరాచకాలకు పాల్పడుతున్న యజమానులపై కఠిన చర్యతీసుకోవాలని నగర వాసుడిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా నరెడ్కో తెలంగాణ 30వ వార్షికోత్సవం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నరెడ్‌కో) , తెలంగాణ సభ్యులు తమ 30 సంవత్సరాల వార్షికోత్సవాన్ని నిర్వహించకునేందుకు సిద్ధమయ్యారు. 1995 లో స్థాపించిన నరెడ్కో రాష్ట్ర శాఖ దాని ప్రత్యక్ష వాటాదారుల భాగస్వామ్యం ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో కీలక పాత్ర పోషించింది. ప్రభుత్వం, పరిశ్రమ, కొనుగోలుదారుల మధ్య అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడం ద్వారా, నరెడ్కో తెలంగాణ పారదర్శక, విధాన-అనుగుణ్య, వృద్ధి-ఆధారిత రియల్ ఎస్టేట్ వాతా వరణాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ప్రధాన వార్షిక ప్రాపర్టీ షోలు, ఇతర పరిశ్రమ వేదికల ద్వారా, అసోసియేషన్ అర్థవంతమైన సంభాషణను ప్రారంభించింది. మౌలిక సదుపాయాల అభివృద్ధితో ముడిపడిన విధాన సంస్కరణలకు మద్దతు ఇచ్చింది. నగర రియల్ ఎస్టేట్ వృద్ధికి గణనీయంగా దోహద పడింది. విశ్వసనీయ డెవలపర్లు, ధృవీకరించబడిన ప్రాజెక్ట్‌లకు ప్రాప్యతను అందిస్తూ, పారదర్శకత, నైతిక పద్ధతులు, నియంత్రణ అవగాహనను ప్రోత్సహించడం ద్వారా ఇది గృహ కొను గోలుదారుల ప్రయోజనాలను కాపాడుతుంది - ఫ్లాట్‌లు, విల్లాలు, ప్లాట్‌లు లేదా ఇళ్లను కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలుదారులు తగిన సమాచారంతో, నమ్మకంగా నిర్ణయాలు తీసుకునేలా సాధికారికతను అందిస్తుంది. నరెడ్కో తెలంగాణ అధ్యక్షులు విజయ సాయి మేకా మాట్లాడుతూ, హైదరాబాద్‌లో అసోసియేషన్ ప్రయా ణాన్ని గుర్తుచేసుకున్నారు. "మేం పరిశ్రమలోకి ప్రవేశించి 30 ఏళ్లు అయింది. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవల ప్మెంట్ కౌన్సిల్ సభ్యులుగా, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధికి గణనీయంగా దోహదపడగలిగాం. 2010ల ప్రారంభం నుండి కూడా విధానాల కోసం కృషి, వివిధ కార్యక్రమాల ద్వారా, సభ్యులు విజయవంతంగా సమాజంతో అనుసంధానం అవగలిగాం. ప్రైవేట్, ప్రభుత్వ రంగాల మధ్య సహకారాన్ని ప్రోత్సహించగలిగాం. ప్రీమియం నివాస ప్రాంతాలు మొదలుకొని వాణిజ్య కార్యాలయాల వరకు, నగరం మన ఊహకు అందని రీతి లో అభివృద్ధి చెందింది. ఈ ప్రయాణంలో నరెడ్కో తెలంగాణ కీలక పాత్ర పోషించింది. వివిధ వాటా దారుల మ ధ్య సంభాషణలను సులభతరం చేయడం ద్వారా, మేము విధాన నిర్ణేతలు, కొనుగోలుదారులు, డెవలపర్లు మొదలైన వారి మధ్య వాస్తవిక అంచనాలను ఏర్పరచగలిగాం. తద్వారా నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం సజావుగా సాగేలా చూసుకున్నాం. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ముందుకు కొనసాగుతాం" అని అ న్నారు. నరెడ్కో తెలంగాణ ప్రధాన కార్యదర్శి కె. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ "ఈ అసోసియేషన్‌లో భాగంగా నా ప్రయాణం ఎంతో విశేషంగా సాగింది. 1995లో అసోసియేషన్ మొదటిసారిగా స్థాపించబడినప్పుడు, సైబర్ టవర్స్ ప్రారం భోత్సవానికి ముందు 2000వ దశకం ప్రారంభంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ ఆర్థిక మాంద్యంలో ఉండింది. గత కొన్నేళ్లుగా, ఈ రంగంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురయ్యాయి, కానీ అన్ని అనిశ్చితుల మధ్య కూడా, ఈ రోజు నరెడ్కో తెలంగాణలో భాగంగా మీ అందరి ముందు నిలబడగలిగినందుకు నేను



గర్విస్తున్నాను. హైదరా బాద్ యొక్క అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ రంగానికి సేవ చేస్తూనే ఉంటాను" అని అన్నారు. నేడు, నరెడ్కోలో తెలంగాణలోని ప్రముఖ బిల్డర్లు, డెవలపర్లతో సహా 300 మందికి పైగా సభ్యులు ఉన్నారు ఇది నరెడ్కో ఒక పటిష్టమైన స్వీయ-నియంత్రణ సంస్థగా పరిణామం చెందింది అనడానికి నిదర్శనం. హైదరాబాద్ నివాస, వాణిజ్య ఆస్తులకు ఒక ప్రీమియం కేంద్రంగా ఎదుగుతున్న సందర్భంలో నరెడ్కో తెలం గాణ రాష్ట్రానికి తన సేవలను అందిస్తూనే ఉంటుంది. దీనితో కలసి పని చేసే వారు కూడా ఈ మహానగరంతో పాటు అభివృద్ధి చెందేలా చూస్తుంది రాబోయే మరో 30 ఏళ్లు కూడా ఈ ప్రస్థానం కొనసాగాలని ఆశిస్తోంది.





## పాలనలో

# సీఎం రేవంత్ మార్క్..

## 24 నెలల్లో 240 కీలక నిర్ణయాలు..

**: తెలంగాణ పల్లె ప్రజలు అందించిన ఆశీర్వాదం.. తమ ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాలపై.. తెలంగాణ హక్కులకు సంబంధించి అసెంబ్లీలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు సీఎం. ఇందిరా మహిళాశక్తి పథకం కింద.. రాష్ట్రంలో వెయ్యి విజయ డెయిరీ పార్లర్ల ఏర్పాటుకు ప్రభుత్వం చేయూతనివ్వనుంది. రైతుల యూరియా కష్టాలు తీర్చేలా.. సర్కార్ కొత్త యాప్ని అందుబాటులోకి తీసుకురానుంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

### మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత

రాష్ట్రంలో వెయ్యి విజయ డెయిరీ పార్లర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాడి ఉత్పత్తుల విక్రయాల పెంపుతో పాటు మహిళా సంఘాలకు ఆర్థిక చేయూతనందించేందుకు మండలానికి ఒకటి, మున్సిపాలిటీల్లో రెండు చొప్పున అందుబాటులోకి తేవాలని పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య, సెర్ప్ని సర్కారు ఆదేశించింది. పాడి రైతుల నుంచి సేకరించే పాలతో వివిధ ఉత్పత్తులను తయారు చేస్తున్న విజయ డెయిరీ.. సేల్స్ డబుల్ చేసే సన్నాహాల్లో ఉంది. ఇందులో భాగంగా కొత్త డెయిరీ పార్లర్లను ఏర్పాటు చేస్తోంది. హైదరాబాద్లో నిరుద్యోగుల ద్వారా వంద కొత్త డెయిరీ పార్లర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనిని పరిశీలించిన ప్రభుత్వం.. ఇందిరా మహిళాశక్తి పథకం కింద డెయిరీ పార్లర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే 14 రకాల వ్యాపారాలకు చేయూతనిస్తున్న ప్రభుత్వం.. తాజాగా విజయ డెయిరీ పార్లర్లలోనూ అవకాశం కల్పించాలని భావించింది.

### పేద విద్యార్థులకు ఇంగ్లీష్లో శిక్షణ

మెడిసిన్ చదివే విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో చదివిన పేద వర్గాల పిల్లలకు ఇప్పుడు భారీగా ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తున్నారు. వారు.. ఇంగ్లీష్ భాషతో ఇబ్బంది పడుతున్నారు. పాఠాలు అర్థం కాకపోవడంతో ఒత్తిడికి లోనవుతున్నారు. ఆత్మన్యూనత భావంతో చదువును మధ్యలోనే ఆపేయడం, టాలెంట్ ఉన్నా.. భాషాపరమైన ఇబ్బందులతో మెడికల్ టెర్మినాలజీని అర్థం చేసుకోకపోవడం, ఒత్తిడితో పరీక్షల్లో ఫెయిల్ అవడం లాంటివి జరుగుతున్నాయి. ఈ ఇబ్బందుల నుంచి విద్యార్థుల్ని బయటపడేసేందుకు.. వారికి స్పోకెన్ ఇంగ్లీష్లో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎంబీబీఎస్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పిల్లలకు ఇంగ్లీష్ క్లాసులు చెప్పించాలని, ఇందుకు అవసరమైన టీచర్లను నియమించాలని నిర్ణయించారు.

### ప్రజలందరికీ కృతజ్ఞతలు

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అందించిన ఆశీర్వాదం.. ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రజా ఆశీర్వాదంతో.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో, లోటుపాట్లు లేకుండా నిర్వహించినందుకు.. ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరపున సీఎం అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు.. ముఖ్యమంత్రి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో 12 వేల 702 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగ్గా.. తమకు 7 వేల 527 పంచాయతీల్లో ప్రజలు అందించిన ఆశీర్వాదం మరింత బాధ్యత పెంచిందన్నారు. అదేవిధంగా.. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. అన్ని పార్టీల అభిప్రాయం మేరకు.. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని తెలిపారు.

తమ ప్రభుత్వం క్రమపద్ధతిలో.. అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని సీఎం వివరించారు. ఆదాయాన్ని పెంచుకుంటూ.. దుబారాను తగ్గిస్తూ.. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగకుండా.. ప్రజలకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ తాపత్రయమన్నారు.

### ఆర్బీఐ గవర్నర్తో భేటీ



ఈ వారం.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా.. సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలను.. ముఖ్యమంత్రి ఆర్బీఐ గవర్నర్కి వివరించారు. విద్యుత్ రంగంలో చేపట్టిన సంస్కరణలు, మూడో డిస్కం ఏర్పాటు వంటి అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగం పెంచే దిశగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను.. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రశంసించారు. మరిన్ని సంస్కరణలు, ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా.. తెలంగాణలో బ్యానింగ్ ఆఫ్ అన్రెగ్యులేటెడ్ డిపాజిట్ స్కీమ్స్ యాక్ట్.. బడ్స్ని నోటిఫై చేయాలని సీఎంని కోరారు సంజయ్ మల్హోత్రా. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్ఫేస్ విషయంలో.. ఆర్బీఐ తీసుకుంటున్న చొరవతో పాటు, ప్రభుత్వ, ప్రైవేటు డిపాజిట్ల క్లెయిమ్ క్యాంపెయినింగ్ అంశాలను సైతం ముఖ్యమంత్రికి వివరించారు.

### యూరియాకు యాప్

యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిల్చునే కష్టాలకు ముగింపు పలకాలని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం.. రైతులు ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకునేలా ప్రత్యేక మొబైల్ యాప్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ విధానంతో యూరియా పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు రైతులకు సమయం, శ్రమ ఆదా కానున్నాయని ప్రభుత్వం చెబుతోంది. రైతులకు యూరియాను ఒకేసారి కాకుండా.. విడతల వారీగా సరఫరా చేయనున్నారు. 5 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రెండు విడతల్లో.. 5 నుంచి 20 ఎకరాల భూమి ఉన్న రైతన్నలకు 3 విడతల్లో, 20 ఎకరాలకు మించిన భూమి ఉన్న రైతులకు.. నాలుగు విడతల్లో యూరియా బుక్ చేసుకొని తీసుకెళ్లాల్సి ఉంటుంది. యాప్లో రైతు పట్టాదార్పాస్బుక్ నెంబరు నమోదు చేయగానే.. లింక్ అయిన ఫోన్ నెంబర్కు ఓటీపీ వస్తుంది. దానిని నమోదు చేయగానే.. రైతుకు చెందిన భూమి విస్తీర్ణం, సాగు చేసిన పంటకు అవసరమైన యూరియా పరిమాణంలో.. బుకింగ్ ఆధారంగా రిటైలర్లు, సహకార సంఘాల ద్వారా యూరియా కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుంది. బుకింగ్ చేసుకున్న యూరియా కేవలం 48 గంటలు మాత్రమే ఉంటుంది. గడువులోగా యూరియా తీసుకోకపోతే.. తిరిగి స్టాక్లోకి వెళ్తుంది. రైతులకు అవసరమైన యూరియాని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సరికొత్త విధానాన్ని అమలు చేస్తోంది. యాప్ద్వారా యూరియా పంపిణీ వల్ల ఎరువులు పక్కదారి పట్టకుండా, పంట పండించే అన్నదాతలకు మాత్రమే అందుతాయని చెబుతున్నారు.

### ప్రగతి నివేదిక విడుదల..

రెండేళ్ల పాలనపై.. రేవంత్ రెడ్డి సర్కార్.. ప్రగతి నివేదికను విడుదల చేసింది. 24 నెలల ప్రజా పాలనలో.. వివిధ రంగాల్లో తీసుకున్న 240 కీలక నిర్ణయాలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతులు, పరిపాలన సంస్కరణలే లక్ష్యంగా.. అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది రేవంత్ ప్రభుత్వం. ఇక.. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ని తీర్చేందుకు మూడో డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది సర్కార్. ఢిల్లీ టూర్లో భాగంగా.. కేంద్రమంత్రులను కలిసి.. రాష్ట్రానికి అవసరమైన ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. త్వరలోనే.. పింఛన్ల మొత్తాన్ని పెంచే ఆలోచనతో ఉంది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.

### మూడో డిస్కం

రేవంత్ రెడ్డి సర్కార్ ఈ వారం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచడానికి, పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి.. మూడో డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న రెండు డిస్కంలపై భారాన్ని తగ్గించి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే దీని లక్ష్యం. ఈ కొత్త డిస్కం.. రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థని మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యుత్ రంగాన్ని సంస్కరించడంలో సాయపడుతుందని చెబుతున్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న %ట+ౡూణజూ, ౧+చీూణజూ% డిస్కంల పరిధి చాలా ఎక్కువగా ఉంది. విద్యుత్ డిమాండ్ కూడా భారీగా పెరగడంతో.. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తో పాటు.. వ్యవసాయం, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలకు ఉచిత విద్యుత్ సరఫరా లాంటి పథకాలను ప్రవేశపెట్టింది. వీటి వల్ల.. ప్రస్తుతం ఉన్న డిస్కంలపై ఆర్థిక భారం పెరిగింది. దీనిని తగ్గించడంతో పాటు.. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం కోసం.. మూడో డిస్కం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొత్త డిస్కం ఏర్పాటుతో.. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక సమస్యలు తగ్గడమే కాక.. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అవకాశం లభిస్తుందని అంటున్నారు.

### 240 కీలక నిర్ణయాలు

రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న క్రమంలో.. తమ పనితీరుపై రేవంత్ రెడ్డి సర్కార్.. ఈ వారం ప్రగతి నివేదికను విడుదల చేసింది. ప్రజా పాలనలో భాగంగా 24 నెలల్లో.. వివిధ రంగాలకు సంబంధించి మొత్తం 240 కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు అధికారికంగా ప్రకటించింది. వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతులు, పరిపాలన సంస్కరణలే లక్ష్యంగా ఈ నిర్ణయాలు ఉన్నాయి. ప్రధానంగా రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, రైతు భరోసాలాంటి అంశాలున్నాయి. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఉచిత బస్సు, 500కే గ్యాస్, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై సన్నబియ్యం పంపిణీలాంటి నిర్ణయాలను పొందుపరిచారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా తీసుకున్న నిర్ణయాలకు జాబితాలో ప్రాధాన్యతనిచ్చారు. 61,379 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్, గ్రూప్స్, డీఎస్సీ నిర్వహణ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు లాంటి అంశాలను ప్రస్తావించారు. పాలనాపరంగా కుల గణన సర్వే, ధరణి స్థానంలో కొత్త రెవెన్యూ చట్టం, బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ లాంటి విధానపరమైన నిర్ణయాల గురించి కూడా ప్రభుత్వం ప్రగతి నివేదికలో ప్రస్తావించింది. హైదరాబాద్ను ఫ్యూచర్ సిటీగా మార్చే దిశగా తీసుకున్న నిర్ణయాలను కూడా నివేదికలో చేర్చారు. మూసీ పునరుజ్జీవం, మెట్రో విస్తరణ, హైడ్రా ఏర్పాటు, ట్రిపుల్ఆర్, దావోస్ ఒప్పందాలు, పెట్టుబడుల ఆకర్షణ లాంటివన్నీ.. 240 నిర్ణయాల్లో భాగమని ప్రభుత్వం తెలిపింది. రెండేళ్లుగా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూనే.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని ప్రభుత్వం తెలిపింది.

### రోడ్లకు మహర్దశ

తెలంగాణలో రోడ్ల అభివృద్ధికి భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది రేవంత్ సర్కార్. కొత్తగా రేడియల్, రింగ్ రోడ్లతో పాటు, హైస్పీడ్ కారిడార్లు రానున్నాయి. ప్రమాదాలు తగ్గించి, ప్రయాణాన్ని సురక్షితంగా మార్చేందుకు ఈ చర్యలు చేపట్టింది. ఈ మేరకు రోడ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. ఇందులో భాగంగా లక్షా 15 వేల కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం జరగనుంది. 2030, 2035, 2047 వరకు దశలవారీగా ఈ పనులు జరగనున్నాయి. కొత్త రోడ్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరించేందుకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. రాబోయే 20 ఏళ్లలో.. కేంద్రం సహకారంతో రాష్ట్రంలోని 21 స్టేట్ హైవేలను.. నేషనల్ హైవేలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా కేంద్రాల్లో ఉన్న రెండు వరుసల రహదారులను నాలుగు, ఆరు లేన్లుగా మార్చాలని నిర్ణయించారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు, మండలం నుంచి మండల కేంద్రాలకు తప్పనిసరిగా 2 లేన్ల రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోబోతున్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచే ఫార్మా కేంద్రాలు, సెజ్లు, స్మార్ట్ సిటీలు, టూరిజం స్పాట్లు, ఇండస్ట్రియల్ కారిడార్ల నుంచి హైదరాబాద్, పోర్టులు, ఎయిర్పోర్టులకు.. 4 లేన్ల రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోబోతున్నారు. ఎన్హెచ్ఏఐ సహకారంతో.. తెలంగాణ నుంచి పొరుగు రాష్ట్రాల రాజధానులకు వెళ్లేలా.. హైస్పీడ్ రోడ్ కారిడార్లను ప్రభుత్వం ప్రతిపాదించింది.

### త్వరలో పింఛన్ల పెంపు

తెలంగాణ ప్రభుత్వం.. సామాజిక భద్రత పింఛన్ల మొత్తాన్ని పెంచే ఆలోచనతో ఉంది. ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రకటించిన ఈ హామీని.. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేసేందుకు కసరత్తు మొదలుపెట్టింది. పింఛన్లు ఎంత మేర పెంచాలన్న విషయంపై.. ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోంది. ప్రస్తుతం అందుతున్న మొత్తానికి 500 పెంచాలా, 1000 వరకు పెంచాలా? అన్న అంశంపై లోతైన చర్చ సాగుతోంది. ఎన్నికల హామీలో భాగంగా.. సాధారణ పింఛన్లు 4 వేలకు, దివ్యాంగుల పింఛన్ 6 వేలకు పెంచాల్సి ఉంది. ఒకేసారి పూర్తి స్థాయిలో పెంపు సాధ్యం కాకపోతే.. దశలవారీగా అమలు చేయాలన్న ఆలోచన పరిశీలనలో ఉంది. ఇక.. బోగస్ పింఛన్లను అడ్డుకునేందుకు ఆధార్ సీడింగ్, బయోమెట్రిక్ విధానాలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇలా ఆదా అయ్యే నిధులను పెరిగిన పింఛన్లకు వాడొచ్చనే అంచనాలున్నాయి. కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన క్రమంలో.. కొత్తగా అర్హత పొందినవారి నుంచి పింఛన్ దరఖాస్తులు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పెన్షన్లు ఎప్పటి నుంచి పెరగనున్నాయనే దానిపై.. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలున్నాయి.



## విద్యార్థులకు గుడ్న్యూస్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతోంది. రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో అడ్మిషన్ల విధానంలో మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 194 మోడల్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో ఆరు నుంచి ఇంటర్ వరకు విద్యాబోధన అందుబాటులో ఉంది. గురుకులాల్లో ఐదో తరగతి నుంచే క్లాసులు ప్రారంభం అవుతున్నాయి. దాంతో.. అదే విధానాన్ని మోడల్ స్కూళ్లలోనూ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రపోజల్స్ని విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి పంపించారు. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే.. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి మోడల్ స్కూళ్లలో ఐదు, ఆరు తరగతుల్లో అడ్మిషన్ల కోసం ఒకేసారి ప్రవేశ పరీక్ష పెట్టేందుకు అధికారులు ప్లాన్ చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి రావడం లేట్ అయితే మాత్రం.. ఎప్పటిలాగే ఆరో తరగతి అడ్మిషన్ల కోసమే నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఇందుకు అనుగుణంగా జనవరిలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## తెలంగాణకు సహకరించండిఆ




తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి ఈ వారం ఢిల్లీలో పర్యటించారు. కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్తో భేటీ అయి కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్ని.. నిర్మలా సీతారామన్కు అందజేశారు. రాష్ట్రంలో విద్యారంగం సమగ్రాభివృద్ధికి 30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును.. ఎఫ్ఆర్బీఎం పరిధి నుంచి తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ప్రాధాన్యాన్ని, లక్షలాది మంది విద్యార్థులకు చేకూరే ప్రయోజనాన్ని కేంద్రమంత్రి నిర్మలకు వివరించారు. విద్యారంగం అభివృద్ధిపై సీఎం రేవంత్ చూపుతున్న చొరవను ఆమె ప్రశంసించారు. రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రాజెక్ట్ డీపీఆర్ని కేంద్రానికి పంపాలని, దానిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి తెలిపారు. ఇక.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కలిశారు. హైదరాబాద్కు ఐఐఎం మంజూరు చేయాలని కోరారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్లో.. ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతని.. కేంద్రమంత్రికి వివరించారు. ఐఐఎం ఏర్పాటుకు 200 ఎకరాల భూమిని హెచ్సీయూ క్యాంపస్లో గుర్తించామని తెలిపారు. వెంటనే క్లాసులు ప్రారంభించేందుకు.. ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అదేవిధంగా.. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా మరో 9 కేంద్రీయ, 16 జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్కు.. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# విజయ్ హజారే సందడి




మరో రెండు రోజుల్లో భారత క్రికెట్ అభిమానులకు ఈ ఏడాది చివరి కిక్ అందనుంది. దేశవాలీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ 2025–26 డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో దాదాపుగా అందరూ టీమిండియా స్టార్లు పాల్గొంటున్నారు. ఏడాది చివర్లో భారత క్రికెట్ అభిమానులను అలరించేందుకు వీరంతా సిద్ధంగా ఉన్నారు. టెస్ట్, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి కూడా ఈ టోర్నీలో పాల్గొంటున్నారు. రోహిత్ ముంబై జట్టులో, కోహ్లి ఢిల్లీ జట్టులో చోటు దక్కించుకున్నారు. వీరే కాక ప్రస్తుత టీమిండియా కెప్టెన్లు శుభ్మన్ గిల్ (పంజాబ్), సూర్యకుమార్ యాదవ్ (ముంబై) కూడా వారివారి జట్లకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ముంబై జట్టుకు రోహిత్తో పాటు శార్దూల్ ఠాకూర్ (కెప్టెన్), సర్ఫరాజ్ ఖాన్ లాంటి టీమిండియా స్టార్లు ప్రాతినిథ్యం వహించనుండగా.. ఢిల్లీ జట్టులో కోహ్లితో పాటు రిషబ్ పంత్ (కెప్టెన్), హర్షిత్ రాణా, ఇషాంత్ శర్మ, నవ్దీప్ సైనీ లాంటి టీమిండియా ప్లేయర్లు, ప్రియాంశ్ ఆర్య లాంటి ఐపీఎల్ స్టార్లు ఉన్నారు.

ఇషాన్ కిషన్, శుభ్మన్ గిల్, అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్, నితీశ్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్ లాంటి టీమిండియా యువ కెరటాలు వారివారి జట్లకు ప్రాతినిథ్యం వహించనున్నారు. వీరిలో ఇషాన్ కిషన్ జార?ండ్కు, రుతురాజ్ గైక్వాడ్ మహారాష్ట్రకు, నితీశ్ కుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ జట్టుకు సారథులుగా వ్యవహరించనున్నారు. శుభ్మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్షదీప్ సింగ్ పంజాబ్ జట్టుకు ఆడనున్నారు.

వీరే కాక సంజూ శాంసన్ (కేరళ), మహ్మద్ షమీ (బెంగాల్), కేఎల్ రాహుల్ (కర్ణాటక), తిలక్ వర్మ (హైదరాబాద్) లాంటి టీమిండియా స్టార్లు కూడా విజయ్ హజారే ట్రోఫీకి అందుబాటులో ఉండనున్నారు. అయితే జాతీయ విధుల దృష్ట్యా వీరు కొన్ని మ్యాచ్లకు మాత్రమే అందుబాటులో ఉండే అవకాశం ఉంది.

జనవరి 11 నుంచి టీమిండియా న్యూజిలాండ్తో పరిమిత ఓవర్ల సిరీస్లు ఆడనున్న నేపథ్యంలో ఈ సిరీస్లకు ఎంపికైన ఆటగాళ్లు మినహా మిగతా ఆటగాళ్లంతా తమతమ దేశవాలీ జట్లకు అందుబాటులో ఉంటారు.

టీమిండియాలోని ప్రతి ఒక్క క్రికెటర్ విజయ్ హజారే ట్రోఫీకి అందుబాటులో ఉండాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆదేశించిన విషయం తెలిసిందే. కుదిరితే అన్ని మ్యాచ్లు.. లేకపోతే కనీసం రెండు మ్యాచ్లైనా ఆడాలని అల్టిమేటం జారీ చేసింది. ఒకవేళ ఎవరైనా ఆటగాడు గాయంతో బాధపడుతూ ఆడలేని స్థితిలో ఉంటే.. వారు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి అన్ఫిట్ అన్న సర్టిఫికెట్ పొందితేనే మినహాయింపు ఇస్తామని పేర్కొంది.

# లీగల్ ఎడ్జ్ హైదరాబాద్ ఘనవిజయం

## క్లాట్ 2026లో తెలంగాణ స్టేట్ టాపర్ సహా 17 మందికి పైగా విద్యార్థుల సత్తా




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ స్టేట్ టాపర్తో పాటు 20 మందికి పైగా విద్యార్థునేషనల్ లా యూనివర్సిటీ(ఎన్ఎల్యూ ఎస్ )లలో అద్భుతమైన ర్యాంకు, సీట్లు సాధించడంతో క్లాట్ 2026 ఫలితాల్లో లీగల్ ఎడ్జ్ హైదరాబాద్ అసాధారణ ప్రతిభను కనబరిచారు. హైదరాబాద్ సెంటర్ నుండి చాలా మంది విద్యార్థుగొప్ప ఫలితాసాధించారు. వీరిలో అస్మిత జోషి ఆల్ ఇండియా 16వ ర్యాంకుతో తెలంగాణ స్టేట్ టాపర్గా నిలిచింది. ఈమె ఇక్కడ రెండేళ్ల పాటు శిక్షణ తీసుకుంది. వీరితో పాటు మిహికా అగర్వాల్ (ఏఐఆర్ 61), శివాంగ్ (ఏఐఆర్ 71) కూడా మంచి ర్యాంకుసాధించారు. వీరితో పాటు మరెంతో మంది విద్యార్థుటాప్ ర్యాంకుసాధించి ఈ సెంటర్ విజయానికి తోడ్పడ్డారు. ఈ ఫలితాలను పురస్కరించుకుని, లీగల్ ఎడ్జ్ మాదాపూర్ సెంటర్లో ఘనంగా వేడుకనిర్వహించారు. విద్యార్థు, తల్లిదండ్రు, అధ్యాపకుఈ విజయోత్సవంలో పాల్గన్నారు. తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడంతో విద్యార్థుఎంతో ఉత్సాహంగా, గర్వంగా కనిపించారు. ఈ సందర్భంగా సెంటర్ డైరెక్టర్ సాక్షి తోమర్ మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థుల సాధించిన విజయాల పట్ల గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, హైదరాబాద్ సెంటర్ ఏప్రిల్ 2025లో ప్రారంభమైందని, క్లాట్ 2026 అనేది తమ మొదటి ఆఫ్–లైన్ బ్యాచ్ అని తెలిపారు. ఈ సంవత్సరం పరీక్షా సరళి కొంత క్లిష్టంగా ఉన్నప్పటికీ, ముఖ్యంగా అనలిటికల్ రీజనింగ్పై ఎక్కువ దృష్టి సారించినప్పటికీ, లీగల్ ఎడ్జ్ విద్యార్థుఅసాధారణ ప్రతిభను కనబరిచారని ఆమె అన్నారు. ఎలాంటి కష్టతరమైన పరిస్థితులనైనా ఎదుర్కొనేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని ఆమె పేర్కొన్నారు. ఈ విజయం లీగల్ ఎడ్జ్ పకడ్బందీ పాఠ్యప్రణాళిక అధ్యాపకుల నిరంతర కృషి వల్లే సాధ్యమైందని ఆమె స్పష్టం చేశారు. హైదరాబాద్లోనే కాకుండా, క్లాట్ 2026లో దేశవ్యాప్తంగా లీగల్ ఎడ్జ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. దేశం మొత్తమ్మీద అత్యధిక సంఖ్యలో క్లాస్రూమ్ సెలక్షన్లను నమోదు చేసిన సంస్థగా నిలిచింది. ఇందులో ఆల్ ఇండియా 1, 2, 3, 7, 8, 9, 10వ ర్యాంకుఉండటం విశేషం. మొత్తం మీద టాప్ 50 ఆల్ ఇండియా ర్యాంకుల్లో 31 మంది లీగల్ ఎడ్జ్ విద్యార్థునిలవగా, 9 మంది స్టేట్ టాపర్లుగా మరియు 12 మంది సిటీ టాపర్లుగా నిలిచారు. దీని ద్వారా క్లాట్ కోచింగ్లో దేశవ్యాప్తంగా లీగల్ ఎడ్జ్ తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. ఫలితావెడిన నేపథ్యంలో, విద్యార్థుఇప్పుడు అత్యంత కీలకమైన ప్రిఫరెన్స్ ఫిల్లింగ్, కౌన్సెలింగ్ దశలోకి ప్రవేశించారు. విద్యార్థుతమ ర్యాంకులకు తగ్గట్లుగా ఉత్తమ నేషనల్ లా యూనివర్సిటీలలో ప్రవేశం పొందేలా, సరైన కాలేజీలను ఎంచుకోవడంలో మరియు కౌన్సెలింగ్ ప్రక్రియలోని ప్రతి దశలోనూ లీగల్ ఎడ్జ్ వారికి పూర్తిస్థాయిలో మార్గదర్శకత్వం అందిస్తోంది.

# సీడబ్ల్యూజీకి సంగీతంతో స్వాగతం

2030 కామన్వెల్త్ క్రీడలకు (సీడబ్ల్యూజీ) ఆతిథ్యం ఇవ్వడానికి భారతదేశం సిద్ధమవుతున్న తరుణంలో, మలబార్ నుండి వచ్చిన ఒక సంగీత నివాళి ఈ ఉత్సాహాన్ని మరింత పెంచుతోంది.కోజికోడ్కు చెందిన, మలబార్ క్రిస్టియన్ కళాశాల చరిత్ర విభాగానికి మాజీ అధిపతి అయిన ప్రొఫెసర్ వసిష్ట్ ఒక హిందీ పాటను స్వరపరిచారు. అహ్మదాబాద్లో జరగనున్న ఈ మెగా క్రీడా కార్యక్రమానికి ఈ పాట ద్వారా స్వాగతం పలకాలని ఆయన కోరుకుంటున్నారు.ఈ పాటను ఆయన మాజీ విద్యార్థి సాయి గిరిధర్ పాడారు. రెండవసారి భారతదేశానికి తిరిగి వస్తున్న కామన్వెల్త్ క్రీడలకు కేరళ ప్రజల నుండి ఇది ఒక ప్రేమపూర్వక నివాళిగా పరిగణించబడుతోంది."ఈ పాట కామన్వెల్త్ క్రీడలను ప్రపంచానికి భారతదేశం ఇచ్చే బహుమతిగా వర్ణిస్తూ ప్రారంభమవుతుంది. ఇది యువత ఉత్సవం, ఇక్కడ వివిధ దేశాల యువత చేతులు కలుపుతారు. సరిహద్దులు, సంస్కృతులకు అతీతంగా, ఇది ప్రేమ మరియు స్నేహాల కలయిక. భారతీయులుగా మనమందరం ఈ యువజన ఉత్సవాన్ని ఆనందంగా స్వాగతించి, శాంతియుత కామన్వెల్త్ క్రీడలకు స్వాగతం పలకవచ్చు," అని తన హిందీ పాటలోని సారాంశాన్ని వివరిస్తూ ప్రొఫెసర్ వసిష్ట్ అన్నారు.భారతదేశం 2010లో ఢిల్లీలో కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చింది. 2010 సీడబ్ల్యూజీ అధికారిక గీతం 'జియో ఉఠో బఢో జీతో' (జీవించండి, లేవండి, ముందుకు సాగండి, గెలవండి) అనే నినాదాన్ని ప్రతిబింబిస్తూ రూపొందించబడింది. ఈ పాటను మెహబూబ్ రచించగా, ప్రపంచ ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు ఏ.ఆర్. రెహమాన్ స్వరపరిచారు.2023 సీడబ్ల్యూజీకి అహ్మదాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. క్రీడా ప్రపంచం నలుమూలల నుండి 72 జట్లకు చెందిన అథ్లెట్లు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పోటీపడతారు.ఈ కార్యక్రమం 1930లో కెనడాలోని హామిల్టన్లో 11 దేశాల అథ్లెట్ల భాగస్వామ్యంతో జరిగింది. సంవత్సరాలు గడిచేకొద్దీ దీని పేరు మారుతూ వచ్చింది – 1930–1950: బ్రిటిష్ ఎంపైర్ గేమ్స్, 1954–1966: బ్రిటిష్ ఎంపైర్ అండ్ కామన్వెల్త్ గేమ్స్, 1970–1974: బ్రిటిష్ కామన్వెల్త్ గేమ్స్ మరియు 1978 నుండి: కామన్వెల్త్ గేమ్స్. రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా, ఇది 1942 మరియు 1946లో జరగలేదు.ఈ క్రీడలలో కామన్వెల్త్ దేశాలు మరియు వాటి భూభాగాల సభ్యులు పాల్గొంటారు. ప్రస్తుతం, సీడబ్ల్యూజీలో 72 జట్లు పాల్గొంటున్నాయి. ముఖ్యంగా, యునైటెడ్ కింగ్డమ్ ఒకే జట్టుగా పోటీపడదుబీ దానికి బదులుగా, అది ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్ మరియు ఉత్తర ఐర్లాండ్ అనే నాలుగు వేర్వేరు జట్లను పంపుతుంది. ప్రారంభం నుండి ప్రతి ఎడిషన్లో పాల్గొన్న దేశాలు ఆస్ట్రేలియా, కెనడా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, స్కాట్లాండ్ మరియు వేల్స్ మాత్రమే. ఇప్పటివరకు, తొమ్మిది దేశాలలోని



20 నగరాలు ఈ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చాయి. 2026 కామన్వెల్త్ క్రీడలు స్కాట్లాండ్లోని గ్లాస్గోలో, ఆ తర్వాత 2030 కామన్వెల్త్ క్రీడలు అహ్మదాబాద్లో జరగనున్నాయి. కామన్వెల్త్ క్రీడలకు అత్యధిక సార్లు ఆతిథ్యం ఇచ్చిన రికార్డు ఆస్ట్రేలియా పేరిట ఉంది.

# బెక్హామ్ కుటుంబ బేధం



డేవిడ్ బెక్హామ్.. ఈ పేరకు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఇంగ్లండ్ ఫుట్బాల్ దిగ్గజాల్లో ఒకడైన ఈ మాజీ సారథికి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మాంచెస్టర్ యునైటెడ్, రియల్ మాడ్రిడ్, పారిస్ సెయింట్– జెర్మేన్.. ఇలాంటి ప్రతిష్టాత్మక జట్టకు ప్రాతినిథ్యం వహించిన డేవిడ్.. మూడు ప్రపంచకప్ టోర్నీల్లోనూ భాగమయ్యాడు.

పాతికేళ్ల కాపురం : ఇక వ్యక్తిగత జీవితంలోనూ డేవిడ్ బెక్హామ్ సక్సెస్ఫుల్ ఫ్యామిలీమేన్గా కొనసాగుతున్నాడు. మాజీ పాప్ స్టార్ విక్టోరియా ఆడమ్స్తో ప్రేమలో పడ్డ డేవిడ్ బెక్హామ్.. 1999లో ఆమెను పెళ్లాడాడు. ఐర్లాండ్లోని డబ్లిన్లో గల లట్రెల్స్టౌన్లో అత్యంత వైభవోపేతంగా వీరి వివాహం జరిగింది.

ఇప్పటికి పాతికేళ్లకు పైగా వైవాహిక బంధంలో కొనసాగుతూ ఆదర్శంగా నిలుస్తున్న డేవిడ్– విక్టోరియా జంటకు.. నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు బ్రూక్లిన్ బెక్హామ్, రోమియో బెక్హామ్, క్రూజ్ బెక్హామ్.. కుమార్తె హార్పర్ సెవెన్ బెక్హామ్. 26 ఏళ్ల బ్రూక్లిన్ ఫొటోగ్రాఫర్, మోడల్, చెఫ్.

ఇక 2002లో జన్మించిన రోమియో ఫుట్బాలర్గా అదృష్టం పరీక్షించుకుంటుండగా.. ఇరవై ఏళ్ల క్రూజ్ తల్లి మాదిరి సంగీత రంగంలో ఉన్నాడు. పద్నాలుగేళ్ల హార్పర్ పాఠశాల విద్య ఇంకా పూర్తి కాలేదు. కాగా పెళ్లైన తర్వాత విక్టోరియా వ్యాపారవేత్తగా, ఫ్యాషన్ డిజైనర్గా కెరీర్ కొనసాగిస్తోంది.

పెద్ద కుమారుడి వివాహం.. కోడలి రాకతో అమెరికా బిలియనీర్ కుమార్తె, నటి నికోలా పెల్ట్జ్ను 2022లో పెళ్లి చేసుకున్నాడు బ్రూక్లిన్. అప్పటి నుంచే తల్లిదండ్రులతో అతడికి విభేదాలు తలెత్తినట్లు సమాచారం. పెళ్లిలో వేసుకునేందుకు విక్టోరియా.. కోడలు నికోలా కోసం గౌన్ డిజైన్ చేయగా.. ఆమె దానిని ధరించేందుకు నిరాకరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఈ విషయం గురించి నికోలా స్పందిస్తూ.. విక్టోరియా డిజైన్ చేసిన డ్రెస్ తనకు సరిపడలేదని అందుకే వేరే గౌను వేసుకోవాల్సి వచ్చిందని స్పష్టతనిచ్చింది.

అన్ఫాలో చేశాడు : అయినప్పటికీ అత్తా–కోడలి మధ్య గొడవ అన్న వదంతికి చెక్పడలేదు. చినికి చినికి గాలివానలా మారిన ఈ వివాదం బ్రూక్లిన్ తన తల్లిదండ్రులతో విడిపోయేదాకా చేరిందనే రూమర్లు వినిపిస్తున్నాయి. తాజాగా.. తన తల్లిదండ్రులను బ్రూక్లిన్ సోషల్ మీడియాలో అన్ఫాలో చేశాడన్న వార్తలు ఇందుకు కారణం.

తండ్రి పుట్టినరోజున రాలేదు.. మామకు విషెస్ అంతేకాదు గత కొంతకాలంగా బ్రూక్లిన్.. డేవిడ్–విక్టోరియాలతో పాటు తన తమ్ముళ్లు, చెల్లెలికి కూడా దూరంగా ఉంటున్నాడు. ముఖ్యంగా కుటుంబమంతా కలిసి చేసుకునే వేడుకలక అతడు గైర్హాజరు అవుతున్నాడు. డేవిడ్ బెక్హామ్ ఇటీవలే 50వ పుట్టినరోజు జరుపుకోగా.. బ్రూక్లిన్– నికోలాలకు ఆహ్వానం ఇచ్చినా వారు రాలేదు.అంతేకాదు.. ఇటీవల న్యూయార్క్లో బ్రూక్లిన్– నికోలా మరోసారి పెళ్లినాటి ప్రమాణాలు చేయగా.. ఈ వేడుకలో బెక్హామ్ ఫ్యామిలీ కనిపించనే లేదు. ఇక క్రీడారంగంలో సేవలు అందించినందుకు గానూ.. కింగ్ చార్లెస్ ఈ ఏడాది నవంబరులో డేవిడ్ బెక్హామ్కు 'సర్' బిరుదును ప్రదానం చేశారు. ఈ నైట్హుడ్ సెర్మనీకి కూడా బ్రూక్లిన్ రాలేదు.ఈ ఏడాది క్రిస్మస్ సెలవులను కూడా బ్రూక్లిన్.. నికోలా కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోనున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. తన పుట్టినరోజు(మే 2)న బ్రూక్లిన్ను మిస్ అయినట్లు తండ్రి డేవిడ్ పోస్ట్ పెట్టాడు. అయితే, ఫాదర్స్ డే సందర్భంగా బ్రూక్లిన్ తన తండ్రికి కనీసం విషెస్ కూడా చెప్పలేదు. అయితే, తన మామగారి (భార్య) తండ్రి ఫొటో పంచుకుంటూ హ్యాపీ ఫాదర్స్ డే అంటూ అతడి పట్ల అభిమానం చాటుకున్నాడు.

భార్యనే సర్వస్వం అదే విధంగా.. తన భార్యనే తనకు సర్వస్వం అని.. ప్రపంచంలో ఆమె కంటే తనకు ఎక్కువ ఎవరూ కాదంటూ పోస్ట్ పెట్టాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా బ్రూక్లిన్ తల్లిదండ్రులను అన్ఫాలో చేయడం గమనార్హం. ఏదేమైనా కోడలి గౌన్ గొడవతో మొదలైన వివాదం.. బెక్హామ్ కుటుంబం నుంచి పెద్ద కొడుకు విడిపోయేదాకా చేరినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా డేవిడ్– విక్టోరియా– కోడలు నికోలా మధ్య సత్సంబంధాలు లేకపోవడమే ఇందుకు కారణమనే వార్తలు వినిపిస్తున్నాయి.ఏదేమైనా దిగ్గజ ఆటగాడి కుటుంబం ఇలా చీలిపోతుండటం పట్ల అభిమానులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# రోహిత్ రిటైర్మెంట్ మనోగతం

భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తన రిటైర్మెంట్పై స్పందిస్తూ, 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ హృదయ విదారకంగా ఓడిపోయిన తర్వాత తాను క్రీడకు వీడ్కోలు పలకాలని ఆలోచించినట్లు చెప్పాడు. ఈ కుడిచేతి వాటం బ్యాటర్ జట్టును ముందుండి నడిపించి, 11 మ్యాచ్లలో 54.27 సగటుతో, 125.094 స్ట్రైక్ రేట్తో 597 పరుగులు చేశాడు.టైటిల్ నిర్ణయాత్మక మ్యాచ్లో, భారత్ కేటాయించిన 50 ఓవర్లలో 240 పరుగులు చేయాల్సి వచ్చింది. అయితే, ట్రావిస్ హెడ్ మెరుపు సెంచరీ చేయడంతో ఆస్ట్రేలియా జట్టు ఆరు వికెట్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది.ఆ ఓటమి గురించి గుర్తుచేసుకుంటూ, రోహిత్ తాను రిటైర్మెంట్ గురించి ఆలోచించినట్లు పేర్కొన్నాడు."మీరు ఏదైనా ఒక దానిపై ఇంతగా శ్రమించి, ఆశించిన ఫలితం సాధించనప్పుడు, అది చాలా సహజమైన ప్రతిచర్య. నాకు కూడా సరిగ్గా అదే జరిగింది. కానీ జీవితం అక్కడితో ముగిసిపోదని నాకు తెలుసు. నిరాశను ఎలా ఎదుర్కోవాలి, మళ్లీ పుంజుకుని కొత్తగా ఎలా ప్రారంభించాలనేది నాకు అది ఒక పెద్ద గుణపాఠం. 2024లో యూఎస్ఏ మరియు వెస్టిండీస్లో టీ20 ప్రపంచ కప్ రాబోతోందని నాకు తెలుసు, నా దృష్టిని పూర్తిగా దానిపైకి మళ్లించాల్సి వచ్చింది. ఇప్పుడు ఈ మాట చెప్పడం చాలా సులభం, కానీ ఆ క్షణంలో అది చాలా కష్టంగా అనిపించింది," అని మాస్టర్స్ యూనియన్ కాన్వొకేషన్ 2025 కార్యక్రమంలో రోహిత్ అన్నాడు."ఒకానొక సమయంలో, నిజాయితీగా చెప్పాలంటే, ఈ క్రీడను ఇక ఆడకూడదనిపించింది, ఎందుకంటే అది నాలోని శక్తిని పూర్తిగా హరించివేసింది, నాలో ఏమీ మిగల్లేదనిపించింది," అని రోహిత్ చెప్పాడు.ఈ సందర్భంగా, రోహిత్కు గౌరవ డిగ్రీతో సత్కరించారు మరియు ప్రశంసకు గుర్తుగా ఒక క్రికెట్ బ్యాట్ను బహుకరించారు.తన ప్రేరణను తిరిగి పొందడానికి కొంత సమయం పట్టిందని కూడా రోహిత్ చెప్పాడు. తిరిగి పుంజుకోవడానికి కొంత సమయం, చాలా శక్తి, మరియు ఆత్మపరిశీలన అవసరమయ్యాయి. ఇది నేను నిజంగా ప్రేమించే విషయం అని, అది నా కళ్ల ముందే ఉందని, దాన్ని అంత సులభంగా వదిలేయకూడదని నేను నాకు నేను పదే పదే




గుర్తు చేసుకున్నాను. నెమ్మదిగా, ప్రయత్నం చేస్తూ, శక్తిని తిరిగి పొంది, మైదానంలో మళ్లీ కదలడం మొదలుపెట్టి, నేను నా దారిని తిరిగి కనుగొన్నాను," అని అతను జోడించాడు. 2023 వన్డే ప్రపంచ కప్లో ఓటమిని పక్కనపెట్టి, రోహిత్ భారతదేశానికి 2024 టీ20 ప్రపంచ కప్ టైటిల్ను అందించాడు. ఈ టోర్నమెంట్లో, అతను ఎనిమిది ఇన్నింగ్స్లో 156.70 స్ట్రైక్ రేట్తో 257 పరుగులు చేసి, భారతదేశం తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు.

# మ్యాచ్ తర్వాత మహా ఘర్షణ




దుబాయ్లో జరిగిన మిస్ఫిట్స్ బాక్సింగ్ 23 ఈవెంట్లో భారత ప్రొఫెషనల్ బాక్సర్ నీరజ్ గోయత్, అమెరికా బాక్సర్ ఆంథోనీ టేలర్తో వికారమైన వాగ్వాదానికి దిగడం కనిపించింది. నియంత్రణ మరియు సాంకేతిక ఆధిపత్యాన్ని ప్రదర్శించడం ద్వారా గోయత్ టేలర్పై ఆధిపత్య ప్రదర్శన ఇచ్చిన తర్వాత ఇద్దరు ప్రత్యర్థుల మధ్య పోరాటం ప్రారంభమైంది.సమర్థవంతమైన కలయిక మరియు ఉన్నతమైన రింగ్ జనరల్షిప్తో గోయత్ మ్యాచ్ వేగాన్ని నిర్దేశించాడు. అయితే, మ్యాచ్ తర్వాత జరిగిన సంఘటనల గొలుసు వెలుగులోకి వచ్చింది మరియు ఈ సంఘటన సోషల్ మీడియాలో అత్యంత చర్చించబడిన సంఘటనలలో ఒకటిగా మారింది.టేలర్ గోయ్ను వేదిక వెనుకకు సమీపించి ఇద్దరి మధ్య ముఖాముఖి ఘర్షణకు దారితీసినప్పుడు ఉద్రిక్తతలు ఎక్కువగా ఉన్నాయి. గోయల్ అమెరికా బాక్సర్ నుండి కరచాలనాన్ని తిరస్కరించాడు మరియు కరచాలనంగా స్పందించాడు. అప్పుడు టేలర్ నిరాశ చెంది తన ప్రత్యర్థి బాక్సర్పై వాటర్ బాటిల్ విసిరాడు. ఇద్దరూ శారీరక ఘర్షణగా మారుతున్నట్లు కనిపించడంతో భద్రతా సిబ్బంది జోక్యం చేసుకున్నారు. వీడియోలో కనిపించిన క్లుప్త వాగ్వాదంలో, ఇద్దరు యోధులు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం కనిపించింది. ఈ వీడియో త్వరలోనే సోషల్ మీడియాలో ప్రసారం చేయబడింది మరియు చాలా మంది దానిపై వ్యాఖ్యానించడంతో అది సంచలనం సృష్టించింది.పోరాట క్రీడలలో పోరాటానంతర ఘర్షణలు అసాధారణం కాదు మరియు ఈ ఘర్షణ ఇద్దరు యోధుల మధ్య తీవ్ర ఉద్రిక్తతను హైలైట్ చేసింది. కొన్ని రోజుల క్రితం మయామిలో జేక్ పాల్ మరియు ఆంథోనీ జాషువా మధ్య జరిగిన పోరాటంలో, మాజీ హెవీవెయిట్ ఛాంపియన్ ఆండ్రీ అర్లోవ్స్కీ జాక్ డోహెర్టీ మరియు అతని పరివార సభ్యులతో గొడవకు దిగాడు.పాల్పై జాషువా ఆరో రౌండ్ నాకౌట్ విజయం తర్వాత ప్రేక్షకులు కసేయా సెంటర్ నుండి నిష్క్రమిస్తుండగా పోరాటం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. పాల్పై జాషువా ఆరో రౌండ్ నాకౌట్ విజయం కాన్కోర్స్ ప్రాంతంలో ముఖాముఖిగా జరిగింది. గ్రూపుల మధ్య కొంత మాటల మార్పిడి భౌతిక ఘర్షణకు దారితీసింది.

# కివీస్ ఘనవిజయం




మౌంట్ మాంగనూలో జరిగిన మూడో టెస్టులో వెస్టిండీస్ను 323 పరుగుల తేడాతో ఓడించి న్యూజిలాండ్ 2025–27 సైకిల్ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) స్టాండింగ్స్లో రెండో స్థానానికి దూసుకెళ్లింది. ఈ విజయంతో వారు సిరీస్ను 2–0 తేడాతో కైవసం చేసుకోవడమే కాకుండా, డబ్ల్యూటీసీ స్టాండింగ్స్లో తమ స్థానాన్ని ఒక మెట్టు పైకి మెరుగుపరుచుకున్నారు.న్యూజిలాండ్ రెండో స్థానంలో, భారత్ ఆరో స్థానంలో ప్రస్తుతం న్యూజిలాండ్ 77.78 పాయింట్ల శాతంతో రెండో స్థానంలో ఉంది. ప్రస్తుత సైకిల్లో వారు ఆడిన మూడు మ్యాచ్లలో రెండింటిలో విజయం సాధించగా, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. అంతకుముందు వారు మూడో స్థానంలో ఉన్నారు. భారత్ ఇప్పుడు 48.15 పాయింట్ల శాతంతో ఆరో స్థానంలో ఉంది. అంతకుముందు వారు స్టాండింగ్స్లో ఏడవ స్థానంలో ఉన్నారు.న్యూజిలాండ్ 323 పరుగుల భారీ విజయం ఆతిథ్య జట్టు ఆట ఆరంభం నుండి చివరి వరకు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. టాస్ గెలిచిన తర్వాత, న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్లో 575 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఓపెనర్లు టామ్ లాథమ్ మరియు డెవాన్ కాన్వే జట్టుకు 323 పరుగుల పటిష్టమైన ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని అందించారు. కావెమ్ హాడ్జ్ చేసిన పోరాట పటిమతో కూడిన అజేయ 123 పరుగుల కారణంగా వెస్టిండీస్ 420 పరుగులు చేసింది.న్యూజిలాండ్ తమ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సద్వినియోగం చేసుకొని 2 వికెట్ల నష్టానికి 306 పరుగులు చేసి, ప్రత్యర్థికి 462 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ ఇంత పెద్ద లక్ష్యాన్ని ఛేదించడం సందర్శకులకు చాలా కష్టంగా మారింది, వారు కేవలం 138 పరుగులకే ఆలౌట్ అయ్యారు.కాన్వే మరియు జాకబ్ డఫీలకు సన్మానం న్యూజిలాండ్ ఓపెనర్ డెవాన్ కాన్వే తొలి ఇన్నింగ్స్లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్లో సెంచరీ సాధించినందుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. జాకబ్ డఫీ మూడు మ్యాచ్లలో 15.43 బౌలింగ్ సగటుతో 23 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు.ఒకే టెస్ట్ మ్యాచ్లో డబుల్ సెంచరీ మరియు సెంచరీ సాధించిన తొలి న్యూజిలాండ్ బ్యాటర్గా కాన్వే నిలిచాడు. అలాగే, డఫీ రిచర్డ్ హాడ్లీని అధిగమించి ఒక క్యాలెండర్ సంవత్సరంలో అన్ని ఫార్మాట్లలో అంతర్జాతీయ క్రికెట్లో దేశం తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా నిలిచాడు.

# హారర్ థ్రిల్లర్స్‌లో సరికొత్తగా ఈషా

టీవల లిటిల్హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి ఇసూపర్హిట్ కల్ట్ చిత్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా ఈషా పేరుతో ఓ హారర్ థ్రిల్లర్న్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ&ంస్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రగా ఈ చిత్రా న్ని డిసెంబరు 25న చిత్రాన్ని థియేట్రల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్రాజ్తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బేల్ కథానాయిక. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందించారు. ఈ నెల 25న చిత్రం విడుదల కానున్న నేపథ్ంలో నిర్మ వంశీ నందిపాటి, బన్నీవాస్ విలేకరులతో మాట్లాడారు.. ఆ విశేషాలివి.



**వరుసగా మీ ఇద్దరూ రెండు బ్లాక్బస్టర్లు అందుకున్నారు.. ఇది మూడో సినిమా కూడా కంటెంట్ నమ్మకంతో చేస్తున్నారా? అబ్లిగేషన్తో చేస్తున్నారా?**

ఇది అబ్లీగేషన్ కాదు. ఒకవేళ తీసుకున్నా ఇది కంటెంట్ నచ్చితేనే మాత్రమే తీసుకున్నాం. సినిమా నచ్చకపోతే వెంటనే వాళ్లకు వేరే ప్రత్యాంమ్నాయ మార్గం చెబుతాం. ఈసినిమా కంటెంట్ మీద నమ్మంతోనే అసోసియేట్ అయాంం.

**ఈసారి ఈషా లాంటి హారర్ జోనర్లోకి వెళ్లారు ఎందుకని?**

వంశీనందిపాటి సినిమా బాగుంది. మొదటి పది నిమిషా ల్లోనే మీకు మేము ఈ సినిమా ఎందుకు తీసుకున్నామో.. అందరికి అర్థమవుతుంది. సినిమా ఆద్యంతం ఎంతో ఆస క్తిగా భయంగా ఉంటుంది. హారర్ అండ్ థ్రిల్లర్ ఈ సినిమా ఇది. చివరి 15 నిమిషాలు, సినిమా చాలా కొత్తగా ఉంటుంది.

**మీనుంచి సినిమా అనగానే అందరిలో ఎక్స్‌పెక్ట్స్ ఉంటాయి. ఈ సినిమా ఆ అంచనాలను అందుకుంటుందా?**

బన్నీ వాస్: నా సొంత సినిమాల్లో ఫెయిల్ అయినా డిస్ట్రిబ&ంస్లో ఫెయిల్ కాలేదు. ఈ సినిమా విషయంలో ఫెయిల్ కాను అనే నమ్మకం ఉంది. ఇది ఆడియన్స్ ఎక్స్ పెక్ట్స్కు తప్పకుండా రీచ్ అవుతుంది. మిత్రమండలి ఫెయిల్ అయినా ప్రేక్షకుల తీర్పును అంగీకరించి మరు సటి రోజే ఆ సినిమా గురించి మరిచిపోయాను. నేను వంశీ కలిసి చేసిన ఏ సినిమా కూడా ఫెయిల్కే నమ్మకం ఉంది. ఈషా కూడా ఫస్ట్కాపీ చూసి తీసుకున్నాం. తప్పకుండా ఈ సినిమా మా నమ్మకాన్ని నిలబెడుతుంది.

**2026 మీ ప్లానింగ్ ఎలా ఉంది?**

బన్నీవాస్ ఈ మద చిన్నసినిమాల పబ్లిసిటి చాలా ఇన్నోవే టింగ్గా చేస్తున్నారు. కంటెంట్ బాగుంటే సినిమాలు ఆడు తున్నాయి. 2026లో నా సినిమాలు మూడు ఫిబ్రవరిలో అనౌన్స్ చేస్తాను. గీతా ఆర్ట్స్లో ఓ సినిమా, బన్నీవాస్ వర్క్స్లో కూడా రెండు సినిమాలు ఉంటాయి.

**నాగచైతన్యతో సినిమా అన్నారు?**

బన్నీవాస్: నాగచైతన్య సినిమా స్టోరీ రన్ అవుతుంది. అది లాక్ అయితే ఉంటుంది. ఇట్స్ ఏ మ్యూజికల్ ఫిలిం.

# అశ్విని దత్ ద్వారా లాంచ్ కావడం నా అదృష్టం 'ఛాంపియన్' తో 100% హిట్ కొడుతున్నాం

స్వప్న సినిమాస్ అప్ కమింగ్ మూవీ ఛాంపియన్ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తు న్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. మిక్కీ మేయర్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ వైజాగ్ లో ఛాంపియన్ నైట్ ఈవెంట్ నిర్వహించారు. ఛాంపియన్ నైట్‌లో హీరో రోషన్



మాట్లాడుతూ... ఈవెంట్‌కి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అలాగే మాకు ఎంతగానో సహకరించిన పోలీస్ డిపార్ట్ మెంట్ వారికి ధన్యవాదాలు. ప్రదీప్ ఈ ప్రాజెక్టు నా దగ్గర తీసుకొచ్చ్‌పుడు ఈ సినిమా తప్పితే మరో సినిమా చేయనని అప్పుడే డిసైడ్ అయిపోయాను. సినిమా మరో నాలుగు రోజుల్లో రిలీజ్ కాబోతోంది. ప్రదీప్ విజన్ని స్వప్న నెక్స్ట్ లెవెల్‌కి తీసుకువెళ్లారు. ఎందుకంటే స్వప్న పీరియడ్ సినిమాలు చేయడంలో స్పెషలిస్ట్. పీటర్ మాస్టర్, మది గారు, తోటగారు అందరు కూడా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. పీటర్ మాస్టర్ కంపోజ్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ లో నాకు కొన్ని గాయాలు కూడా అయ్యాయి. ఆయనతో మళ్లీ యాక్షన్ సీన్లే చేయాలని కోరుకుంటున్నాను. కిరణ్ పదేళ్ల క్రితం నుంచి నాకు సపోర్ట్ చేస్తున్నారు. అలాగే జీకే మోహన్ గారు కూడా ఎప్పుడు నాతోనే ఉంటారు. వారికి ధన్యవాదాలు. బైరాన్ పల్లీరులందరికీ థాంక్యూ. వీళ్ళందరూ లేకపోతే ఈ సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది కాదు .ఎడిట్ చూశాను. అందరు కూడా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. వైజయంతిలో సినిమా చేయడం అదృష్టంగా భావిస్తు న్నాను. వైజయంతి మూవీస్, స్వప్న, ప్రియాంక అక్క థాంక్యూ సో మచ్. దత్ గారు లెజెండ్రీ ప్రొడ్యూసర్ ఎంతో మందిని మన ముందుకు తీసుకువచ్చారు. ఎంతోమంది హీరోలని లాంచ్ చేశారు. నన్నూ ఆయన 'ఛాంపియన్' ద్వారా తీసుకొస్తున్నందుకు థాంక్యూ.

# నవాబుపేట దేవర డాక్యుమెంటరీ ప్రీమియర్

గతంలో ప్రొద్దుటూరు దసరా డాక్యుమెంటరీ రూపొందించి అందరి ప్రశంసలు అందుకున్నారు దర్శకుడు మురళీకృష్ణ తుమ్మ. ప్రొద్దుటూరు దసరా డాక్యుమెంటరీ ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ అవుతోంది. తాజాగా డైరెక్టర్ మురళీకృష్ణ తుమ్మ 'నవాబుపేట దేవర' డాక్యుమెంటరీని రూపొందించారు. ఈ డాక్యుమెంటరీని బిందు ప్రియ, పూజ కృష్ణ తుమ్మ, కో-ప్రొడ్యూసర్ కే. ఓబులమ్మ గారు నిర్మించారు. హైదరాబాద్‌లో నవాబుపేట దేవర డాక్యుమెంటరీ ప్రీమియర్ షో ఏర్పాటు




చేశారు. ఈ కార్యక్రమానికి నటుడు మహేశ్ విట్టుఖం అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ శివప్రసాద్ మాట్లాడుతూ – చిన్నప్పటి నుంచి దేవర పండుగ జరిపే విధానం చూసేవాడిని. ఈ నేపథ్యంతో డాక్యుమెంటరీ చేస్తే బాగుంటుంది అనిపించింది. డైరెక్టర్ మురళీని అప్రోచ్ అయ్యాను. ఆయనకు గతంలో పొద్దుటూరు దసరా డాక్యుమెంటరీ చేసిన అనుభవం ఉంది. నవాబుపేట దేవర డాక్యుమెంటరీ ఇంత బాగా రావడానికి టీమ్ మెంబర్స్ అందరు చేసిన కృషి కారణం. ఈ జాతర జరిగిన రెండు రోజులు డైరెక్టర్ మురళీ ఎంత కష్టపడ్డాడో నేను కళ్లారా చూశాను. అన్ని పనులూ తనే చూసుకున్నాడు. నెక్ట్స్ మరో డాక్యుమెంటరీ కూడా ఆయన డైరెక్షన్ లో చేయబోతున్నాం అన్నారు. ప్రొడ్యూసర్ పూజ కృష్ణ తుమ్మ మాట్లాడుతూ – నవాబుపేట డాక్యుమెంటరీ చాలా బాగుంది. నాకు నచ్చింది. ఈ డాక్యుమెంటరీ ఔట్ పుట్ బాగా వచ్చింది. డైరెక్టర్ మురళీ, శివకు కంగ్రాట్స్. నేను కొంచెం సెన్సిటివ్. దేవుడి కోసం చేసిన జంతుబలి కాబట్టి జంతుబలి తప్పు కాదు. మన ఆచారంలో ఎప్పటినుంచో దేవుడికి జంతుబలి ఇవ్వడం ఉంది. ఈ టీమ్ ఇలాంటి మంచి డాక్యుమెంటరీలు మరిన్నూపొందించాలని కోరుకుంటున్నా అన్నారు.

# అప్పీ హద్ సే టైటిల్ సాంగ్ విడుదల




మహమ్మద్ నజీర్, రిఫత్ రజూర్ జంటగా నటించిన మెలోడియస్ మ్యూజిక్ వీడియో ఃఅప్పీ హద్ సేః హైదరాబాద్లోని ప్రసాద్ లాంబ&స్‌లో సినీ ప్రముఖుల మధ్య విడుదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరై, సాంగ్ను లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువ ప్రతిభను ప్రోత్సహించడం సంతోషంగా ఉందని, సౌత్ లో హిందీ సినిమా చేయటం చాలా మంచి పరిణామం ఈ సినిమా మరియు వీడియో సాంగ్ మంచి విజయం సాధించాలని చిత్ర బఅఎవటఅఅవఎందానికి శుభాకాంక్షలు తెలిపారు. హీరో మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ.. ‚మా ఃఅప్పీ హద్ సేః సాంగ్ లాంచ్ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి మరియు అతిథులకు ధన్యవాదాలు. అభయ్ జోధ్పుర్కర్ వంటి గొప్ప సింగర్ మా పాట పాడటం మాకు గర్వకారణం. ప్రేక్షకులకు ఈ పాట కచ్చితంగా నచ్చుతుందని నమ్ముతున్నాను‚ అని తెలిపారు. బాలీవుడ్ ప్రముఖ గాయకుడు, ఃప్రియతమాః (మజిలీ) వంటి సూపర్ హిట్ సాంగ్స్ పాడిన అభయ్ జోధ్పుర్కర్ తన గాత్రంతో ఈ పాటను మరో స్థాయికి తీసుకెళ్లారు. అత్యున్నత నిర్మాణ విలువలతో, కళ్లకు రిచ్గా అనిపించే విజువల్స్‌తో ఈ వీడియో సాంగ్నూపొందించారు.

# శంబాలతో ఆదికి చిత్రోత్సాహం, నాకు పుత్రోత్సాహం, టీంకు విజయోత్సాహం రావాలి



వెర్సటైల్ యాక్టర్ ఆది సాయి కుమార్ హీరోగా షైనింగ్ పిక్చర్స్ బ&ంపై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి నిర్మించిన చిత్రం ఃశంబాలః. యగంధర్ ముని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో అర్చన అయ్యర్, స్వసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు కీలక పాత్రల్నోషించారు. ఈ సినిమాను డిసెంబర్ 25న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రగా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మంచు మనోజ్, కిరణ్ అబ్బవరం, ప్రియదర్శి, తమన్, అనిల్ రావిపూడి, నవీన్ యెర్నేని, టీజీ విశ్వ ప్రసాద్, అశ్విన్ బాబు, మైత్రి శశి వంటి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో.. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ .. శంబాల మీద ముందు నుంచీ పాజిటివ్ వైబ& ఉంది. యుగంధర్ ముని మంచి దర్శకుడు. శ్రీ చరణ్ పాకాల ఆర్ఆర్, మ్యూజిక్ నాకు చాలా ఇష్టం. ఃఎస్ఆర్ కళ్యాణమండపంఃలో ధర్మ కారెక్టర్ కోసం సాయి కుమార్ గారి వద్దకు వెళ్లాను. ఆ టైంలో ఆయన మాకు చేసిన సపోర్ట్‌ని ఎప్పటికీ మర్చిపోలేను. ఇండస్ట్రీలో నాకు పరిచయమైన పెద్ద హీరో ఆయనే. సాయి కుమార్ గారి వల్లే నా కెరీర్ బాగుందని అనుకుంటూ ఉంటాను. ఇండస్ట్రీలోని ప్రతీ ఒక్కరి గురించి పాజిటివ్‌గానే మాట్లాడతారు. ప్రతీ ఒక్క సినిమా హిట్ అవ్వాలని కోరుకుంటారు. ఆది అన్న ఃప్రేమ కావాలిః సినిమా టైంకి నేను ఇంటర్‌లో ఉన్నాను. హిట్టొట్టడం ఒకెత్తు అయితే.. ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడం మరో ఎత్తు అని ఆది అన్నని చూస్తే అర్థమైంది. ఃశంబాలః గురించి పాజిటివ్ టాక్ వింటున్నాను. ఈ సారి ఆది అన్నకి మంచి సక్సెస్ రావాలని అందరం కోరుకుంటున్నాం. డిసెంబర్ 25న ఃశంబాలఃని అందరూ చూడండి. కచ్చితంగా అందరికీ నచ్చుతుందిః అని అన్నారు. సాయి కుమార్ మాట్లాడుతూలి ..మా అమ్మానాన్న గార్లతో మొదలైన సినీ ప్రయాణం ప్రేక్షకుల ఆదరణతో ఇంకా కొనసాగుతోంది. 1975లో నేను హీరోగా పరిచయం అయ్యాను. 2011లో ఃప్రేమ కావాలిఃతో హీరోగా పరిచయం అయ్యారు. జయాపజయాలు అందరికీ సహజమే. కానీ ప్రయత్నం చేయడం మాత్రం ఎప్పుడూ ఆపలేదు. ఃశంబాలఃతో ఆదికి విజయం దక్కబోతోంది. నిజంగానే మునిలా యుగంధర్ ఈ మూవీని రూపొందించారు. గత డిసెంబర్‌లో రిలీజ్ చేసిన పోస్టర్ నుంచి ఇప్పటి వరకు పాజిటివిటీ ఏర్పడుతూనే వచ్చింది. దుల్కర్, ప్రభాస్, నాని ఇలా అందరూ ఃశంబాలఃకు సపోర్ట్ చేశారు. కంటెంట్ బాగుంటే ఆడియెన్స్ ఆదరిస్తారు. కిరణ్ అబ్బవరం, అనిల్ రావిపూడి, ప్రియదర్శి ఇలా అందరూ నాకు ఫ్యామిలీ లాంటివారు. జయాపజయాలతో సంబంధం లేకుండా మా కోసం నిలబడిన అభిమానులకు థాంక్స్. అభిమానుల పేరు, నా పేరుని ఈ సారి ఆది నిలబెడతారు. మైత్రి శశి గారు ఈ మూవీని చూసి హిట్ అవుతుందని చెప్పడంతో కాస్త ఉపశమనం కలిగించింది. ఓవర్సీస్‌లో భారీ ఎత్తున ఈ మూవీని రిలీజ్ చేయబోతోన్నారు. ఃశంబాల డిసెంబర్ 25న కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుంది. శంబాలతో ఆదికి చిత్రోత్సాహం, నాకు పుత్రోత్సాహం, టీంకు విజయోత్సాహం రావాలని కోరుకుంటున్నానుః అని అన్నారు.

# వృషభ ప్రేక్షకుల్ని మెస్మరైజ్‌చేస్తుంది

మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ ంబఅఎవటఅఅవఎషభం. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఈ నెల 25న గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్ థియేటర్ లీజ్ కు తీసుకొస్తోంది. వృషభ చిత్రాన్ని కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్‌పై శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్య మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్



గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న వృషభ సినిమాను దర్శకుడు నందకిషోర్ మలయాళం, తెలుగులో రూపొందించారు. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్, బన్నీ వాస్ మాట్లాడుతూ – భారీ బడ్జెట్ ఖర్చు బెట్టి వృషభ సినిమాను నిర్మించారు. ఈ సినిమా విజువల్స్ గ్రేట్‌గా ఉంటాయి. కింగ్ ఎపిసోడ్ వచ్చ్‌పటి నుంచి సినిమా మరో స్థాయికి వెళ్తుంది. ఫైట్స్, ఎమోషనల్ కంటెంట్ కూడా బాగుంటుంది. సామ్ సీఎస్ గారు మంచి మ్యూజిక్ ఇచ్చారు. నేను దాదాపు 45 నిమిషాల ఫుటేజ్ చూశాను. సమర్జిత్ లో ఈజ్ ఉంది. అతను కన్నడలో పెద్ద స్టార్ అవుతాడు. నయన్ ఆయ్, సినిమాల తర్వాత వృషభతో హ్యాటిక్ అందుకోవాలి. మోహన్ లాల్ గారు అంటే మనందరికీ గౌరవం. ఆయన ఈ సినిమాను రిలీజ్ చేసే అవకాశం మాకు ఇచ్చినందుకు సంతోషంగా ఉంది. ఈ సినిమాలో అన్ని భాషల నటీనటులు ఉన్నారు. డైరెక్టర్ నందకిషోర్ గారు టాలెంటెడ్ టెక్నీషియన్. ఆయన మేకింగ్ ఎంత ఉంటుందో ఈ సినిమాలో చూస్తారు. ఈ 25న ఏడు సినిమాలు రిలీజ్ కు వస్తున్నాయి. అన్నూవీస్ కు మంచి బజ్ క్రియేట్ అయ్యింది. 25 నుంచి మళ్లీ సంక్రి హాలీడేస్ వరకు సినిమా ఇండస్ట్రీకి మంచి సీజన్ అని చెప్పొచ్చు. హాలీడేస్ ఉన్నాయి. అన్ని సినిమాలు ఆదరణ పొందాలని కోరుకుంటున్నా. వృషభ సినిమాను రెండు నెలల రిలీజ్ చేయాలి. అనివార్య కారణాలతో పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. ఇది డబ&్బ మూవీ కాదు. అన్ని భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా రూపొందించారు. తెలుగులో కూడా మూవీ షూట్ చేశారు. ముందుగానే చేసుకున్న ఒప్పందం ప్రకారం మేము ఈ సినిమాను ఈ కాంపిటీషన్ లో రిలీజ్ చేయాల్సతోంది. చిన్న సినిమాకు టికెట్ ప్రైస్ రూ. 99 పెడుతున్నాం కానీ మోహన్ లాల్ వంటి స్టార్ ఉన్నారు కాబట్టి ఈ సినిమాకు అలా చేయలేం. అన్నారు.

# సూపర్ హిట్ వెబ& సిరీస్ త్రీ రోజెస్ సీజన్ 2

ఈషా రెబ్బా, సత్య, రాశీ సింగ్, హర్ష చెముడు, సూర్య శ్రీనివాస్ , సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన ఆహా ఒరిజినల్స్ వెబ& సిరీస్ త్రీరోజెస్ సీజన్ 2 స్ట్రీరిమింగ్ కు వచ్చ్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ సిరీస్ గర్ల్స్ హంగామా చూపి స్తూ రైమ్ వీడియోలో సూపర్ హిట్ అయిన 4 మోర్ షాట్స్ ప్లీజ్ లాంటి సక్సెస్ అందుకుంటోంది. సంప్రదాయాలను మించిన స్వే చ్ఛను, ఎవరి విమర్శలను పట్టు కోని స్నేహం, తమదైన ఆశ



యంతో ముందుకు సాగే ముగ్గురు అమ్మాయిలుగా ఈషా, రాశీ, కుషిత తమ పర్ ఫార్మెన్స్‌లతో ఆకట్టుకుంటున్నారు. ఈ ట్రెండీ లైఫ్ లో లవ్, కెరీర్, పర్సనల్ స్పేస్ ను కోరుకునే నవతరం తెలుగు అమ్మాయిల జర్నీని ఈ వెబ్ సిరీస్ ఆసక్తికరంగా చూపిస్తోంది. నగ రంలో నేటి అమ్మాయిల లైఫ్ ను ప్రతిబింబించేలా త్రీరోజెస్ సీజన్ 2 ఉందనే రెస్పాన్స్ ఈ సిరీస్‌కు వస్తోంది. త్రీ రోజెస్ సీజన్ 2 సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్ కేఎన్ నిర్మించారు.

సూర్య www.suryaa.com

# సినిమా

# ఆర్.కె. పోస్టర్ లాంచ్

ఆర్. కె. ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణగౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్స ఖాన్, అలేఖ్య హీరోయిన్స్‌గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఆర్.కె. దీక్ష. తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్‌గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా చిత్ర ప్రముఖుల చేతుల మీదగా ఈ చిత్ర నూతన పోస్టర్ లాంచ్ చేయడం జరి




గింది. ఈ కార్యక్రమంలో తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత పితాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మా చిత్ర ప్రెస్ మీట్ కు ఆహ్వానించిన వెంటనే వచ్చి మాకు సపోర్ట్ చేసిన ప్రసన్న కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అన్న ఎన్ట్ 50 సంవత్సరాల క్రితం చేసిన దీక్ష అనే టైటిల్‌తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడం గర్వంగా అనిపి స్తుంది. ఇప్పటికే ఇనేక సినిమాలు తీసాను. కాని కొన్ని సంవత్సరాల నుండి లీజు పద్ధతిలో సినిమాలు థియేటర్లలో నడపడం వల్ల చిన్న సినిమాలు, నిర్మ చాలా ఇబ్బంది పడ్డారు. దీనిని కచ్చితంగా అరికట్టే మార్గంలో ప్రసన్న కుమార్, తదితరులు ప్రయతిస్తున్నారు. చిన్న నిర్మాతలకు డిజిటల్ చార్జెస్ మరింత భారంగా మారింది. గతంలో ఇలా ఉండేది కాదు, ప్రస్తుతం దోపిడి పెరిగి పోయింది. ఇలాగే ముందుకు కొనసాగితే సినిమాలు చేయడం కష్టం అవు తుంది. ఇప్పటికి అయినా ఈ సినిమాతో డిజిటల్ ఛార్జ్‌లు తగ్గించాలని కోరు కుంటున్నాను. ఈ సినిమాలో జవాన్లపై ఒక పాట ప్రత్యేకంగా ఉండబో తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న నిర్మ ఆలోచించుకొని ముందుకు వెళ్ళోరు కుంటున్నాను. సినిమాలో ఎన్నో అద్భుతమైన అంశాలు ఉంటాయి. నటీన టులకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను.

# పొట్టపగిలి నవ్వేలా నారి నారి నడుమ మురారి

చార్మ్ స్టార్ శర్వోనస్మ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారి. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవ్వులు, భావోద్వేగాలు, ఆకట్టుకునే ఫ్యామిలీ డ్రామా కలయికలో పర్ఫెక్ట్ ఫెస్ట్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎకె




ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షదు మహిళా కథానాయికలుగా నటించారు. మేకర్స్ ఇప్పుడు సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. కథ శర్వా పాత్ర చుట్టూ తిరుగుతుంది, అతను ప్రో పడతాడు, తన గర్ల్ ఫ్రెండ్ తండ్రిని వారి వివాహానికి ఆమోదించమని ఒప్పిస్తాడు. అంతా సజావుగా జరుగతున్న సమయంలో, అతని మాజీ ప్రియురాలు అకస్మాత్తుగా ఆఫీస్ లోకి రావడంతో ఊహించని మలుపు తిరుగుతుంది. తరువాత జరిగే హ్యూమరస్ సంఘటనలు ఇద్దరు అమ్మాయిల మధ్య చిక్కుకున్న శర్వా పాత్ర.. వినోదాత్మక కథనం ఆకట్టుకున్నాయి. బ్లాక్ బస్టర్ సామజవరగమనను అం దించిన తర్వాత, దర్శకుడు రామ్ అబ్బరాజు మరోసారి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ను రూపొందించడంలో తన ప్రతిభ నిరూపించుకున్నాడు. నారి నారి నడుమ మురారి టీజర్ ప్రారంభం నుండి ముగింపు వరకు హ్ం తోనిండి ఉంది, ప్రేక్షకులను ఆద్యంతం అలరిస్తుంది. శర్వా పాస్ట్ – ప్రెజెంట్ లవ్ మధ్య ఇరుక్కున్న క్యారెక్టర్ లో అద్భుతమైన కామిక్ టైమింగ్‌తో మెప్పించారు. ఫ్లాష్‌బ్యాక్ సన్నివేశాల్లో ఎనర్జీతో నిండిన లుక్‌లో కనిపిస్తే, ప్రస్తుత కాలంలో క్లాస్, చార్మ్‌ను అద్భుతంగా కనబరిచారు. ప్రజెంట్ లవ్‌గా సాక్షదు మాజీ లవ ర్‌గా సంయుక్త నటించారు. ఇద్దరూ తమ పాత్రలకు న్యాయం చేస్తూ ఆకట్టుకు న్నారు. నరేష్ తనదైన స్టైల్ కామెడీతో సినిమాకు పెద్ద ప్లస్ అయ్యారు. సత్య, సునీల్, సుదర్శన్ లాంటి సహాయ నటులు హాస్యాన్ని మరింత పెంచుతూ వినోదాన్ని అందించారు. సినిమాటోగ్రలు వీఎస్, యువరాజ్ సినిమాను రిచ్ విజువల్స్ తో ప్రజెంట్ చేశారు. కేరళ బ్యాక్‌డ్రాప్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ విజువల్ యూర్‌ను పెంచాయి. విశాల్ చంద్ర శేఖర్ అందించిన లైఫ్‌లో స్కోర్ కథనానికి తోడ్పడుతూ ఎంటర్‌టైన్‌మెంట్ స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళుతుంది. ప్రషన్ విల్యూస్ కూడా గ్లోసీగా, గ్రాండ్‌గా ఉన్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044